౯వ అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రత్యేకం | చదవండి పేజీలు : 7-15

సంపుటి 3, సంచిక 24

# న్యూ ఇండియా సమాచార్

జూన్ 16-30, 2023
ఉచిత పంపిణీ కోసం



## నవ భారతం, పార్లమెంట్ నూతన భవనం

### జన-గణ-మన కు చిహ్నం

ఆనందంతో వికసించిన భారతం, ప్రేరితమైన భారతం, గర్విస్తున్న భారతం... అమృత కాలంలో మరో పెద్ద మైలురాయి. భారతీయతా స్ఫూర్తితో స్వతంత్ర భారతదేశంలో నూతన పార్లమెంట్ భవన నిర్మాణం.



# "భిన్నత్వమే భారతదేశ బలం"

**'మన్ కీ బాత్' కార్యక్రమం ప్రజలందరినీ ఏకం చేసింది. 'మన్ కీ బాత్' పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణ అసాధారణమే కాకుండా గుండెల్లో ఆనందం నింపుతుంది. ఒక రకంగా 'మన్ కీ బాత్' 100వ ఎపిసోడ్ బ్రాడ్ కాస్ట్ సందర్భంగా దేశం యావత్తు అల్లుకుపోయింది. వివిధ టైమ్ జోన్లలో ప్రపంచంలోని అన్ని దేశాల ప్రజలు 100వ ఎపిసోడ్ ను వినేందుకు ప్రపంచం యావత్తు ట్యూన్ అయింది. "మన్ కీ బాత్"లో దేశం, దేశంలోని ప్రజలు సాధించిన విజయాలను మాత్రమే చర్చించడం జరిగింది. ప్రజా భాగస్వామ్యానికి తిరుగులేని బలం ఈ కార్యక్రమం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహణలోని 'మన్ కీ బాత్' 101వ ఎపిసోడ్ ప్రధానాంశాలు...**

- **'యువ సంగం' చొరవ:** భిన్నత్వంలోనే భారతదేశ బలం ఇమిడి ఉంది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యా మంత్రిత్వ శాఖ 'యువ సంగం' పేరిట ఒక అద్భుతమైన కార్యక్రమం చేపట్టింది. ప్రజల మధ్య బంధాన్ని పెంచడం, యువత పరస్పరం సంప్రదించుకునే అవకాశం కల్పించడం దీని లక్ష్యం..
- **ఇతర గ్రామాలు, నగరాల సందర్శన:** "యువ సంగం" కార్యక్రమంలో పాల్గొనే యువత ఇతర రాష్ట్రాలకు చెందిన వివిధ నగరాలు, గ్రామాలు సందర్శించి విభిన్న జీవన నేపథ్యాలు గల ప్రజలను కలుస్తారు. యువ సంగం తొలి విడతలో 1200 మంది యువత దేశంలోని 22 రాష్ట్రాలు సందర్శించారు.
- **సమాచారం సంకలనం:** దేశ చరిత్రలో తొలిసారిగా అన్ని మ్యూజియంల సమాచారం సంకలనం చేశారు. ఒక ఆన్ లైన్ డైరెక్టరీ ద్వారా ఏ మ్యూజియం థీమ్ ఏమిటి, అక్కడ ఏమేమి ప్రదర్శనకు ఉంచారు, సంప్రదింపుల వివరాలేమిటి? అనేవన్నీ అందుబాటులో ఉంటాయి. మీకు ఎప్పుడు అవకాశం వచ్చినా దేశంలోని సంగ్రహాలయాలను సందర్శించండి. మీ సందర్శనకు సంబంధించిన ఆకట్టుకునే ఫొటోలను #Museum Memories హాష్ టాగ్ లో అందరితో పంచుకోండి.
- **అమృత్ సరోవర్:** నీరు లేకపోతే జీవితం ఎల్లప్పుడూ సంక్షుభితం అయిపోతుంది. వ్యక్తిగత, దేశ అభివృద్ధి స్తంభించిపోతుంది. భవిష్యత్తులో ఎదురు కాబోయే ఈ సవాలును పరిగణనలోకి తీసుకుని దేశంలోని ప్రతి జిల్లాలోను 75 అమృత్ సరోవర్ లు నిర్మించే కార్యక్రమం చేపట్టారు. ఇప్పటికి 50,000 పైగా అమృత్ సరోవర్ ల నిర్మాణం జరిగింది. జల సంరక్షణ దిశగా ఇది ఒక కీలక అడుగు.
- **జల సంరక్షణ ప్రచారం:** చాలా మంది యువత ఆవిష్కరణలలో సాంకేతికంగా పని చేస్తున్నారు. కాని, చత్తీస్ గఢ్ లోని బాలోద్ జిల్లా యువత వంటి ఇంకా ఎందరో సమాజంలో చైతన్యం పెంచేందుకు ఇంకా ఎంతో కృషి చేస్తున్నారు. స్థానిక యువత జల సంరక్షణ ప్రచారం ప్రారంభించారు. జల సంరక్షణ గురించి ప్రజలకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు.
- **ప్రతి ఒక్క దురాచారాన్ని కబీర్ వ్యతిరేకించారు:** కబీర్ దాస్ చూపిన బాట నేటికీ అంతే అవసరం. కబీర్ వంటి వారు సమాజాన్ని వేరు చేస్తున్న ప్రతి దురాచారాన్ని వ్యతిరేకిస్తూ సమాజాన్ని చైతన్యపరిచారు. నేడు దేశం అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతున్న దశలో కబీర్ నుంచి స్ఫూర్తి పొంది మనం సమాజాన్ని సాధికారం చేసే ప్రయత్నాలు మరింతగా పెంచాలి.
- **అంతర్జాతీయ యోగా దినోత్సవం:** జూన్ 21వ తేదీ నాడు మనం కూడా 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' నిర్వహించుకుంటున్నాం. దేశంలోను, విదేశాల్లోను కూడా అందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లతో పాటు, మీ అభిప్రాయాలను 'మన్ కీ బాత్' లో నాతో పంచుకోండి. మీకు ఇంకా ఏదైనా అదనపు సమాచారం లభించినట్లయితే దాన్ని కూడా నాకు తెలియ చేయండి.

'మన్ కీ బాత్' కోసం
ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి

# న్యూ ఇండియా సమాచార్

సంపుటి 3, సంచిక 24 జూన్ 16-30, 2023



సంపాదకుడు

**రాజేష్ మల్హోత్రా,**
**ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్,**
**పత్రికా సమాచార కార్యాలయం,**
**న్యూఢిల్లీ**

సీనియర్ కన్సల్టింగ్ ఎడిటర్

**సంతోష్ కుమార్**

సీనియర్ అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్

**పవన్ కుమార్**

అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్

**అఖిలేష్ కుమార్**
**చందన్ కుమార్ చౌదరి**

లాంగ్వేజ్ ఎడిటర్లు

**సుమిత్ కుమార్** (ఇంగ్లీష్),
**జయ్ ప్రకాశ్ గుప్తా** (ఇంగ్లీష్)
**నదీమ్ అహ్మద్** (ఉర్దూ),
**పాలమి రక్షిత్** (బెంగాలీ)

సీనియర్ డిజైనర్

**ఫూల్ చంద్ తివారి**
**రాజీవ్ భార్గవ**

డిజైనర్స్

**అభయ్ గుప్తా**
**ఫిరోజ్ అహ్మద్**




13 భాషల్లో అందుబాటులో ఉన్న న్యూ ఇండియా సమాచార్ చదవడానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి
https://newindiasamachar.pib.gov.in/news.aspx

న్యూ ఇండియా సమాచార్ పాత సంచికలను చదవడానికి ఈ కింది లింక్ క్లిక్ చేయండి:
https://newindiasamachar.pib.gov.in/archive.aspx

'న్యూ ఇండియా సమాచార్' పై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకునేందుకు ట్విట్టర్ పై @NISPIBIndia ను అనుసరించండి.

## లోపలి పేజీల్లో

## నూతన పార్లమెంటు భవన నిర్మాణం: జన-గణ-మన చిహ్నం




**ముఖపత్ర కథనం**
భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల ఆకాంక్షల గురించి చర్చించే ప్రజాస్వామ్య దేవాలయం పార్లమెంట్ భవనం. 2023 మే 28వ తేదీన కొత్త పార్లమెంట్ భవనం ప్రారంభమయింది. | 16-30

### జి-20 అధ్యక్షత



ప్రపంచం యావత్తు నవ కశ్మీరం అభివృద్ధి చిత్రాన్ని వీక్షిస్తోంది | 48-51

### సహ జీవన పటిష్ఠత చొరవ; 'ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్' మౌలిక మంత్రం ప్రతిధ్వని



'అమృత్ మహోత్సవ్' కాలంలో స్వామి సహజానంద సరస్వతి, గయా ప్రసాద్ కటియార్, గణేశ్ ఘోష్, దాదా ధర్మాధికారి జీవిత చరిత్రలు చదవండి | 57-60

**సంక్షిప్త వార్తలు** | 4-5

**వ్యక్తిత్వం - మనోజ్ కుమార్ పాండే**
కార్మికులకు స్ఫూర్తి 'జై మహంకాళి, ఆయో గోర్ఖలి' | 6

**అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023 : కర్మసు కౌశలం**
క్రమశిక్షణతో పని చేయడమూ యోగాభ్యాసమే | 7-13

**యోగా అత్యంత కష్టకాలంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది: సర్బానంద్ సోనోవాల్**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రితో ఇంటర్వ్యూ | 14-15

**అర్బన్ ఇండియా సుస్థిరత పై ప్రత్యేక దృష్టితో అన్నదాతకు ప్రాధాన్యం**
కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు | 31

**ఇప్పుడు దేవభూమికి 'వందే భారత్ ఎక్స్ ప్రెస్'**
డెహ్రాడూన్-ఢిల్లీ వందే భారత్ రైలు ప్రారంభం | 32-33

**సాంస్కృతిక ఆధ్యాత్మిక అనుసంధానత పటిష్ఠం**
ఒడిశాకు బహుమతులు: మౌలిక వసతుల అభివృద్ధిపై రికార్డు పెట్టుబడులు | 34-35

**అభివృద్ధి చెందిన భారత్ కోసం రాష్ట్ర-జిల్లా స్థాయిలో సమర్థవంతమైన టీమ్ ల నిర్మాణం**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం | 36-37

**ఉద్యోగ మేళాల ద్వారా యువ ప్రతిభకు సరైన అవకాశాలు**
10 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించాలని పిఎం లక్ష్యంగా నిర్దేశించారు | 38-39

**స్మార్ట్ అర్బన్ సదుపాయాలు, జీవన నాణ్యత మెరుగుదల**
8 years of Smart City Mission: Strong foundation for building Smart India | 40-41

**భారతదేశ అభివృద్ధికి తొమ్మిది సంవత్సరాల తిరుగులేని అంకితభావం**
సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలు | 42-46

**క్రీడలు సమాజ సాధికారతలో కొత్త యుగాన్ని ఆవిష్కరించాయి**
మే 25న 'ఖేలో ఇండియా' విశ్వవిద్యాలయ క్రీడలు – 2023ని ప్రారంభించిన పిఎం | 47

**ప్రపంచ యవనికపై భారత ప్రతిధ్వని**
పిఎం నరేంద్ర మోదీ జపాన్, ఆస్ట్రేలియా, పపువా న్యూ గినియా పర్యటన | 52-56



**Published & Printed by Manish Desai,** Principal Director General, on behalf of Central Bureau of Communication **Printed at** JK Offset Graphics Pvt. Ltd., B-278, Okhla Ind. Area Phase-I, New Delhi-110020, **Communication Address :** Room No–278, Central Bureau of Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi -110003. **e-Mail:** response-nis@pib.gov.in, **RNI No. :** DELTEL/2020/78829

# సంపాదకీయం

## ప్రజాస్వామ్యానికి కొత్త దేవాలయం: భారతదేశ సంకల్పం ప్రపంచానికి సందేశం

స్వతంత్ర మాతృభూమికి నూతన గౌరవం కావాలి; కొత్త అభివృద్ధి పర్వానికి, కొత్త ప్రాణం కావాలి
స్వతంత్ర గీతానికి, కొత్త రాగం కావాలి; కొత్త పర్వానికి, కొత్త ప్రాణం కావాలి

నమస్కారం!

నూతన పార్లమెంటు భవనం ప్రారంభం సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమృత కాలం కోసం ఇచ్చిన పిలుపు భారతదేశ కట్టుబాటుకు, ఉద్ధృతికి, ప్రజా సాధికారతకు, జాతి సుసంపన్నత సాధనలో ఏర్పడిన వేగానికి, బలానికి చిహ్నంగా మారింది.

వాస్తవానికి ప్రతి జాతి అభివృద్ధి యానంలోనూ తనను తాను నిర్వచించుకునే క్షణం ఒకటి వస్తుంది. అమృత కాలంలో భారతదేశ ప్రజలు తమ ప్రజాస్వామ్యానికి నూతన పార్లమెంటు భవనాన్ని బహుమతిగా ఇచ్చారు. 2023 మే 28 పార్లమెంటరీ చరిత్రలో చెరిగిపోయేందుకు వీలు లేని రోజు.

నూతన పార్లమెంటు భవనం కేవలం ఒక భవనం కాదు, అది 140 కోట్ల మంది ఆకాంక్షలకు ప్రతిబింబం. అది అభివృద్ధి చెందిన భారత్ సంకల్పాన్ని కనులారా వీక్షించగలుగుతుంది. అంతేకాదు... పాత, కొత్త భవనాల సహజీవన సౌందర్యం అందులో ఉంది. దేశ ప్రజల ఆకాంక్షలకు చిహ్నం అయిన నూతన పార్లమెంటు భవనం ప్రారంభ వేడుకలే ఈ సంచికలో మా ముఖపత్ర కథనం.

దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం మే 30న తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం కూడా పార్లమెంటు భవనం ప్రారంభించిన రెండు రోజుల వ్యవధిలోనే రావడం యాదృచ్ఛికం ఏమీ కాదు. ఈ తొమ్మిది సంవత్సరాల ప్రయాణం అంటే అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం సాగిన ప్రయాణం. కొత్త బాటలు తొక్కడం ద్వారా మాత్రమే ఎవరైనా కొత్త విజయాలు సాధించగలుగుతారు. నేడు నవభారతం కొత్త బాటలు తొక్కుతూ, కొత్త లక్ష్యాలు నిర్దేశిస్తోంది. దేశంలో ఇప్పుడు కొత్త ఉత్సాహం, కొత్త ప్రయాణం, కొత్త ఆలోచనా ధోరణి కనిపిస్తున్నాయి. దిశ, దృష్టి కోణం రెండూ కొత్తవే. అందరి నమ్మకానికి దీటుగానే సంకల్పం కూడా కొత్తదే. 9 సంవత్సరాల పాలనకు సంబంధించి ప్రత్యేకాంశాలు కూడా ఈ సంచికలో ఉన్నాయి.

అంతర్జాతీయ యోగా దినోత్సవం భారతదేశానికి అత్యంత ప్రత్యేకమైనది. అది భారత్ ను సాఫ్ట్ పవర్ గా నిలిపింది. భారతదేశం చేసిన ప్రయత్నాలతో యోగా కర్మయోగాగా మారింది. అంతే కాదు, అది కేవలం ఒక శారీరక వ్యాయామంగానే కాకుండా వ్యక్తి, సమాజ, జాతి అభివృద్ధి శక్తి ద్విగుణీకృతం చేసి ఎన్నో రెట్లు పెంచింది. ఈ కోణంలోనే ఈ సంచికలో అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించిన కథనం కూడా ఉంది.

వీటన్నింటితో పాటు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీత మనోజ్ పాండే జీవితచరిత్ర, అమృత్ మహోత్సవ్ కాలంలో భాగంగా స్వాతంత్ర్య యోధుల స్ఫూర్తిదాయక కథనాలు; జపాన్, ఆస్ట్రేలియా, పపువా న్యూ గినియాల్లో పిఎం నరేంద్ర మోదీ పర్యటనల వివరాలు; కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలు, 'మన్ కీ బాత్', జి-20 సంబంధిత కార్యక్రమాలు, స్మార్ట్ సిటీ కార్యక్రమం వార్షికోత్సవం, ప్రధాన మంత్రి పాల్గొన్న వివిధ కార్యక్రమాలకు సంబంధించిన వార్తాంశాలు ఈ సంచికలో ఉన్నాయి.

**మీ అమూల్యమైన సలహాలు పంపుతూ ఉండండి.**

(రాజేష్ మల్హోత్రా)

**హిందీ, ఇంగ్లీషు సహా 11 భాషల్లో పత్రికను చదవండి/డౌన్ లోడ్ చేసుకోండి.**

https://newindiasamachar.pib.gov.in/

# మెయిల్ బాక్స్




### గిరిజా దేవిపై అత్యంత స్ఫూర్తిదాయకమైన వ్యాసం ప్రచురించారు

ప్రభుత్వం ప్రారంభించే తాజా కార్యక్రమాల గురించి తెలుసుకోవడానికి నేను క్రమం తప్పకుండా పిఐబి వెబ్ సైట్ సందర్శిస్తూ ఉంటాను. ఆ సైట్ లోనే నేను న్యూ ఇండియా సమాచార్ గురించి తెలుసుకున్నాను. నాకు ఈ పత్రిక చాలా నచ్చింది. వ్యక్తిత్వ విభాగంలో ప్రచురించిన గిరిజా దేవి గురించిన వ్యాసం నేనెంతో ఇష్టపడ్డాను. ఆ వ్యాసం ఆమె జీవితం గురించి తెలియచేయడంతో పాటు భారత సాంప్రదాయ సంగీతాన్ని మరింతగా ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఆమె ఎంత అవిశ్రాంతంగా పని చేసింది కూడా వెలుగులోకి తెచ్చింది.

sbhatnagar1971@gmail.com

### న్యూ ఇండియా సమాచార్ ముఖపత్ర పేజి చాలా బాగుంది

న్యూ ఇండియా సమాచార్ 2023 మే 1-15 సంచిక చదివాను. ఈ పత్రిక ముఖపత్రం పేజి చాలా బాగుంది. ఇందులోని సమాచారం సైతం చక్కని సమాచారంతో ఉంది. ఈ సంచికలో ప్రచురించిన తాజా వార్తలు అద్భుతంగా ఉండడమే కాకుండా పాఠకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. రిహావలి గ్రామసభ తరఫున మొత్తం పత్రిక బృందానికి ధన్యవాదాలు.

**ముకేష్ కుమార్ రుషి వర్మ**
mukesh123idea@gmail.com

### న్యూ ఇండియా సమాచార్ లో ఉపయోగకరమైన సమాచారం ఉంది

న్యూ ఇండియా సమాచార్ పాఠకుడుగా నేను ఇందులో ప్రచురించిన వ్యాసాలను ఎంతో ఇష్టపడుతున్నాను. ప్రజా జీవితాలతో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న చక్కని సమాచారయుతమైన వ్యాసాలు ఇందులో ప్రచురిస్తున్నారు. ఆరోగ్యం నుంచి సాంకేతిక విజ్ఞానం వరకు విభిన్న అంశాలు ఈ వ్యాసాల్లో ఉంటున్నాయి. దానికి తోడు పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దడం కూడా చాలా బాగుంది.

**గౌతమ్ స్వామి**
mehergouthamswamy@gmail.com

### పోటీ పరీక్షలకు తయారయ్యేందుకు ఉపయోగపడే మంచి ప్రయత్నం

పోటీ పరీక్షలకు హాజరు కావాలనుకునే ఔత్సాహికుల కోసం న్యూ ఇండియా సమాచార్ పత్రిక చక్కని ప్రయత్నం. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు తయారయ్యేందుకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటోంది. జవాబులు రాసేందుకు అవసరమైన సమాచారం పొందేందుకు ఇది సహాయకారి.

**సూరజ్ కుమార్ యాదవ్**
surajkyadav1824@gmail.com

### న్యూ ఇండియా సమాచార్ పలు భాషల్లో అందుబాటులో ఉంది

న్యూ ఇండియా సమాచార్ పత్రికలో మాతృభూమి కోసం పోరాడిన సాహసయోధులు, భారత సంస్కృతి, భారత సాంప్రదాయం, భారత వారసత్వం వంటి అంశాలపై సమాచారం అందిస్తున్నారు. ఈ పత్రిక పలు భాషల్లో అందుబాటులో ఉంటోంది. జాతి అభివృద్ధికి సంబంధించిన కార్యకలాపాలపై సమాచారం తెలుసుకోవాలనుకునే వారికి ఈ పత్రిక ఎంతో ఉపయోగకరం. ఈ పత్రిక సంచికలన్నింటి కోసం మేం ఎంతో ఉత్సుకతతో ఎదురుచూస్తున్నాం.

thankaprasadv@gmail.com

**@NISPIBIndia** అనుసరించండి

**ఉత్తర ప్రత్యుత్తరాల చిరునామా:** రూమ్ నంబర్-278, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, సెకండ్ ఫ్లోర్, సూచనా భవన్, న్యూఢిల్లీ - 110003

**e-Mail:** response-nis@pib.gov.in

# యుపిఐ ప్రభావం: ఏడాదిలో 8కి తగ్గిన ఎటిఎం సందర్శనలు




రూపే, యుపిఐ చౌకైనదే కాదు, అత్యంత సురక్షితం. ప్రపంచంలో భారతదేశానికి కొత్త గుర్తింపుగా మారాయి. ఇటీవల భారత యుపిఐ చెల్లింపుల వ్యవస్థలో భాగస్వామి అయ్యేందుకు జపాన్ ఆసక్తి కనబరించింది. భారత్-సింగపూర్ మధ్య యుపిఐ-పెనో అనుసంధానత ఏర్పడిన తర్వాత చోటు చేసుకున్న పరిణామం ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన యుపిఐ విధానంలో గల సౌలభ్యంతో దేశంలో డిజిటల్ చెల్లింపుల పట్ల ఆసక్తి కూడా పెరిగింది. నేడు ప్రపంచంలో వాస్తవిక కాలంలో జరుగుతున్న డిజిటల్ చెల్లింపుల్లో 40% భారతదేశంలోనే జరుగుతున్నాయి. యుపిఐ లావాదేవీల్లో ప్రతి ఒక్క రూపాయి పెరుగుదలకు డెబిట్ కార్డు లావాదేవీలు 18 పైసల మేరకు తగ్గుతున్నట్టు ఇటీవల ఎస్.బి.ఐ రీసెర్చ్ విడుదల చేసిన "ఎకోరాప్" నివేదిక తెలిపింది. అందుకే ఒక వ్యక్తి ఎటిఎంల ద్వారా చేసే సగటు లావాదేవీలు 16 నుంచి 8 విడతలకు తగ్గాయి. 2016 ఏప్రిల్ నుంచి 2023 ఏప్రిల్ మధ్య కాలంలో నెలవారీ డేటా విశ్లేషణ ఆధారంగా ఈ అంచనాకు వచ్చారు. దేశంలో జరుగుతున్న డిజిటల్ చెల్లింపుల్లో 73% కేవలం యుపిఐ ద్వారా జరుగుతున్నాయి. 2017 సంవత్సరంలో 1.8 కోట్ల యుపిఐ లావాదేవీలు జరగ్గా 2023 నాటికి 8375 కోట్లకు పెరిగాయి. అదే కాలంలో యుపిఐ లావాదేవీల విలువ 2017 నాటి రూ.6974 కోట్ల నుంచి రూ.139 లక్షల కోట్లకు పెరిగాయి.

---

## సిజిహెచ్ఎస్ లబ్ధిదారులు ఇక ఎయిమ్స్ లో కూడా నగదురహిత చికిత్స పొందవచ్చు




భారత ప్రభుత్వం నిరంతరాయంగా ఆరోగ్య సదుపాయాలు అందరికీ అందుబాటులోకి తెస్తోంది. ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనను 50 కోట్ల మంది పైగా ప్రజలకు అందిస్తున్నారు. ప్రధానమంత్రి జన్ ఔషధి కేంద్రాల్లో తక్కువ ధరకు ఔషధాలు కొనుగోలు చేయడం ద్వారా రోగులు కోట్లాది రూపాయలు ఆదా చేసుకోగలుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సిజిహెచ్ఎస్) సభ్యులైన కోట్లాది మందికి ఇప్పుడు అఖిల భారత వైద్య శాస్త్రాల సంస్థ (ఎయిమ్స్) భోపాల్, భువనేశ్వర్, పాట్నా, జోధ్ పూర్, రాయపూర్, రుషీకేశ్ విభాగాల్లో నగదురహిత చికిత్సా సదుపాయం అమలులోకి తెచ్చారు. అతి త్వరలోనే ఢిల్లీ ఎయిమ్స్; పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, చండీగఢ్; జవహర్ లాల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, పుదుచ్చేరిలలో కూడా నగదు రహిత చికిత్సల సదుపాయం అందుబాటులోకి రానుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవారితో పాటు పదవీవిరమణ పొందిన ఉద్యోగులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, ఇతర వర్గీకరణల్లోని సిజిహెచ్ఎస్ లబ్ధిదారులు ఒపిడి, ఐపిడి చికిత్సలు నగదురహితంగా పొందగలుగుతారు. ఇప్పటివరకు ఈ సంస్థలన్నింటిలోనూ సిజిహెచ్ఎస్ లబ్ధిదారులు చికిత్సానంతరం చెల్లింపులు చేసి ఆ తర్వాత క్లెయిమ్ చేసుకుంటున్నారు. ఆస్పత్రులకు సిజిహెచ్ఎస్ 30 రోజుల్లోగా చెల్లింపులు చేసేది. ఈ ఆరు ఎయిమ్స్ లో సూపర్ స్పెషాలిటీ, ట్రామా చికిత్సలతో పాటు కార్డియాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, యూరాలజీ, కార్డియో వాస్కులర్ థొరాసిస్ సర్జరీ, ఆంకాలజీ సహా ఇంకా ఎన్నో విభాగాల్లో ఎమర్జెన్సీ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం సిజిహెచ్ఎస్ దేశంలోని 79 నగరాల్లో పని చేస్తోంది.



# నిర్మాణంలో జోరు: 100 గంటల్లో 100 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం

అత్యాధునిక ఎక్స్ ప్రెస్ వేలు, కొత్త జాతీయ రహదారులు లేదా రోడ్ల మరమ్మత్తు పనులు ఏవైనా అన్నింటి పనులు వేగంగా జరుగుతున్నాయి. హరిత, కొత్త టెక్నాలజీల వినియోగం పెరుగుతోంది. గత 9 సంవత్సరాల కాలంలో హైవేల నిడివి 91,287 కిలోమీటర్ల నుంచి 1,45,240 కిలోమీటర్లకు పెరగడానికిదే కారణం. ప్రతి రోజూ రోడ్ల నిర్మాణంలో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. కేవలం 100 గంటల వ్యవధిలో 100 కిలోమీటర్ల నిడివి గల బిటుమిన్-కాంక్రీట్ రోడ్డు నిర్మించడం ద్వారా ఘజియాబాద్-అలీగఢ్ ఎక్స్ ప్రెస్ వే కొత్త రికార్డును నెలకొల్పింది.

ఇది అత్యంత ప్రధానమైన విజయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొనియాడుతూ మెరుగైన మౌలిక వసతుల కోసం నిర్మాణంలో ఆధునిక టెక్నాలజీకి, వేగానికి ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనమన్నారు. ఈ విజయం సాధించిన బృందం మొత్తానికి కేంద్ర రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరి అభినందనలు తెలిపారు. ఎన్.హెచ్-34లోని 118 కిలోమీటర్ల నిడివి గల ఈ మోటార్ వే సెక్షన్ ఘజియాబాద్-అలీగఢ్ మధ్య అనుసంధానతను పటిష్ఠం చేస్తుంది. హరిత టెక్నాలజీ ఉపయోగించి నిర్మించిన పాత సెంట్రల్ ప్లాంట్ ఈ రహదారిపై కర్బన వ్యర్థాలను తగ్గిస్తుంది.

## రూపకల్పన దశలో సమగ్ర ఆరోగ్య పాలసీ



ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం సాంప్రదాయిక, ఆధునిక ఆరోగ్య విధానాలు రెండింటినీ కలిసికట్టుగా ముందుకు నడిపిస్తోంది. యావత్తు ప్రపంచం ఆయుష్, యోగా శక్తిని గుర్తించాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) జామ్ నగర్ లో డబ్ల్యుహెచ్ఓ-సిజిటిఎం సెంటర్ ను ప్రారంభించింది. ఇప్పుడు భారత ప్రభుత్వం అన్ని రకాల వైద్య విధానాలను కలుపుతూ చేస్తున్న సంపూర్ణ ఏర్పాటు త్వరలో మన ముందుకు రానుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మన్ సుఖ్ మాండవీయ ఇటీవల జాతీయ ఆయుష్ మిషన్ సమావేశంలో ఈ సమాచారం అందించారు. భారత సాంప్రదాయిక వైద్య విధానం మన బలం అని, యావత్తు ప్రపంచం దాన్ని ఆమోదించిందని ఆయన అన్నారు. ఉభయ మంత్రిత్వ శాఖలు (ఆరోగ్యం, ఆయుష్) కలిసికట్టుగా పని చేయడంతో మన సంకల్పం, బలం ఎన్నో రెట్లు పెరిగాయని ఆయుష్ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు.

## ఈ వేసవిలో మీ ప్రయాణం సులభతరం చేస్తున్న 380 ప్రత్యేక రైళ్లు



మీ అందరి రైలు ప్రయాణం సుఖవంతం అగుగాక. ఈ వేసవి సెలవుల కాలంలో మీరు తేలిగ్గా మీ పర్యాటక గమ్యాలకు చేరేందుకు, మీ సొంత రాష్ట్రాలకు వెళ్లేందుకు వీలు కల్పిస్తూ భారత రైల్వే శాఖ 380 ప్రత్యేక రైళ్లు, 6369 ట్రిప్ లు ప్రారంభించింది. గత వేసవితో పోల్చితే ఈ ఏడాది ప్రత్యేక రైళ్లు 1770 ట్రిప్ లు అధికంగా తిరుగుతున్నాయి. పాట్నా- సికింద్రాబాద్, పాట్నా-యశ్వంత్ పూర్, బరౌనీ-ముజఫర్ పూర్, ఢిల్లీ-పాట్నా, న్యూఢిల్లీ-కట్రా, చండీగఢ్-గోరఖ్ పూర్, ఆనంద్ విహార్-పాట్నా, విశాఖపట్నం-పూరీ-హౌరా, ముంబై-పాట్నా, ముంబై-గోరఖ్ పూర్ మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లలో 25,794 జనరల్ బోగీలు, 55,243 స్లీపర్ కోచ్ లు ఉంటాయి. వీటి ద్వారా కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమ బెంగాల్, బిహార్, ఉత్తర్ ప్రదేశ్, ఢిల్లీ మధ్య కనెక్టివిటీకి హామీ లభించింది. అయితే ఈ రైళ్ల సంఖ్య, ట్రిప్ ల సంఖ్య మొత్తం సీజన్ లో పరిస్థితిని బట్టి చేసే మార్పులకు లోబడి ఉంటుంది. ■

# కార్గిల్ యుద్ధ వీరుడు,

## మరణానంతరం పరమ్ వీర్ చక్ర పురస్కారం

జననం: 25 జూన్, 1975 | మరణం : 3 జూలై, 1999



**కార్గిల్ యుద్ధ కాలంలో జాతి రక్షణ కోసం శత్రువులతో సాహసోపేతమైన పోరాటం చేసిన యోధుడు మనోజ్ కుమార్ పాండే జీవిత సంకల్పం ఒకటే : దేశం ప్రథమం...అంటే జాతి ప్రథమం. శత్రువులతో పోరాటంలో వీరస్వర్గం పొందిన మనోజ్ కుమార్ పాండేకు మరణానంతరం పరమ్ వీర్ చక్ర బహూకరించారు. అసాధారణ సాహసం, ధైర్యం, యుద్ధంలో అసాధారణ నాయకత్వం ప్రదర్శించిన ఆయనకు జాతి రుణపడి ఉంటుంది.**

కెప్టెన్ మనోజ్ కుమార్ పాండే ఉత్తర్ ప్రదేశ్ లోని సీతాపూర్ జిల్లాలో రుధ గ్రామంలో 1975 జూన్ 25న జన్మించారు. ఆయన తండ్రి పేరు గోపీచంద్ర పాండే, తల్లి పేరు మోహిని. లక్నో సైనిక్ స్కూలులో విద్యాభ్యాసం చేసిన మనోజ్ క్రమశిక్షణ, దేశభక్తి అలవరచుకున్నాడు. ఎన్.డి.ఏకు అతను ఎంపికయ్యాడు. పరమ్ వీర్ చక్ర సాధించడమే తన జీవిత లక్ష్యమని ఆయన ఒక వ్యాసంలో రాసుకున్నాడు. ఎలాంటి సవాలుకైనా భయపడని తత్వం అతనిది. సమాజంలో ఆత్మగౌరవం, ప్రముఖ హోదా పొందడానికే అతను పాకులాడాడు. పాఠశాల విద్యాభ్యాసం అనంతరం అతను పూణె సమీపంలోని ఖడక్ వలస నేషనల్ డిఫెన్స్ అకాడమీలో ఆయన శిక్షణ పొందాడు. 11 గూర్ఖా రైఫిల్స్ ఫస్ట్ కాప్స్ లో ఆఫీసర్ గా విధుల్లో చేరారు. కశ్మీర్ లోయలో ఆయన నియమితులయ్యారు.

ఆపరేషన్ విజయ్ సమయంలో జమ్ము, కశ్మీర్ లోని బటాలిక్ లో ఖలుబార్ శిఖరం నుంచి శత్రు సేనలను తరిమివేసే పని మనోజ్ కుమార్ పాండేకు అప్పగించారు. 5వ దళానికి కమాండర్ గా వ్యవహరించిన కెప్టెన్ మనోజ్ 1999 జూలై 3వ తేదీన 'జై మహాకాళ్, ఆయో గోర్ఖలి' నినాదంతో దూసుకుపోయారు. శత్రువులు ఆయన దళంపై కాల్పులు ప్రారంభించారు. అయినా భయపడకుండా ఆయన శత్రుసేనలపై సాహసోపేతమైన దాడి చేసి నలుగురు శత్రు సైనికులను వధించి రెండు బంకర్లను నాశనం చేశారు. కాలిలోను, భుజానికి తుపాకి గాయాలైనా ఆయన ఒక బంకర్ తర్వాత మరో బంకర్ ను స్వాధీనం చేసుకోవడానికి తన దళానికి నాయకత్వం వహిస్తూనే ఉన్నారు. 'న ఛోడానూ' (నేపాలీ: వారిని విడువవద్దు) అనే భయం గొలిపే సందేశంతో ఆయన చివరి బంకర్ వద్ద తీవ్ర రక్తస్రావంతో నేలకొరిగిపోయారు. ఆయన ప్రదర్శించిన అసాధారణ సాహసం ద్వారా ప్రోత్సాహితులైన దళ సైనికులు శత్రువుపై దాడిని కొనసాగించి శత్రువు చేతిలోని స్థావరాన్ని స్వాధీనం చేసుకున్నారు. అసాధారణమైన సాహసం, తిరుగులేని త్యాగం ప్రదర్శించిన కెప్టెన్ మనోజ్ కుమార్ పాండేను మరణానంతరం పరమ్ వీర్ చక్ర అవార్డుతో సత్కరించారు.

2023 జనవరి 23వ తేదీన 'పరాక్రమ్ దివస్' సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అండమాన్, నికోబార్ దీవుల్లోని 21 ద్వీపాలకు 21 మంది పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లు పెట్టారు. వాటిలో ఒక దానికి మనోజ్ కుమార్ పాండే పేరిట నామకరణం చేశారు. ''అండమాన్, నికోబార్ దీవుల్లోని ద్వీపాలకు పునః నామకరణం చేయడం పరమ్ వీర్ చక్ర గ్రహీతలను గౌరవించడం మాత్రమే కాదు, భారత దళాలకు అందించిన గౌరవం'' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా అన్నారు. తూర్పు నుంచి పడమటి వరకు, ఉత్తరం నుంచి దక్షిణాది వరకు, సుదూరం నుంచి విస్తారం వరకు, సముద్రాల నుంచి కొండ ప్రాంతాల వరకు, ఎడారి ప్రాంతాల నుంచి చేరడం కష్టం అయిన ప్రదేశాల వరకు దేశంలోని ప్రతి ఒక్క ప్రాంతం రక్షణకు సైనిక దళాలను నియమించడం జరిగింది. వీరమరణం పొందే సమయానికి కెప్టెన్ పాండే వయసు 24 సంవత్సరాలు మాత్రమే. అంత చిన్న వయసులోనే ఆయన ధైర్య, అసాధారణ సాహసాల విషయంలో దేశానికి ఒక ఉదాహరణ నెలకొల్పారు. ■



అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023

# యోగా : కర్మసు కౌశలం

**సమర్థవంతంగా పని చేయడమే యోగా. ఈ మంత్రమే మనకి యోగా ఆచరించమని బోధిస్తుంది. మనం సామర్థ్యాలు సమకూర్చుకుంటే జీవితంలో మరింత సమర్థవంతంగా నిలవగలుగుతాం. మనం క్రమశిక్షణతో పని చేయటం, బాధ్యతలు నెరవేర్చటం కూడా ఒక విధమైన యోగానే. ఈ మంత్రశక్తిని గుర్తించిన భారతదేశం యోగాను ప్రపంచవ్యాప్తం చేసి, యోగాను కర్మయోగంతో అనుసంధానం చేసి; వ్యక్తిగత, సమాజ, జాతి అభివృద్ధిని ఎన్నో రెట్లు పెంచడం ద్వారా సాఫ్ట్ పవర్ కు శక్తిగా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు సాధించింది.**

ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన ఆర్థిక కూటమి జి-20కి భారతదేశం నాయకత్వ స్థానంలో ఉన్నందువల్ల ఈ ఏడాది 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాధాన్యం మరింతగా పెరిగింది. జి-20 కార్యక్రమంలో యోగాను కూడా ఒక ప్రత్యేక భాగం చేయడం భారత నాగరికత గుర్తింపును మరింత శక్తివంతం చేసింది.

ఉమ్మడిగా కావచ్చు లేదా ప్రత్యేకంగా కావచ్చు; మహిళలు కావచ్చు లేదా బాలలు కావచ్చు; ఆస్తికులు కావచ్చు లేదా నాస్తికులు కావచ్చు అన్ని వయసుల వారి శరీరం, శక్తి, మనసు, స్ఫూర్తికి గుర్తింపుగా నేడు 'యోగా' మారింది. మతం, కులం, వర్గం, పేద-ధనిక ఎవరికైనా జాతీయ సరిహద్దుల వరకు అందరికీ, యావత్తు ప్రపంచానికి భాషగా మారింది. భారత ప్రాచీన వారసత్వంలో యోగా ఒక విశిష్ట భాగం. ఆధ్యాత్మిక కార్యకలాపాలన్నింటిలోనూ భారత సంస్కృతిని ఐక్యంగా నిలిపింది. అంతేకాదు... పని, ఆరాధన రెండింటిలోనూ దీర్ఘకాలంగా భారత సంస్కృతిలో భాగంగా నిలిచింది. యోగా ఇక ఏ మాత్రం జీవితంలో భాగం కాదు; అది ఒక జీవన విధానం.

2014 సంవత్సరంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోదీ ఆయుష్ మంత్రిత్వ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఆయుర్వేదను యోగాతో, ఇతర సాంప్రదాయిక వైద్య విధానాలతో మిళితం చేసి ప్రపంచవ్యాప్తంగా కొత్త గుర్తింపు సాధించే పని ప్రారంభించారు. భారతదేశం కృషి కారణంగానే 2015 జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభమైంది. ఈ ప్రయత్నాల ఫలితంగానే భారత సమున్నత, ప్రాచీన సాంప్రదాయంలో వ్యాధి నివారణకు యోగా ఒక సాధనంగా మారింది. దాని శక్తిని ప్రపంచం కూడా గుర్తించింది. సార్వత్రికంగా ఆరోగ్య సంబంధిత సమస్యలను నివారించడంలో యోగాకు గల ప్రాధాన్యత రీత్యా ఈ నాగరికత గుర్తింపులో భారతదేశం అగ్ర స్థానంలో నిలవగలిగింది.

యోగా ఇప్పుడు ప్రపంచ సహకారానికి పరస్పర ప్రాతిపదికగా కూడా మారుతోంది. నేడు యోగా ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం ఆశలు కల్పిస్తోంది. గతంలో యోగాకు చెందిన చిత్రాలు ఇళ్లలోను, ఆధ్యాత్మిక కేంద్రాల్లోను మాత్రమే కనిపించేవి. కాని, ఇప్పుడు ప్రపంచంలోని అన్ని మూలల్లోనూ కనిపిస్తున్నాయి. ఈ చిత్రాలు ఆధ్యాత్మిక అవగాహన పెరుగుదలకే కాకుండా అంతర్గత, ప్రకృతి, భాగస్వామ్య మానవతా చైతన్యం వృద్ధిని కూడా ప్రతిబింబిస్తున్నాయి. ప్రత్యేకించి ప్రపంచ యావత్తు చరిత్రలోనే అత్యంత వినాశకారి అయిన కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొంటున్న సమయంలో గత రెండు సంవత్సరాల కాలంలో ఈ చైతన్యం మరింతగా పెరిగింది. నేటి పరిస్థితుల్లో కూడా దేశాలు, దీవులు, ఖండాల హద్దులు దాటి అంతటా యోగా దినోత్సవం పట్ల ఆసక్తి వ్యక్తం అవుతూ మానవ తేజస్సును ప్రజ్వలింపచేస్తోంది.



'వసుధైవ కుటుంబకం కోసం యోగా' అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023 ప్రధాన కార్యక్రమం మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జరుగుతుంది. హైదరాబాద్ లో వేలాది మంది ప్రజలు యోగా ఆచరించడం ద్వారా అంతర్జాతీయ యోగా దినోత్సవానికి 25 రోజుల కౌంట్ డౌన్ ప్రారంభమైంది.

> "కర్మయోగ స్ఫూర్తితో మనం యోగా బాటలో నడిచినట్లయితే వ్యక్తిగతంగా, సామాజికంగా, ఒక దేశంగా మన శక్తి ఎన్నో రెట్లు పెరుగుతుంది. ఇదే స్ఫూర్తితో నేడు మనం సంకల్పం చేసుకుంటున్నాం: మన ఆరోగ్యం కోసం, మనం ప్రేమించే వారి ఆరోగ్యం కోసం చేయగలిగింది ఏదైనా చేద్దాం. చైతన్యం కలిగిన పౌరులుగా మనందరం ఒక కుటుంబంగా, ఒక సమాజంగా ఐక్యంగా ముందుకు నడుస్తాం.
>
> – నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

# ఆ రకంగా ఇప్పటి వరకు ఎనిమిది అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయి

**2015**



న్యూ ఢిల్లీలోని రాజ్ పథ్ లో జరిగింది. ఒకే ఒక్క యోగా సాధన సమావేశంలో 84 దేశాలకు చెందిన ప్రజలు పాల్గొన్నదిగాను, 35,985 మంది పాలుపంచుకొన్న అతి పెద్ద యోగా సమావేశం గాను రెండు గిన్నిస్ రికార్డులు నెలకొల్పింది.

ఇతివృత్తం: సామరస్యం కోసం యోగా

**2016**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో చండీగఢ్ లో 150 మంది దివ్యాంగ జనులు సహా మొత్తం 30,000 మంది పాల్గొన్న కార్యక్రమంగా ఇది నిలిచింది.

ఇతివృత్తం: ఎస్.డి.జిల సాధనకు యోగా

**2017**



లక్నోలో 51,000 మంది పాలుపంచుకొన్న కార్యక్రమం ఇది. జీవనశైలి ప్రాధాన్యత గురించి ఈ సమావేశంలో పిఎం నరేంద్ర మోదీ చర్చించారు.

ఇతివృత్తం: ఆరోగ్యం కోసం యోగా

**2018**



50,000 మంది భాగస్వాములతో డెహ్రాడూన్ లో జరిగింది.

ఇతివృత్తం: శాంతి కోసం యోగా

**2019**



రాంచిలో నరేంద్ర మోదీతోపాటు పలువురు పాలుపంచుకొన్న యోగా దినోత్సవ కార్యక్రమం.

ఇతివృత్తం: గుండె రక్షణ కోసం యోగా

**2020**



అంతర్జాతీయంగా వ్యాపించిన కోవిడ్ మహమ్మారి కారణంగా బహిరంగ ప్రజాభాగస్వామ్యం వంటి ఎలాంటి అట్టహాసాలు లేకుండా విజయవంతంగా జరిగిన వర్చువల్ కార్యక్రమం ఇది

ఇతివృత్తం: ఆరోగ్యం కోసం యోగా, ఇంటి వద్దనే యోగా

**2021**



మహమ్మారి కారణంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. డబ్ల్యుహెచ్ఓ-ఎం యోగా యాప్ ఆవిష్కరించారు.

ఇతివృత్తం: సంక్షేమం కోసం యోగా

**2022**



కర్ణాటకలోని మైసూరులో ఇతర భాగస్వాములతో కలిసి పిఎం నరేంద్ర మోదీ యోగా ఆచరించారు.

ఇతివృత్తం: మానవత కోసం యోగా

వ్యక్తిగతంగానే కాకుండా మానవాళి యావత్తుకు ప్రయోజనాలు చేకూర్చేది కావడం వల్ల నేడు యోగా అంతర్జాతీయ వేడుకగా మారింది. ఈ ఏడాది భారతదేశం స్వాతంత్ర్య అమృత కాల యోగా వేడుకలు నిర్వహించుకుంటుండగా ఇతర ప్రపంచం యోగా దినోత్సవం నిర్వహించుకుంటోంది.

అంతే కాదు, ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఆర్థిక కూటమి జి-20కి అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో దీని ప్రాధాన్యత మరింత పెరిగింది. యోగా దినోత్సవానికి విస్తృతమైన అంతర్జాతీయ ఆమోదనీయత లభించడం భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి ఇంధనంగా నిలిచిన భారత అమృత కాల శక్తికి కూడా ఒక గుర్తింపు లభించినట్టయింది. ఇప్పుడు యోగా ఇక ఏ మాత్రం జీవన విధానం కన్నా విస్తారమైనది... భారతదేశ సమర్థతను, ఉత్పాదకతను పెంచిన జీవన విధానం. అందుకే ''యోగాను మనం అనుబంధ కార్యకలాపంగా పరిగణించకూడదు'' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతూ ఉంటారు. మనం యోగాను నేర్చుకోవడంతో పాటు అభ్యాసం కూడా చేయాలి. యోగా వృద్ధిని ప్రోత్సహించాలి. మనం యోగాతో జీవించడం ప్రారంభించినట్టయితే యోగా దినోత్సవం ఇక ఏ మాత్రం ఒక వేడుకగా నిలిచిపోదు; మన ఆరోగ్యం, ఆనందం, శాంతికి సాధనం అవుతుంది.

# 2023 అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలకు ఏర్పాట్లు

జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు సన్నాహకంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మార్చి 13వ తేదీన న్యూ ఢిల్లీలోని తాల్ కటోరా స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023కి కౌంట్ డౌన్ గా మూడు రోజుల యోగా వేడుక నిర్వహించింది. ఆ తర్వాత 75 రోజుల క్రితం అస్సాంలోని డిబ్రూగఢ్ విశ్వవిద్యాలయ మైదానంలో బేసిక్ యోగా సెషన్ నిర్వహించారు. జైపూర్ లోని భవానీ నికేతన్ శిక్షా సమితి వద్ద మే 2వ తేదీన నిర్వహించిన 50 రోజుల కౌంట్ డౌన్ కార్యక్రమంలో 15,000 మందికి పైగా యోగా కార్యకర్తలు పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం 2023 తుది 25 రోజుల ముందు కార్యక్రమానికి కూడా ఏర్పాట్లు జరిగాయి.

### అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కొత్త ప్రయోగాలు

- అంతర్జాతీయ యోగా దినోత్సవం పట్ల సమగ్ర దృక్పథం ఏర్పరచడం కోసం ప్రతి ఐడివై సందర్భంగా ఏదో ఒక కొత్త కార్యక్రమం జోడిస్తున్నారు.
- 2015 జూన్ 21వ తేదీన తొలిసారిగా ఐడివై నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు కొత్త ప్రపంచ రికార్డులు ఏర్పడ్డాయి. ఆ రెండింటినీ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో నమోదు చేశారు.
- 4వ యోగా దినోత్సవం సందర్భంగా 22 దేశాలు పాల్గొనగా కేరళ టూరిజం సహాయంతో ఒక యోగా అంబాసిడర్ (ప్రచారకర్త) పర్యటన నిర్వహించారు.
- 2022 సంవత్సరంలో ప్రపంచ యోగా వృత్తాన్ని ప్రతిబింబిస్తూ సూర్యోదయం జరిగిన సమయం నుంచి డిడి ఇండియా 24 గంటల పాటు ప్రపంచవ్యాప్తంగా యోగా ప్రాక్టీస్ కార్యక్రమాలు ప్రసారం చేసింది.

### ప్రపంచంలో విస్తరిస్తున్న యోగా మార్కెట్

యోగాకు అపార అవకాశాలు గుర్తిస్తున్న రోజులివి. భారీ సంఖ్యలో యువత యోగాలో కొత్త ఆలోచనలు ఆవిష్కరిస్తున్నారు. అందుకే ఆయుష్ మంత్రిత్వ శాఖ ఈ దిశగా ''స్టార్ట్-అప్ యోగా సవాలు''ను ప్రారంభించింది. ప్రతి ఒక్కరికీ అపార అవకాశాలు అందుబాటులో ఉండడమే ఆయుష్ పరిశ్రమకు పెద్ద బలం.

ఉదాహరణకి ఆయుష్ రంగంలో సుమారు 40,000 ఎంఎస్ఎంఇలు లేదా చిన్న తరహా పరిశ్రమలు వివిధ ఉత్పత్తులు అందిస్తున్నాయి. వివిధ చొరవలు చేపడుతున్నాయి. అవి స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకారిగా ఉన్నాయి. ఎనిమిది సంవత్సరాల క్రితం దేశంలో ఆయుష్ పరిశ్రమ విలువ రూ.20,000 కోట్లు ఉండేది. నేడు ఆయుష్ పరిశ్రమ విలువ సుమారు రూ.1.5 లక్షల కోట్లు ఉంది. రాబోయే సంవత్సరాల్లో ప్రపంచ మార్కెట్లో మరింతగా విస్తరించనుంది. ఆ సామర్థ్యాన్ని సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి భారతదేశం సన్నాహాలు చేస్తోంది. ఫలితంగా యువతకు వేలాది కొత్త ఉద్యోగావకాశాల సృష్టి జరుగుతుంది.

### మన యోగా ప్రాధాన్యతను ప్రపంచం గుర్తించింది

మన ఆయుర్వేద ప్రాచుర్యాన్ని పెంచడంలో యోగా పర్యాటకం మరో కొత్త కోణం వహించింది. యోగా

> “యోగా మనస్సు, శరీరం, మేధస్సు మూడింటిని అనుసంధానం చేయడం ద్వారా మనిషి జీవితంలో శాంతిని; వ్యక్తిని కుటుంబంతో అనుసంధానం చేయడం ద్వారా కుటుంబంలో ఆనందాన్ని; కుటుంబాలు, సమాజం పట్ల సునిశితంగా ఆలోచించేలా చేయడం ద్వారా సామరస్యాన్ని తెస్తుంది. జాతీయ ఐక్యతా సాధనలో సమాజం ఒక దారంగా మారితే అలాంటి జాతులు ప్రపంచానికి శాంతి, సామరస్యాలు తెస్తాయి. మానవత పరిమళించి సౌభ్రాతృత్వం వికసిస్తుంది. యోగా కుటుంబం, సమాజం, దేశం, ప్రపంచం, యావత్తు మానవాళిని అనుసంధానం చేస్తుంది.
>
> – నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

అంటే ఒక శారీరక వ్యాయామం మాత్రమే కాదు; ఒకరితో మరొకరిని, ప్రపంచాన్ని, ప్రకృతిని అనుసంధానం చేయగల శక్తి. మన జీవితానికి సవాళ్లు ఆవిష్కరిస్తూ మనలోని చైతన్యాన్ని పెంచుతుంది. 2014 సెప్టెంబరు 17వ తేదీన అంతర్జాతీయ యవనికపై యోగాకు గుర్తింపు తెచ్చేందుకు నరేంద్ర మోదీ ఇచ్చిన సందేశం అత్యంత ప్రధానమైనది. అలాగే, ఏ ఒక్కరూ ఊహించని రీతిలో విరుచుకుపడిన కోవిడ్ మహమ్మారి యుగంలో

దాని ప్రాధాన్యత మరింతగా పెరిగింది. అందుకే భారతదేశం ప్రపంచానికి యోగా శక్తిని అందించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సంభాషించినప్పుడల్లా ప్రపంచ నాయకుల్లో ఏ ఒక్కరూ కోవిడ్ కాలంలో మహమ్మారిని జయించడానికి యోగా ద్వారా తాము చేపట్టిన చర్యల గురించి ప్రస్తావించని వారంటూ లేరంటే అతిశయోక్తి కాదు.

జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటింపచేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అవిశ్రాంతంగా ప్రయత్నించింది. 177 దేశాలు ఈ ఆలోచనను బలపరచడం ద్వారా 193 మంది సభ్యుల ఐక్యరాజ్య సమితి ఏకాభిప్రాయంలో ఒక కొత్త రికార్డును నెలకొల్పింది. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తన తీర్మానంలో ''యోగా ఆరోగ్యానికి, సంక్షేమానికి సమ్యక్ దృక్పథం అందిస్తుంది. యోగాచరణ జీవితంలోని అన్ని విభాగాల్లోనూ సామరస్యం తెస్తుంది; యోగాచరణ ద్వారా ప్రపంచ జనాభాకు లభించే ఆరోగ్య ప్రయోజనాలకు సంబంధించిన సమాచారం విస్తారంగా అందిస్తుంది'' అని పేర్కొంది. దీంతో భారతదేశంలో చికిత్స కన్నా నివారణే మిన్న అనే సూత్రం ఆధారంగా సంపూర్ణ ఆరోగ్య విప్లవంలో కొత్త శకావిష్కారం జరిగింది. అంతే కాదు, భారతదేశం ఐక్యరాజ్య సమితిలో యోగా ప్రతిపాదన చేసినప్పుడు అతి తక్కువ కాలంలో అత్యధికంగా ఓట్లు సాధించిన తీర్మానంగా ఒక కొత్త రికార్డు ఏర్పడింది.

**మానవతా సంస్కృతి శాశ్వత వారసత్వం**

డెహ్రాడూన్ నుంచి డబ్లిన్, షాంఘై నుంచి చికాగో; జకార్తా నుంచి జోహాన్స్ బర్గ్ వరకు కేవలం యోగా ఒక్కటే విస్తరించడం భారతీయులందరికీ గర్వకారణం. వేలాది అడుగుల ఎత్తులోని హిమాలయ పర్వత శ్రేణుల్లో అయినా, సూర్య భగవానుడు అట్టుడికింపచేసే ఎడారి ప్రాంతాల్లో అయినా జీవితంలోని ప్రతి ఘట్టంలోను, ప్రతి ఒక్కరి జీవితాన్ని యోగా సుసంపన్నం చేస్తుంది. ''విచ్ఛిన్నకర శక్తులు జడలు విప్పితే అంతా చీలికలైపోతుంది'' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెబుతారు. దేశాలు, వ్యక్తులు, సమాజాలు విడిపోతాయి. సంఘర్షణలు పెరిగితే సమాజంలో అడ్డుగోడలు ఏర్పడతాయి. మనిషి అంతర్గతంగా దు:ఖానికి గురైతే ఆ ఉద్రిక్తత, నిరాశ నుంచి బయటపడేందుకు యోగా సహాయకారిగా ఉంటుంది.

యోగా ఫలితంగా కొత్త యోగా సంస్థలు ఏర్పడ్డాయి. యోగా బోధకులు అవసరం పెరిగింది. యోగా బోధనా



“యోగా ద్వారా సమస్యల పరిష్కారం ప్రపంచ సంక్షేమం గురించి మనం మాట్లాడుకుంటున్న తరుణంలో యోగీశ్వర్ కృష్ణ కర్మయోగం గురించి మీకు మరోసారి గుర్తు చేయాలనుకుంటున్నాను. గీతలో యోగ గురించి వివరిస్తూ కృష్ణ భగవానుడు ‘యోగా : కర్మసు కౌశలం’ అన్నాడు. కార్యాచరణలో చూపించే నైపుణ్యమే యోగా అని దాని అర్థం. కార్యాచరణలో సమర్థత కూడా యోగానే. యోగా ఆచరించడం ద్వారా ఎవరైనా మరింత సమర్థవంతంగా జీవించగల సామర్థ్యం అలవరచుకుంటారని ఈ మంత్రం మనకి బోధిస్తుంది. మనం క్రమశిక్షణతో పని చేసి మన బాధ్యతలు నెరవేర్చినా అది కూడా ఒక యోగాగానే పరిగణనలోకి వస్తుంది.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

సంస్థలలో కూడా యువత కెరీర్ నమోదుకు సంసిద్ధులవుతున్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ భారతీయ యోగా బోధకులకు ప్రాధాన్యం పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా యోగా కొత్త ఉద్యోగ మార్కెట్ ను సృష్టించుకుంది. అన్నింటిలోనూ భారత ప్రజలే ప్రపంచ ప్రథమ ప్రాధాన్యంగా మారారు. ప్రపంచవ్యాప్తంగా యోగాను శాస్త్రీయంగా ప్రామాణీకరించేందుకు, ప్రక్రియను విస్తరింప చేసేందుకు భారతదేశం ప్రయత్నాలు చేస్తోంది. కొద్ది సంవత్సరాల క్రితమే యునెస్కో భారత యోగాను శాశ్వత సాంస్కృతిక

వారసత్వంగా ప్రకటించింది. ప్రపంచంలోని అన్ని సంస్థలు, పాఠశాలలు, కళాశాలల్లో యోగా శిక్షణ అమలుపరుస్తున్నారు. భవిష్యత్తు తరాలు ప్రాచీన కాలం నాటి మన శాస్త్రంలో ప్రావీణ్యం పొంది, యోగా బోధకులుగా మారేందుకు, యోగాను తమ జీవితాల్లో భాగంగా చేసుకునేందుకు వీలుగా మన దేశంలోని పలు రాష్ట్రాలు యోగా విద్యలో ప్రవేశించాయి.

**యోగా: సాఫ్ట్ పవర్ గా మారిన భారత్**

ప్రపంచవ్యాప్తంగా యోగాకు కలిగిన ప్రాచుర్యం భారతదేశాన్ని సాఫ్ట్ పవర్ గా మార్చింది. ఈ మేథో, సాంస్కృతిక శక్తి (సాఫ్ట్ పవర్) సమాజానికి చెందిన ఆకాంక్షల్లో ప్రతిబింబితమవుతోంది. ప్రభుత్వ నియంత్రణలు లేనిది గనుక ఇది ''సాఫ్ట్'' కావడమే ఆ ''సాఫ్ట్ పవర్'' విశిష్ట లక్షణం. 2014 వరకు ఇతర దేశాల ప్రజలు యోగాను ఆచరించడంలేదన్నది పెద్ద విషయం కాదు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దాన్ని అంతర్జాతీయ వేడుకగా పాటించాలని స్ఫూర్తి అందించగా ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించినప్పుడు అది ప్రపంచంలోనే అతి పెద్ద సాంస్కృతిక వేడుకగా మారిన ఏకైక రోజుగా నిలిచింది.

ప్రాధాన్యతలకు రూపం ఇవ్వడమే ఏదైనా దేశం సాఫ్ట్ పవర్ సామర్థ్యంగా నిలుస్తుంది. బలాన్ని ఉపయోగించడం కాకుండా ఒప్పించడం, సమ్మోహన శక్తి ద్వారా ఇతర దేశాల ప్రవర్తనలను ప్రభావితం చేస్తుంది. మానవత్వ క్షేమం కోసం తన సాఫ్ట్ పవర్ ను వినియోగించాలని భారతదేశం ఎప్పుడూ విశ్వసిస్తుంది. నిరంతర ప్రయత్నం, సానుకూల సమ్మోహన శక్తితో ఇతరులకు నచ్చచెప్పడం; అందుకోసం సంస్కృతి, విలువలు, అంతర్గత పరిజ్ఞానం, ఆధ్యాత్మికత, విదేశాంగ విధానం అన్నింటినీ దానికి ఉపయోగించడం కూడా సాఫ్ట్ పవర్ సామర్థ్యంలో భాగం. భాగస్వామ్యం, శ్రద్ధ భారత తత్వంలో ప్రధానం. ప్రజలు, సమాజాలు, ఇతర దేశాలను ఆకర్షించడానికి దేశ స్వభావాలన్నింటినీ వినియోగించడం సాఫ్ట్ పవర్ శక్తి. వేలాది సంవత్సరాలుగా భారతదేశం ఆరోగ్యం విషయంలో సమగ్ర వైఖరిని అనుసరిస్తోంది. మన దేశానికి ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రోత్సహించడం, నివారణలో సుదీర్ఘ చరిత్ర ఉంది. యోగా, ధ్యానం ప్రపంచ ఉద్యమాలుగా మారాయి. యోగా అనేది వ్యక్తులకే కాదు, యావత్తు మానవాళికి అవసరం.




## పెరుగుతున్న యోగా మార్కెట్

**2.6** బిలియన్ అమెరికన్ డాలర్లు. భారతదేశంలో రిటైల్ ఫిట్ నెస్ సర్వీసుల మార్కెట్.

**80** బిలియన్ అమెరికన్ డాలర్లు. భారతదేశంలో యోగా మార్కెట్ అంచనా

**154%** కోవిడ్-19 సందర్భంగా యోగా పరికరాల మార్కెట్ వృద్ధి రేటు

2021 సంవత్సరంలో ప్రపంచ యోగా టూరిజం మార్కెట్ 156.11 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరినట్టు అంచనా.

**5.8%** www.grandviewresearch.com పరిశోధన అధ్యయనం ప్రకారం 2022 నుంచి 2030 సంవత్సరాల మధ్య కాలంలో వార్షిక సమగ్ర వృద్ధిరేటు

యోగా భారతదేశంలోనే జన్మించింది. ఏ ఒక్కరైనా ఆచరించగల ఉచిత టెక్నిక్ ఇది. 2015 జూన్ 21న తొలి అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ భావన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారానే వచ్చింది. యోగా స్వభావం, ప్రయోజనాలు అంతర్జాతీయ గుర్తింపు సాధించడానికి బలంగా వ్యాపింపచేయడంలో ఆయన ఒకరు. యోగా నేడు ప్రపంచంలో భారతదేశం శక్తికి గుర్తింపుగా మారింది. ప్రజల ప్రయోజనం కోసం భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన కానుక ఇది.

అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఏర్పడిన ప్రాచుర్యం జాతి నిర్మాణ కార్యక్రమాల్లోను, ప్రతి ఒక్క ప్రాసెస్ లోను భాగస్వాములు కావాలంటే

## యోగాలో పరిశోధన

**100**

జిల్లాల్లో బహుళ కేంద్ర జాతీయ అధ్యయన పరిశోధన నిర్వహించగా మధుమేహ వ్యాధి అదుపులో యోగా సమర్థవంతంగా పని చేసినట్టు కనుగొన్నారు.

- యోగాలో పరిశోధన అధ్యయనాలు ఆరింతలు, క్లినికల్ ట్రయల్స్ సుమారు 11% పెరిగాయి. న్యూ ఢిల్లీలోని ఎయిమ్స్ కు చెందిన సెంటర్ ఫర్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్ కేంద్రం అంతర్జాతీయ జర్నల్స్ లో 20కి పైగా పరిశోధన పత్రాలు ప్రచురించింది.
- యోగా అభ్యాసం చేసిన రోగుల్లో కేన్సర్ తిరిగి వచ్చే రిస్క్ 15% మేరకు తగ్గింది.
- న్యూరాలజీ జర్నల్ ఇన్ మైగ్రేన్ లో ప్రచురించిన ఒక అధ్యయన పత్రం యోగా ప్రయోజనాల ప్రాముఖ్యాన్ని వివరించింది. యోగా సాధన ద్వారా మధుమేహం ముందస్తు అదుపు సాధ్యమేనని ఒక అధ్యయనం నిరూపించింది. అమెరికన్ డయాబెటిక్ అసోసియేషన్ దీన్ని ప్రశంసించింది.
- ఆయుష్ పరిశోధన పోర్టల్ యోగా, నాచురోపతికి సంబంధించి 1426 అధ్యన పత్రాలు ప్రచురించింది. వాటిలో 1003 పూర్తిగా వైద్య పరిశోధనకు సంబంధించినవే.

## 25 కోట్ల మంది ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం లక్ష్యం

- 2016 ఐడివైలో 85 లక్షల సివైపి-ఆధారిత ఫ్రెండ్లీ యోగా ప్రదర్శనలు జరిగాయని అంచనా. 2019 ఐడివైలో వాటి సంఖ్య 9 కోట్ల వరకు పెరిగింది.
- ఐడివై 2020లో ఈ సంఖ్య 12.06 కోట్లు కాగా ఐడివై 2022లో 23.5 కోట్లు అయింది.
- ఈ ఏడాది ఐడివైలో విస్తృత భాగస్వామ్య ప్రాతిపదికన ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం 25 కోట్లు అవుతుందని అంచనా.
- దీన్ని బట్టి జూన్ 21న సివైపి-ఆధారిత ఫ్రెండ్లీ యోగా ప్రదర్శనల్లో ప్రజల భాగస్వామ్యం ఒక్క ఇండియాలోనే 25 కోట్లు ఉంటుంది.

ఆరోగ్యవంతమైన జీవన విధానాలు ఎంత అవసరం అనేది పౌరుల్లో ప్రతి ఒక్కరూ గుర్తించేలా చేసింది. ఈ ప్రయత్నంలో నిస్సందేహంగా యోగా కీలక పాత్ర పోషిస్తుంది. ఆరోగ్య సంరక్షణ వసతులు పెరగడం వల్ల జీవనకాల సగటు పెరిగిందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. భారతదేశ వృద్ధిని కూడా అది ఉత్తేజితం చేసింది. పెరిగిన సమర్థతతో కర్మయోగ పరిణతి చెందింది. పౌరుల సగటు జీవన కాలపరిమితి ఒక సంవత్సరం పెరిగితే దేశ జిడిపి 4% పెరుగుతుంది. దేశ ఆరోగ్య స్వస్థతకు ఆరోగ్యవంతమైన జీవితం ప్రాధాన్యతకు ఇది దర్పణం పడుతుంది. ■



## యోగాలో శిక్షణ, విద్య

- యోగా ప్రచారం, ప్రయోగంలో శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయుష్ మంత్రిత్వ శాఖ మొరార్జీ దేశాయ్ యోగా ఇన్ స్టిట్యూట్, ఇతర ఇన్ స్టిట్యూట్లలో వివిధ స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది.
- ప్రస్తుతం దేశంలోని 183 విశ్వవిద్యాలయాల్లో యోగా కోర్సులు అందిస్తున్నారు. 2023 సంవత్సరంలో కూడా ఈ విశ్వవిద్యాలయాలు యోగా కోర్సులు నిర్వహిస్తున్నాయి.
- యోగా శిక్షణ, సర్టిఫికేషన్ కోసం యోగా సర్టిఫికేషన్ బోర్డు లేదా వైసిబి ప్రత్యేకంగా ఏర్పాటయింది.
- వైసిబి గణాంకాల ప్రకారం తాజా గణాంకాలు అందుబాటులో ఉన్నంతవరకు 14కి పైగా భాషల్లో 480కి పైగా పరీక్షలు నిర్వహించారు. 56కి పైగా దేశాల వారిని కూడా వీటిలో మదింపు చేశారు.
- అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రస్తుతం ప్రపంచంలో మూడు కోట్ల మందికి పైగా యోగా అభ్యాసకులు ఉన్నారు. ఈ దశాబ్ది చివరి నాటికి వారి సంఖ్య 3.50 కోట్లకు చేరుతుందని అంచనా.
- ప్రస్తుతం యోగా సర్టిఫికేషన్ బోర్డు చేపడుతున్న కార్యకలాపాల్లో యోగా వృత్తి నిపుణుల సర్టిఫికేషన్, యోగా సంస్థల వెరిఫికేషన్, యోగా వృత్తి నిపుణుల సంస్థల సర్టిఫికేషన్ ఆమోదం, ఉపాధికల్పన ప్రమాణాలకు అనుగుణంగా యోగా సంస్థల గ్రేడింగ్ ఉన్నాయి.
- వీటితో పాటుగా విదేశీ విశ్వవిద్యాలయాల్లో యోగా డిపార్ట్ మెంట్లు ప్రారంభమయ్యాయి. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రపంచవ్యాప్తంగా యోగా పాఠశాలలు, యోగా స్టూడియోల సంఖ్య గణనీయంగా పెరిగింది.
- అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ యోగాకు టాప్ 10లో 7వ స్థానం ఇచ్చింది. భారత ప్రభుత్వం పోటీ క్రీడగా యోగాకు గుర్తింపు ఇచ్చింది.



ప్రశ్న &
జవాబు

# అత్యంత సంక్లిష్టమైన సమయాల్లో కూడా యోగా ప్రయోజనకరం: సర్బానంద సోనోవాల్

***ఐడివై 2023 కింద ధ్రువ ప్రాంతాల్లోని కేంద్రాల్లో నియమించిన భారత పరిశోధకులు యోగా ఆచరించి ప్రపంచానికి యోగా అనే మరో శక్తిని ప్రపంచానికి పరిచయం చేసే ప్రయత్నం చేయనున్నారు. 25 కోట్ల మంది ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం సాధించడం 2023 ఐడివై ప్రధాన లక్ష్యం.***

**ప్రశ్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతిసారి ఏదో కొత్త విషయం జరుగుతోంది. మరి ఐడివై 2023లో కొత్తదనం ఏమిటి?**

జవాబు గతంలోని అంతర్జాతీయ యోగా దినోత్సవాల తరహాలోనే ఈసారి కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవం (ఐడివై), 2023 వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఐడివై కింద ప్రజలకు చేరువయ్యేందుకు, ఇతర దేశాలను కూడా యోగాతో అనుసంధానం చేసేందుకు పలు కొత్త పథకాలు ప్రవేశపెడుతున్నాం. సాధారణ పరిస్థితుల్లోనే కాదు, కష్టమైన సమయాల్లో కూడా శరీరం, మనస్సు సమతూకాన్ని కాపాడడంలో యోగా సమర్థవంతంగా ఉంది. జూన్ 21వ తేదీన ధ్రువ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లోని వారు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఇతర సంఘాల సహకారంతో సాధారణ యోగా ఆచరణ ద్వారా యోగా ప్రాధాన్యతను ప్రజల్లో ప్రాచుర్యంలోకి తెచ్చే ప్రయత్నం చేయనున్నారు. అలాగే జూన్ 21న ఐడివైలో భాగంగా భారత మిత్ర దేశాలకు చెందిన ప్రధాన పోర్టుల్లో యోగా ఆచరించనున్నారు.

**ప్రశ్న ఈ సారి ప్రపంచ యవనికపై ఐడివై ప్రాధాన్యత ఏ విధంగా మరింతగా పెరిగింది?**

జవాబు పలు విధాలుగా 2023 ఐడివై భారతదేశానికి మరింత ప్రధానం. ఈ ఏడాది భారతదేశం జి-20కి, షాంఘై సహకార సంఘటనలకు భారతదేశం అధ్యక్షత వహిస్తోంది. ఈ కారణంగా ఉభయ సంస్థల సభ్యులు, ప్రభుత్వాధినేతలు, ప్రముఖ ప్రతినిధులు, అనుబంధ దేశాల ప్రతినిధులు భారతదేశం సందర్శిస్తారు. ఈ సారి ఐడివై ప్రాచుర్యం మరింతగా పెంచే ధ్యేయంతో ఈ దేశాలన్నింటినీ కూడా భాగస్వాములను చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉంది. ఉభయ సంస్థల ప్రతినిధులు వివిధ సమావేశాలు, కార్యక్రమాల్లో యోగా అభ్యాసం చేస్తున్నారు. ఐదు నిముషాల యోగా, వై-బ్రేక్ యోగా వంటివి ఆచరిస్తున్నారు. నేషనల్ ఆయుష్ మిషన్ లో భాగంగా జూన్ 21న ఆరోగ్యం, వెల్ నెస్ కేంద్రాల్లో కూడా ఆయుష్ ప్రాక్టీస్ చేయనున్నారు. మే 27 నుంచి సమగ్ర శిక్షణ కార్యక్రమం ప్రారంభమయింది. ప్రతి రాష్ట్రం కనీసం ఒక సంపూర్ణ యోగా గ్రామ్ కలిగి ఉంటుంది. ఈ గ్రామాలన్నింటిలోనూ అన్ని కుటుంబాల్లోనూ యోగా ప్రవేశపెట్టడం ఈ ప్రణాళిక లక్ష్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన జామ్ నగర్ లోని ప్రపంచ సాంప్రదాయిక వైద్య కేంద్రం, భారతదేశ శాశ్వత మిషన్లలో కూడా యోగా ఆచరించనున్నారు. ఐడివై 2023 కోసం 100 రోజుల కౌంట్ డౌన్ ప్రారంభమయింది.

**ప్రశ్న ఐడివై కింద ప్రతి ఏడాది విస్తృత ప్రజా భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అవి సానుకూల ఫలితాలు అందిస్తున్నాయా, ఈ సారి లక్ష్యం ఏమిటి?**

జవాబు ఐడివైలోవిస్తృత ప్రజాభాగస్వామ్యం నిర్వహించేందుకు నేషనల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ యోగా అండ్ నాచురోపతి 2016లో ఉమ్మడి

యోగా ప్రొటోకాల్ ప్రారంభించింది. ఒక సమయంలో ఒకే అడుగు అభ్యాసం చేయడమే దీని లక్ష్యం. దాని ఫలితంగానే ఐవైడి 2016లో సివైపి ఆధారిత ఫ్రెండ్లీ యోగా ప్రదర్శనల్లో 85 లక్షల మంది పాల్గొన్నారు. ఆ ప్రచారంలో పాల్గొన్న సంఘాలు అందించిన సమాచారం ఆధారంగా ఈ గణాంకాలు రూపొందించారు. ఆ తర్వాత సంవత్సరాలు గడుస్తున్న కొద్ది ఆ సంఖ్య మరింత పెరుగుతూ వస్తోంది. ఈ గణాంకాల ఆధారంగానే 2020 సంవత్సరంలో జరిగిన ఐడివై భాగస్వాముల సంఖ్య 12.06 కోట్లకు చేరింది. 2023 సంవత్సరంలో వారి సంఖ్య 23.5 కోట్లకు చేరింది. ఈ ఏడాది ఐడివైలో ప్రత్యక్ష భాగస్వాముల సంఖ్య 25 కోట్లుండాలని అంచనా.

**ప్రశ్న అంత తక్కువ సమయంలో ప్రపంచవ్యాప్తంగా యోగా ఎలా ప్రాచుర్యం పొందింది?**

జవాబు యోగా ప్రచారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా ఎన్నో సేవలందించారని నేను చెప్పాలనుకుంటున్నాను. ప్రధాన మంత్రి ప్రయత్నాల కారణంగానే భారతదేశంలో ఆవిర్భవించిన యోగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోని ప్రతి మారుమూల ప్రాంతానికి చేరింది. ప్రధాన మంత్రి 99వ "మన్ కీ బాత్" ఎపిసోడ్ రోడ్ షో సమయంలో ఆయుష్ మంత్రిత్వ శాఖకు చెందిన ఆయుర్వేద శాస్త్రాల పరిశోధనా మండలి ఆయుర్వేద సైన్స్ రీసెర్చ్ జర్నల్ ప్రత్యేక సంచిక విడుదల చేసింది. అందులో యోగాపై "మన్ కీ బాత్" ప్రభావాన్ని మదింపు చేశారు. యోగా, ఆయుర్వేద సహా ఆయుష్ వ్యవస్థలను దేశ విదేశాల్లో ప్రాచుర్యంలోకి తేవడంలో, ప్రజల జీవితాల్లో దేశ విదేశాల్లో వచ్చిన మార్పులపై 'మన్ కీ బాత్' ప్రభావం ఎంతో ఉన్నదని పలు నిపుణుల అధ్యయనాలు నిరూపిస్తున్నాయి.

**ప్రధానమంత్రి ప్రయత్నాల ఫలితంగా యోగా భారతదేశం నుంచి వెలుపలికి వెళ్లి అంతర్జాతీయ యోగా దినోత్సవం రూపంలో ప్రపంచ దేశాల్లో ప్రతి ఒక్క మారుమూల ప్రాంతానికి చేరిందని నేను చెప్పాలనుకుంటున్నాను.**

**ప్రశ్న ప్రతి ఏడాది ఐడివైకి ఒక కొత్త ఇతివృత్తం ఎంపిక చేస్తున్నారు. దాని ప్రయోజనం ఏమిటి? ఈ ఏడాది ఇతివృత్తం ఏమిటి?**

జవాబు భారతదేశానికి ఈ ఏడాది ఎంతో ప్రత్యేకం అని నేను ఇప్పటికే చెప్పాను. భారతదేశం 2023లో జి-20కి, షాంఘై సహకార సంఘటనకు ఆతిథ్యం ఇస్తోంది. రెండు సంస్థలకు అధ్యక్షత వహిస్తోంది. ప్రస్తుతం భారతదేశానికి బలమైన అంతర్జాతీయ అస్తిత్వం ఏర్పడింది. ఐడివై 2023 కార్యక్రమానికి ఎన్నో విశిష్టమైన కోణాలున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకునే ఈ ఏడాది ఐడివై ఇతివృత్తాన్ని ఎంపిక చేయడం జరిగింది. "వసుధైవ కుటుంబకం కోసం యోగా" అన్నదే ఈ ఏడాది ఐడివై ఇతివృత్తం అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ప్రపంచం యావత్తు ఒక కుటుంబం, ఈ భావనకే నేటి ప్రపంచంలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. యోగా సాధారణ ఆరోగ్యానికి, సంక్షేమానికి మాత్రమే కాదు అని నేను స్పష్టం చేస్తున్నాను. యోగాకు పలు కోణాలున్నాయి. ప్రతి ఏడాది ఒక ఇతివృత్తంతో ప్రపంచవ్యాప్తంగా యోగాను ప్రాచుర్యంలోకి తేవడం జరిగింది. 2022 సంవత్సరంలో "మానవతకు యోగా" అనే ఇతివృత్తం నిర్ణయించాం. యావత్తు ప్రపంచాన్ని ఒక్క దారంతో ఐక్యం చేయగల సామర్థ్యం ప్రపంచం ప్రదర్శించింది. అలాగే సంక్షేమం కోసం యోగా అనేది 2021 సంవత్సరపు ఐడివై ఇతివృత్తం. నిరంతరం యోగా అభ్యాసం చేయడం మనిషిలో రోగనిరోధక శక్తి పెంచుతుందనేది కాదనలేని అంశం. ఆ రకంగా రోగానికి చికిత్సలోనే కాదు, వ్యాధి వ్యాప్తిని నిలువరించడంలో యోగా ఎంతో ఉపయోగకరంగానే ఉంది. ఈ ఏడాది ఐడివై ఇతివృత్తాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఎంపిక చేశారు.

**ప్రశ్న యోగా, ఆయుష్ భారతదేశానికి అందించే ఆర్థిక ప్రయోజనాలేమిటి? దాన్ని మదింపు చేశారా?**

జవాబు నేటి ప్రపంచ, సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలన్నింటికీ యోగాలో ఎన్నో పరిష్కారాలు దాగి ఉన్నాయి. మీరు యోగా మార్కెట్ పరిమాణాన్ని పరిశీలించినట్లయితే యోగాతో కొత్త ఉద్యోగావకాశాలు వేగంగా విస్తరించాయని మీకు అర్థం అవుతుంది. భారత్ లో రిటైల్ ఫిట్ నెస్ సేవల మార్కెట్ పరిమాణం 2.6 బిలియన్ డాలర్లని అంచనా. అలాగే యోగా పరిశ్రమ విలువ 80 బిలియన్ అమెరికన్ డాలర్ల మేరకు ఉంది. కోవిడ్-19 సమయంలో యోగా సంబంధిత పరికరాల మార్కెట్ 154% వృద్ధి సాధించిందని అంచనా. "హీల్ ఇన్ ఇండియా", "హీల్ బై ఇండియా" ప్రచారాల్లో కూడా యోగా కీలకంగా ఉంది. ఇలాంటి వాతావరణంలో వ్యక్తుల జీవితంలోనే కాదు; జాతీయ, ప్రపంచ స్థాయిల్లో మార్పు తీసుకురాగల సమర్థత యోగాకు ఉంది. భారతదేశం ఈ దిశగా కూడా అడుగులు వేస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన కృషికి ధన్యవాదాలు. ఈ ఏడాది ఐడివై కార్యక్రమాల సందర్భంగా యోగాలో మీరు కూడా పాల్గొనండి. మీ సహచరులు, బంధువులు కూడా పాల్గొనేలా ప్రోత్సహించండి. నేను నిత్యం యోగాభ్యాసం చేస్తాను, దాని ప్రయోజనాలెన్నో అని గుర్తించాను. ■



నూతన పార్లమెంటు భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతికి అంకితం చేశారు. ఇక్కడి 'క్యుఆర్' కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని పూర్తిగా చూడవచ్చు.



నూతన పార్లమెంటు భవనం

# జన-గణ-మన చిహ్నం

భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. దేశ ప్రజల ఆకాంక్షలపై చర్చించే పార్లమెంటు భవనం ఈ ప్రజాస్వామ్యానికి దేవాలయం. దేశ భవిష్యత్తు నిర్ణయించబడేది ఇక్కడే. ప్రస్తుత పార్లమెంటు భవనాన్ని ఎప్పుడో 100 ఏళ్ల కిందట నిర్మించారు. కాలానుగుణ అవసరాలనుబట్టి అనేక మరమ్మతులు, నవీకరణలు చేస్తూ వచ్చినా, పాత సౌధంలో సీట్ల సంఖ్యను పెంచలేకపోయారు. మరోవైపు మౌలిక సౌకర్యాలు, సాంకేతికతలను ఈ భవనంలో మెరుగుపరచడం ఉన్నతీకరణ అసాధ్యం. అందుకే ఈ 21వ శతాబ్దపు ఆకాంక్షాత్మక, స్వయం సమృద్ధ, నవ భారతం కోసం నూతన పార్లమెంటు భవనం అవసరం ఏర్పడింది. తదనుగుణంగా 2023 మే 28వ తేదీ ఒక చరిత్రాత్మక తేదీగా చిరస్థాయిగా నిలిచింది. వలస పాలనలో నిర్మించిన పార్లమెంటు భవనం నుంచి ఆ రోజున మన స్వయం సమృద్ధ భారతం తనదైన సరికొత్త సౌధంలోకి ప్రవేశించింది. ఆ విధంగా ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో ఉప్పొంగే చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది.

**స్వతంత్ర భారతం అమృతోత్సవాల దిశగా పయనిస్తున్న వేళ దేశ చరిత్రలో 2023 మే 28 సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఒక అద్భుతమైన, చిరస్మరణీయమైన, ఏకైక, హర్షాతిరేక క్షణంగా నిలిచింది. దేశానికి గర్వకారణమైన జాతీయ గీతంతో ఈ రోజున జాతి ఉప్పొంగుతూ ఉజ్వల భవిత దిశగా ప్రయాణించడానికి నిండైన స్ఫూర్తిగా నిలిచింది. అమృత కాలంలో నూతన పార్లమెంటు భవనం పూర్తికావడమే ఇందుకు కారణం. ఇది స్వయం సమృద్ధ భారత సమున్నత స్ఫూర్తికి సంకేతం.**

భారతీయుల గుండెల్లో నిండిన భారతీయత భావనతో నూతన పార్లమెంటు భవనానికి ప్రారంభోత్సవం చేయడం భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాల్లోని కీలక మైలురాళ్లలో ఒకటిగా నిలిచిపోతుంది. ఇందులో బానిస మనస్తత్వం నుంచి విముక్తితోపాటు భారత స్వావలంబనకు ప్రతీకగా నిలిచే మరొక అధ్యాయం కూడా ఇమిడి ఉంది. భారత 75వ స్వాతంత్ర్య వార్షికోత్సవాలతో సమాంతరంగా ఈ వేడుక నిర్వహించుకోవడం మరో విశేషం. ఆ మేరకు నూతన పార్లమెంటు భవనాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించడం అమృత మహోత్సవాలకు నిజమైన స్ఫూర్తిగా నిలిచింది. ఈ చారిత్రక ఘట్టానికి 140 కోట్ల మంది పౌరులు ప్రత్యక్ష సాక్షులయ్యారు. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇదో సరికొత్త మలుపు. ఈ సరినూతన పార్లమెంటు భవనం కొత్త-పాతల మేలు కలయికకు సజీవ ఉదాహరణ. మారే కాలంతోపాటు అవసరాలకు తగినట్లు దేశం కూడా స్వీయ పరివర్తన దిశగా చేసే ప్రయత్నమిది.

'ఒకే భారతం - శ్రేష్ఠ భారతం' స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ 64,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నూతన పార్లమెంటు భవనం రికార్డు సమయంలో నిర్మితమైంది. భారత సాంస్కృతిక వైవిధ్యం స్ఫూర్తితో త్రిభుజాకారంలో రూపుదిద్దుకోవడం ఈ అధునాతన సౌధం విశిష్టత. అంతేకాకుండా మెరుగైన స్థల నిర్వహణ కోసం భూకంప నిరోధక వ్యవస్థలు, 'జడ్, జడ్ ప్లస్' భద్రత, పర్యావరణ హిత హరిత నిర్మాణం, విద్యుత్తు వినియోగంలో 30 శాతం దాకా పొదుపు సహా, రాబోయే 150 సంవత్సరాల అవసరాలు తీర్చగల సామర్థ్యం ఈ కొత్త భవన నిర్మాణంలో అదనపు ప్రత్యేకతలు. అలాగే ఈ కొత్త భవనంలో సీట్ల సామర్థ్యం మునుపటికన్నా 150 శాతం అధికం. లోక్‌సభ మందిరంలో ఇకపై 888 మంది, రాజ్యసభ మందిరంలో 384 మంది వంతున; ఉభయసభల సంయుక్త సమావేశాల వేళ 1272 మంది చొప్పున పార్లమెంటు సభ్యులు ఈ భవనంలో సుఖాసీనులు కావచ్చు. ఎంపీల కార్యాలయాలకు కూడా డిజిటల్ సదుపాయాలు, ఆధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశ మందిరాల్లో అధిక-నాణ్యతగల ఆడియో-వీడియో వ్యవస్థలను ఏర్పాటు చేశారు.

ప్రతి బల్లకూ ఎలక్ట్రానిక్ పరికరాలను అమర్చడమేగాక నూతన పార్లమెంటు రాజ్యాంగ మందిరం, గ్రంథాలయం, కమిటీ గది, భోజన ప్రదేశం వగైరాలన్నీ సముజ్వల భారత వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆధునికీకరించబడ్డాయి.

"నూతన పార్లమెంటు కేవలం ఓ భవనం కాదు, 140 కోట్లమంది భారతీయుల ఆకాంక్షలు, కలలకు ఇది ప్రతీక. భారత దృఢ సంకల్ప విశిష్టతను ప్రపంచానికి చాటే సందేశమిది. భారత్ ముందంజ వేస్తే.. ప్రపంచం కూడా ముందడుగు వేస్తుంది. తదనుగుణంగా భారత్ సహా ప్రపంచ పురోగమనానికి నూతన పార్లమెంటు భవనం దోహదం చేస్తుంది."

నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి



## నూతన పార్లమెంటు భవనం

### కాలం నుదుటన చెరగని చరిత్ర తిలకం

అత్యాధునిక సదుపాయాలు, పరికరాలతో నిర్మితమైన నూతన పార్లమెంటు భవనాన్ని జాతికి అంకితం చేసిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ- "ప్రగతి పథంలో పయనించే ప్రతి దేశానికీ కొన్ని చిరస్మరణీయ క్షణాలు ఉండటం సహజం. ఆ మేరకు కొన్ని తేదీలు చరిత్రలో చెరగని సంతకాలుగా మిగులుతాయి... మనకు ఈ రోజు- 2023 మే 28 అటువంటి శుభ సందర్భమే. నూతన పార్లమెంటు భవనం చూసిన ప్రతి భారతీయుడికీ హృదయం గర్వంతో ఉప్పొంగుతుంది. మనదైన సుసంపన్న వారసత్వం, వాస్తుశిల్పం, కళ, నైపుణ్యం, సంస్కృతి, రాజ్యాంగ భావనలను ఈ భవనం మరింత విస్తరింపజేస్తుంది" అన్నారు.

విజయానికి తొలిమెట్టు స్వీయ సామర్థ్యంపై ఆత్మవిశ్వాసమేనని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. అలాగే "ఈ ఆత్మవిశ్వాసాన్ని నూతన పార్లమెంటు భవనం కొత్త శిఖరాలకు చేరుస్తుంది. వికసిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములయ్యే పౌరులందరికీ సరికొత్త ప్రేరణనిస్తూ ప్రతి భారతీయునిలో కర్తవ్య భావనను రగులుస్తుంది. ఈ భవనంలో ఆసీనులయ్యే ప్రజాప్రతినిధులు సరికొత్త స్ఫూర్తితో ప్రజాస్వామ్యాన్ని ముందుకు నడిపించేలా కృషి చేస్తారన్న విశ్వాసం నాకుంది. ఈ కొత్త భవనంలో మన బాధ్యతలను మనం నిజాయితీగా నిర్వహిస్తే, దేశప్రజలు కూడా మన నుంచి స్ఫూర్తి పొందుతారు" అని వివరించారు. ప్రధాని ప్రసంగంలోని ముఖ్యాంశాలివే:

- భారత్ ప్రజాస్వామ్య దేశం మాత్రమే కాదు... ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు. ఆ మేరకు నేడు ప్రపంచ ప్రజాస్వామ్యానికే మన దేశం పెద్ద పునాది. మన ప్రజాస్వామ్యం కేవలం వ్యవస్థ కాదు... ఇది మన సంస్కృతి... ఒక ఆలోచన.. ఓ సంప్రదాయం.
- నేడు భారత సంకల్ప బలం, గాఢత, చైతన్యాలను యావత్ ప్రపంచం సగౌరవంగా, ఆశతో చూస్తోంది. తదనుగుణంగా నవ భారతం కొత్త లక్ష్యాలతో సరికొత్త బాటలు వేసుకుంటోంది.
- ఒక జాతిగా మొత్తం 140 కోట్ల మంది భారతీయుల సంకల్పానికి ఈ నూతన పార్లమెంటు ప్రతీక. ఇక్కడ తీసుకునే ప్రతి నిర్ణయం రాబోయే శతాబ్దాలను సుందరీకరిస్తూ భవిష్యత్తరాలకు సాధికారతనిస్తుంది.
- ప్రణాళిక-వాస్తవికత; విధానం-విజయం; మనోస్థైర్యం-ఆచరణ సామర్థ్యం; సంకల్పం-సాకారం వగైరాల నడుమ ఈ కొత్త భవనం కీలక సంధానకర్తగా నిలుస్తుంది.
- ఆశావహ దృక్పథం నిండిన ఈ 21వ శతాబ్దపు నవ భారతం ఇవాళ బానిసత్వ భావనను వదిలించుకుంటోంది. ప్రాచీన వైభవ పునరుద్ధరణ వైపు వేగంగా దూసుకుపోతోంది. ఈ అవిరళ కృషికి నూతన పార్లమెంటు భవనమే సజీవ ఉదాహరణ.



అంటే-ఈ నూతన పార్లమెంటు భవనం 140 కోట్ల మంది పౌరుల ఆశలు, ఆకాంక్షలను కొత్త శిఖరాలకు చేరుస్తుంది. ఈ భవనంలోని అణువణువూ మన దేశ బలమైన ప్రజాస్వామ్యానికి కొత్త కోణాలను జోడించింది. ఇందులో ప్రాంతీయ కళ-నైపుణ్యం-పనితనంతో కూడిన అద్భుత సమ్మేళనం మూలమూలనా దర్శనమిస్తుంది. ఇది సువిశాల ప్రదేశంగా, సమావేశ మందిరాన్ని మించినదిగా విలసిల్లుతుంది. మన దేశ ఉన్నత ప్రజాస్వామ్య లక్ష్యాలను సాకారం చేస్తుంది. వలస పాలన కాలం నాటి పాత అమరవీరుల స్మారకం ముందుభాగాన జాతీయ యుద్ధ స్మారకం నిర్మించిన తరహాలో పాత పార్లమెంటు భవనం ముందుభాగాన ఈ ఆధునిక-స్వతంత్ర భారతావనికి అంకితమివ్వబడిన నూతన పార్లమెంటు సౌధం సమున్నతంగా నిర్మితమైంది.

నూతన పార్లమెంటు భవనంలో అనేక కొత్త అంశాలున్నాయి. ఇవన్నీ మన పార్లమెంటు సభ్యుల సామర్థ్యాన్ని పెంచడమేగాక వారి పని సంస్కృతిలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెడతాయి. ఇకపై వారి నియోజకవర్గాల నుంచి తమ ప్రతినిధిని కలవడానికి వచ్చే ప్రజలకు మరింత సౌకర్యం లభిస్తుంది. ఆ మేరకు ప్రతి ఎంపీ తన నియోజకవర్గ ప్రజలను కలుసుకునే సౌలభ్యం కల్పించబడింది. ఈ పార్లమెంటు భవనం శక్తిసామర్థ్యాలకు మూలం మన ప్రజాస్వామ్యమే. కాగా, ప్రజాస్వామ్య దేశంగా భారత్ స్థాయిని ఒకనాడు కొందరు ప్రశ్నించారు. నిరక్షరాస్యత, పేదరికం, సామాజిక వైవిధ్యం, అనుభవరాహిత్యం వగైరా కారణాల వల్ల ఈ దేశంలో ప్రజాస్వామ్య వైఫల్యం తప్పదని జోస్యం కూడా చెప్పారు. కానీ, ఈ నూతన పార్లమెంటు భవన రూపకల్పన, నిర్మాణ వేగంతో అవన్నీ అపోహలేనని తేలిపోవడమేగాక భారతదేశాన్ని ప్రాముఖ్యంగల ప్రజాస్వామ్యశక్తిగా ఈ 21వ శతాబ్దపు ప్రపంచం గుర్తించక తప్పలేదు.

# కొత్త విశిష్టతలతో సరికొత్త సౌధం

## నూతన పార్లమెంటు భవనానికి శంకుస్థాపన

వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కేంద్ర మంత్రులు, వివిధ దేశాల రాయబారులు హాజరైన కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2020 డిసెంబర్ 10న న్యూఢిల్లీలో నూతన పార్లమెంటు భవనానికి శంకుస్థాపన చేశారు.

## కొత్త భవనానికి రూపకల్పన

దేశంలోని 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలకు ప్రతిబింబంగా నూతన పార్లమెంటు భవనం ప్రస్తుత పార్లమెంటు సౌధానికి సమీపంలోనే నిర్మితమైంది. దీనికి ప్రముఖ వాస్తునిపుణుడు పద్మశ్రీ బిమల్ పటేల్ రూపకల్పన చేశారు.

## భవనం రూపురేఖలు

సముచిత స్థల వినియోగాన్ని ప్రస్ఫుటం చేస్తూ నూతన పార్లమెంటు త్రిభుజాకారంలో రూపుదిద్దుకుంది.

## ఒక బృందంగా నిర్మాణ కృషి

పని సౌలభ్యం కోసం మాత్రమేగాక కొత్త - ప్రస్తుత పార్లమెంటు భవనాలు ఒకదాని పక్కనే ఒకటి ఉన్నందున సముచిత రీతిలో ఉపయోగపడతాయి. పార్లమెంటు సజావుగా, సమర్థంగా పని చేయడానికీ ఇది దోహదం చేస్తుంది.

## ఉపాధి అవకాశాల సృష్టి

నూతన పార్లమెంటు భవన నిర్మాణంతో నిపుణ, పాక్షిక-నిపుణ, అనిపుణ కార్మికులకు ఉపాధి అవకాశాలు లభించాయి. అంతేకాకుండా, మొత్తం నిర్మాణ విలువ ప్రక్రియలో ఆర్థిక పునరుజ్జీవనానికి తోడ్పాటు లభించింది.

## భూకంప నిరోధక మౌలిక సదుపాయాలు

ఢిల్లీ నగరం ప్రస్తుతం భూకంప మండలం-4 పరిధిలో ఉంది. అయితే, భూకంప మండలం-5కు తగినట్లు కొత్త భవనం రూపొందించబడింది. కాగా, పాత భవనం భూకంప మండలం-2లో ఉంది.

### విశాలమైన సభాపక్ష గదులు

- కొత్త భవనంలో సభాపక్షాల కోసం విశాలమైన గదులు నిర్మితమయ్యాయి.
- ఉభయసభల సంయుక్త సమావేశానికి లోక్‌సభ విభాగంలో గరిష్ఠంగా 1272 సీట్లున్నాయి.
- దీని త్రిభుజాకార నిర్మాణంతో స్థలం సముచిత వినియోగానికి భరోసా ఇస్తోంది.



# భవనం అణువణువునా 'ఒకే భారతం-శ్రేష్ఠ భారతం' స్ఫూర్తి



**జాతీయ పక్షి:** నెమలి ఇతివృత్తంగా రూపొందిన లోక్‌సభ మందిరం పాత లోక్‌సభ కన్నా మూడు రెట్లు పెద్దది. ఈ కొత్త మందిరంలో 888 సీట్లుండగా పాత మందిరంలో ఉన్నవి 550 మాత్రమే.

**జాతీయ పుష్పం:** జాతీయ పుష్పం కమలం ఇతివృత్తంగా రూపొందించిన రాజ్యసభ మందిరంలో 384 సీట్లున్నాయి. కాగా, పాత రాజ్యసభలోగల సీట్లు 250 మాత్రమే.

**జాతీయ వృక్షం:** పార్లమెంట్ ఆవరణలో జాతీయ వృక్షమైన మర్రి మొక్కను నాటారు.

**త్రిభుజాకార రూపం:** నూతన పార్లమెంటు భవనం మూడంతస్తులతో త్రిభుజాకారంలో నిర్మితమైంది. ఇందులో లోక్‌సభ, రాజ్యసభ, సార్వత్రిక ప్రాంగణం ఉన్నాయి.

**సత్యమేవ జయతే:** కొత్త పార్లమెంట్ భవనం ప్రవేశద్వారంపై అశోక్ చక్రం అమర్చడంతోపాటు 'సత్యమేవ జయతే' సూక్తి రాయబడింది.

**అత్యాధునిక రాజ్యాంగ మందిరం:** రాజ్యాంగ మందిరం ప్రతీకాత్మకంగానే కాకుండా భౌతికంగానూ భారత పౌరులను మన ప్రజాస్వామ్యానికి కేంద్రకంగా ప్రదర్శిస్తుంది.

**అత్యాధునిక కార్యాలయ ప్రాంగణం:** భవనంలో సురక్షిత, సమర్థ, ఆధునిక కమ్యూనికేషన్ సాంకేతికతతో కూడిన కార్యాలయాలు ఏర్పాటు చేయబడ్డాయి.

**అత్యంత ఆధునిక దృశ్య-శ్రవణ వ్యవస్థలు:** కొత్త భవనంలో సరికొత్త దృశ్య-శ్రవణ వ్యవస్థలతో కూడిన విశాలమైన కమిటీ గదులున్నాయి. ఇది ఆచరణాత్మకంగా అధిక సామర్థ్యం రాబట్టేందుకు, అందించేందుకు వీలైన ప్రాంగణం కలిగి ఉంటుంది.

**ఇంధన-పొదుపు పార్లమెంటు:** ప్లాటినమ్-స్థాయి హరిత భవనంగా, పర్యావరణ సుస్థిరతపై భారత నిబద్ధతకు ప్రతీకగా మన నూతన పార్లమెంటు భవనం రూపొందింది.

**మెరుగైన లైబ్రరీ అనుభవం:** భద్రపరచిన సమాచార సరంజామా నుంచి సమాచార సేకరణ ద్వారా ఈ గ్రంథాలయం తన సభ్యులకు సమర్థ సేవలు అందిస్తుంది.

**భారతీయ వారసత్వ స్వరూపం:** నూతన పార్లమెంటు భవనం మన సాంస్కృతిక-ప్రాంతీయ కళలు-హస్తకళా నైపుణ్యం సహా ఆధునిక భారత చైతన్యం-వైవిధ్యాలను ప్రతిబింబిస్తుంది.

**దివ్యాంగ హితం:** కొత్త భవనం దివ్యాంగ హితంగా రూపొందించబడింది. ఎలాంటి ఇబ్బందులు, సహాయం లేకుండా వారిక్కడ సంచరించగలుగుతారు.

**విరామ మందిరం:** సార్వత్రిక ప్రాంగణానికి అనుబంధంగా ఈ విరామ మందిరం (సెంట్రల్ లాంజ్) నిర్మితమైంది. సభ్యుల మధ్య ఇష్టాగోష్ఠి సంభాషణ-సంప్రదింపులకు ఇది వేదికగా ఉంటుంది.

**కలప ఉత్పత్తుల వినియోగం:** భవన అంతర్గత-బాహ్య అలంకరణ కోసం సంప్రదాయ మూలాలు-అంశాల ప్రాతిపదికన రూపొందించిన కలప ఉత్పత్తులను విస్తృతంగా వినియోగించారు.

**నాగ్‌పూర్ నుండి కలప:** మహారాష్ట్రలోని ముంబైకి చెందిన కళాకారులు-హస్తకళా నిపుణులు ఈ కలప ఉత్పత్తులకు రూపుదిద్దారు. ఈ మేరకు ఉభయ సభల్లోనూ అశోక చక్రం సాంగ్వాన్ కలపతో తయారు చేయబడింది.

**గుజరాత్ పాలరాయి:** గుజరాత్ నుంచి తెచ్చిన తెల్లటి పాలరాతిని గచ్చుకోసం వాడగా, రాజస్థానీ శైలిలో రాతి పని చేశారు. త్రిపుర నుంచి తెచ్చిన వెదురుతో కలప గచ్చు ఏర్పాటు చేశారు. సూక్ష్మ కళారూప కలప ఉత్పత్తులు నూతన పార్లమెంటు భవనానికి అరుదైన వైభవాన్ని జోడించాయి. ఈ నిర్మాణాల్లో అన్ని ప్రాంతాలు-వర్గాల సహకారం, కృషి ఇమిడి ఉన్నాయి.

### భదోహి తివాచీ

- 'తివాచీ నగరం'గా పేరొందిన ఉత్తర్ ప్రదేశ్‌లోని భదోహి నుంచి హస్తకళా నైపుణ్యంతో అత్యంత సుందరంగా రూపుదిద్దిన తివాచీలను నూతన పార్లమెంటు భవనంలో అమర్చారు.
- సంప్రదాయ-ప్రసిద్ధి చెందిన 'ముడి-వెంబడి-ముడి' పద్ధతిలో అతిసూక్ష్మ రూపాలను తీర్చిదిద్దగల హస్తకళాకారుల వేలికొసల నైపుణ్యంతో రూపొందిన ఈ తివాచీలు నూతన పార్లమెంటు భవనానికి అదనపు సొబగులు అద్దాయి.
- భదోహి నగరానికి ప్రత్యేకమైన ఈ హస్తకళా నైపుణ్యానికి ఇకపై మరింత ప్రోత్సాహం లభిస్తుంది. తద్వారా వారికి భవిష్యత్ జీవనోపాధి అవకాశాలు పెరుగుతాయి.

## నూతన పార్లమెంటు భవనంలో నీరు, భూమి, ఆకాశానికి ప్రతీకగా ఆరు ద్వారాలు

భారతీయతను ప్రతిబింబించే ఈ కొత్త నాలుగు-అంతస్తుల పార్లమెంటు భవనానికి 6 ప్రవేశ ద్వారాలున్నాయి. ఇవి భారతీయ నాగరికతలోని స్నేహభావనకు కృతజ్ఞతా సూచకంగా ఇవి ఏర్పాటయ్యాయి. ఈ ప్రవేశ ద్వారాల వెలుపల వాటి పేర్లకు సంకేతంగా విగ్రహం కూడా ఏర్పాటు చేయబడింది.

- జలానికి అభివందనం, మకర, హంస ద్వారాలు.
- ఆకాశానికి అభివందనం, శార్దూల, గరుడ ద్వారాలు.
- భూమికి అభివందనం, అశ్వ, గజ ద్వారాలు.

## గతం నుంచి వర్తమానం దాకా భారత ప్రజాస్వామ్య పరిణామాన్వేషణ

ఈ నిర్మాణంలోని మధ్యభాగం ప్రతి భారతీయుడికీ అంకితం. ఈ భవనంలో రాజ్యాంగ మందిరం ఉంది. గతం నుంచి వర్తమానం దాకా భారత ప్రజాస్వామ్య పయనం గురించి పౌరులు ఇక్కడ తెలుసుకోవచ్చు. భారత రాజ్యాంగ డిజిటల్ ప్రతిరూపం కూడా ఇక్కడ ఏర్పాటు చేయబడింది. విశ్వం నుంచి ప్రయాణించే సూర్యకిరణాలు భవనం మధ్యలోగల త్రిభుజాకార పైకప్పు నుంచి లోపలున్న లోలకపు గడియారం పైకి ప్రసరిస్తాయి. ఈ కిరణాలలో తడిసి వటవృక్షం (మర్రి చెట్టు) పునీతం అవుతుంది. సభ్యుల మందిరం గ్రంథాలయం నుంచి భోజనాల గదివరకూ విస్తరించి ఉంటుంది. భారతదేశంలోని ప్రతి ప్రాంతం ఈ భవన నిర్మాణానికి సహకరించడం దేశ స్వావలంబనకు సంకేతం.

> ఈ 21వ శతాబ్దపు నవ భారతం బానిసత్వ భావనను వదిలించుకుంటూ సముజ్వల ప్రాచీన ప్రతిష్ఠ, వైభవాల పునరుద్ధరణ వైపు దూసుకుపోతోంది. ఈ వాస్తవికతకు నూతన పార్లమెంటు భవనమే సజీవ నిదర్శనం.
>
> – నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

## న్యాయ ప్రదానం







## సుపరిపాలన సంకల్పం








## నూతన పార్లమెంటు భవనం: మన ఉజ్వల వారసత్వంతో ఆధునికత అనుసంధానం

- ఈ కొత్త ప్రజాస్వామ్య ఆలయ రూపశిల్పి ప్రముఖ వాస్తు నిపుణులు డాక్టర్ బిమల్ పటేల్. భారత పౌర పురస్కారం పద్మశ్రీ సహా, ప్రపంచ వాస్తుశిల్ప పురస్కారం, ప్రధానమంత్రి నైపుణ్య పురస్కారం వంటివి సత్కారాలను ఆయన అందుకున్నారు. అయితే, నూతన పార్లమెంటు భవనానికి రూపుదిద్దే అవకాశం తనకు దక్కిన అత్యంత ప్రతిష్ఠాత్మక పురస్కారమని పటేల్ చెబుతారు.
- ఈ భవన నిర్మాణం రెండున్నర సంవత్సరాలకన్నా తక్కువ వ్యవధిలో పూర్తయింది. ఈ బృహత్కార్యంలో 23 లక్షలకు పైగా పని దినాల మేర దాదాపు 60 వేల మంది శ్రామికులు స్వేదం చిందించారు.
- లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రజలకు స్వాగతం పలికేందుకు భారీ ప్రేక్షకుల గ్యాలరీ నిర్మితమైంది.
- ఈ భవనం పర్యావరణ హితమైనదేగాక భూకంపాలను కూడా తట్టుకోగలదు. దీనికి 1700కు పైగా తలుపులు, కిటికీలు ఉన్నాయి.
- ఒక భవనం వరండా (కారిడార్) మూడున్నర కిలోమీటర్ల పొడవుంటుంది. ప్రగతి-వారసత్వాల అద్భుత సంగమంగా ఈ భవనాన్ని అభివర్ణించవచ్చు.
- ఒక వైపు భద్రత-సౌకర్యాల దిశగా అత్యాధునిక వ్యవస్థల ఏర్పాటు- సౌలభ్యం.. మరోవైపు భారతదేశంలోని ప్రాచీన కళా నైపుణ్యాల ఏకీకరణను ఈ భవనం ప్రతిబింబిస్తుంది.
- ఈ కొత్త భవనంలో వివిధ అంశాల రూపకల్పనతోపాటు అవసరాలకు తగినట్లు ఈ ప్రదేశానికి కొత్త రూపమివ్వడంలో దాదాపు 500 మంది శ్రమించారు.
- ఇక్కడ అమర్చిన అత్యాధునిక డిజిటల్ పరికరాలలో సభ్యుల కోసం బయోమెట్రిక్ సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. ఓటింగ్ ఫలితాలు, సభ కార్యకలాపాల ప్రసారానికి తగిన భారీ బహుళమాధ్యమ తెర కూడా అమర్చబడింది.
- స్వయంచలిత కెమెరా నియంత్రణ-నిర్వహణ కేంద్రం కూడా నిర్మించబడ్డాయి. ఈ కొత్త అత్యాధునిక పార్లమెంటు భవనం పూర్తిగా కాగితరహితం కావడం విశేషం.
- కొత్త భవన నిర్మాణంలో అన్నివైపులా భారతీయ చిహ్నాల అమర్చడం కోసం మూడు గ్యాలరీలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ మేరకు సంగీత గ్యాలరీలో భారతదేశ నృత్య-సంగీత కళా సంప్రదాయాలు; వారసత్వ గ్యాలరీలో భారతీయ నిర్మాణ వారసత్వం; కళారూపాల గ్యాలరీలో ప్రతి రాష్ట్రంలోని ప్రత్యేక హస్తకళా సంప్రదాయాలు పొందుపరచబడ్డాయి.
- ఈ కొత్త భవనం నిర్మాణం కోసం ఏ ఒక్క వృక్షాన్నీ నరికి వేయకుండా అక్కడి నుంచి పెళ్లగించి, మరోచోట తిరిగి నాటారు.
- జాతీయ వృక్షం ఇతివృత్తంగా నిర్మించిన ప్రాంగణంలో మర్రి చెట్టును నాటడంతోపాటు వివిధ ప్రాంతాల్లో పెరిగే చెట్ల రూపాలను జాలీల్లో చెక్కారు.

## భవన నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించిన ప్రధాని నరేంద్ర మోదీ

"పార్లమెంటు సభ్యుడిగా 2014లో తొలిసారి పార్లమెంటు భవనం సందర్శించే అవకాశం లభించిన క్షణం నా జీవితంలో చిరస్మరణీయం" అని ప్రధాని నరేంద్ర మోదీ చెబుతుంటారు. "ఆ సమయంలో ఈ ప్రజాస్వామ్య దేవాలయానికి శిరసు వంచి నమస్కరించాను" అని గుర్తు చేస్తుంటారు. ఈ మాటలను బట్టి ఈ ప్రజాస్వామ్య ఆలయంపై ఆయనకుగల అచంచల విశ్వాసం స్పష్టమవుతుంది. ఇలాంటి నేపథ్యంలో స్వతంత్ర భారతం ఈ ప్రజాస్వామ్య ఆలయాన్ని స్వయంగా నిర్మించుకోవడంలోని ఉత్సాహాన్ని అర్థం చేసుకోవచ్చు. నూతన పార్లమెంటు భవన రూపకల్పన నుంచి శంకుస్థాపన, నిర్మాణం, అలంకరణ, అత్యాధునిక సౌకర్యాల కల్పనదాకా ప్రతి అంశాన్నీ ప్రధాని మోదీ శ్రద్ధగా పర్యవేక్షిస్తూనే వచ్చారు. దేశ పాలన వ్యవహారాల్లో తలమునకలై కూడా కార్మికులలో ఆత్మస్థైర్యం నింపడం కోసం తరచూ నిర్మాణ ప్రదేశాన్ని ఆయన సందర్శించే వారు. అంతేకాకుండా, నూతన పార్లమెంటులో వారి గౌరవార్థం పలు కొత్త కార్యక్రమాలు ప్రారంభించారు.

ప్రధాని మోదీ 2021 సెప్టెంబరు 26న విదేశీ పర్యటన నుంచి తిరిగి రాగానే, అదేరోజు సాయంత్రం ఆకస్మికంగా పార్లమెంటు భవన నిర్మాణ స్థలానికి వెళ్లి, పనుల సత్వర పూర్తి దిశగా గంటకుపైగా సమీక్ష నిర్వహించారు.



## పాత పార్లమెంటు భవనం చరిత్ర

- వలస పాలన కాలం నుంచి భారత స్వాతంత్ర్య పోరాటం దాకా అనేక చారిత్రక మలుపులు చూసిన మన పార్లమెంటు భవనం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ శక్తికి ప్రతిబింబం.
- పాత పార్లమెంటు భవనం రూపకల్పన, శంకుస్థాపన, ప్రారంభోత్సవం వగైరాలన్నీ ఆనాటి బ్రిటిష్ పాలన అనుబంధ వాస్తుశిల్పులు, అధికారుల చేతిమీదుగానే సాగాయి.
- ప్రస్తుత భవనం స్వతంత్ర భారత తొలి పార్లమెంటుగా నిలిచి, దేశ రాజ్యాంగాన్ని ఆమోదించింది. కాబట్టి ఈ భవనానికి గల ఉజ్వల వారసత్వ పరిరక్షణ, పునరుద్ధరణ జాతీయ ప్రాధాన్యంగల అంశాలు.
- భారత ప్రజాస్వామ్య స్ఫూర్తికి చిహ్నమైన పార్లమెంట్ భవనం 'సెంట్రల్ విస్టా' నడిబొడ్డున ఉంది. బ్రిటిష్ వాస్తుశిల్పులు సర్ ఎడ్విన్ లుటియన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రస్తుత పాత పార్లమెంటు భవన రూపశిల్పులు కాగా, దీని నిర్మాణానికి ఆరేళ్లు (1921–1927) పట్టింది.
- వాస్తవానికి దీన్ని "హౌస్ ఆఫ్ పార్లమెంట్"గా వ్యవహరించే వారు. ఈ భవనంలో బ్రిటిష్ ప్రభుత్వ శాసనమండలి పని చేసేది.
- ఈ భవనంలో మరింత స్థలం అవసరం కావడంతో 1956లో పార్లమెంటు భవనానికి రెండు అంతస్తులు జోడించబడ్డాయి.
- అలాగే, 2,500 ఏళ్ల సుదీర్ఘ, సుసంపన్న భారత ప్రజాస్వామ్య వారసత్వ ప్రదర్శన లక్ష్యంగా 2006లో పార్లమెంటు మ్యూజియం జోడించబడింది.
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటు భవనం 'జాతీయ చర్చలకు ఆలయం'గా నిలిచింది. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దేశ సామాజిక-ఆర్థిక ప్రగతికి పార్లమెంటు ఉభయసభలు మూలస్తంభాలుగా నిలిచాయి.



> "ఇది దేశవాసులందరికీ చిరస్మరణీయమైన రోజు. నూతన పార్లమెంటు భవనం మనందరిలోనూ గర్వంతోపాటు ఆశలు నింపుతుంది. దివ్యమైన ఈ అద్భుత భవనం దేశ సౌభాగ్యానికి, జాతి సామర్థ్యానికి సరికొత్త ఉత్తేజాన్ని, శక్తిని ఇవ్వడంతోపాటు ప్రజలకు సాధికారత ప్రసాదించగలదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను."
>
> నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి





అదే సమయంలో శ్రామికులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను వాకబు చేశారు. నిర్మాణ పనుల్లో పాలుపంచుకున్న కార్మికులందరి ఫొటోలు, పేర్లు, స్వస్థలాలు తదితర వ్యక్తిగత సమాచారంతో డిజిటల్ మ్యూజియం రూపకల్పనకు ప్రధానమంత్రి ఆదేశించడం గమనార్హం. ఈ ప్రజాస్వామ్య ఆలయ నిర్మాణంలో వారి వంతు కృషికి గుర్తింపునివ్వడం ఈ ఆలోచన వెనుకగల ఉద్దేశ్యం. అంతేకాకుండా కార్మికుల పాత్ర-భాగస్వామ్యాన్ని వివరించే ధ్రువీకరణ పత్రం కూడా వారికి అందజేయాలని నిర్దేశించారు. అటుపైన 2023 మార్చి 30న ప్రధానమంత్రి పార్లమెంట్ భవన నిర్మాణంలో చివరి దశను సందర్శించి, ప్రతి వివరాన్నీ నిశితంగా పరిశీలించి తగు సూచనలిచ్చారు. ఆ విధంగా నిత్యం ఏదో ఒకవిధంగా శ్రామికులతో ముచ్చటిస్తూ వారిలో ఎనలేని ఉత్సాహ ప్రోత్సాహాలు నింపారు.

నూతన పార్లమెంటు భవన నిర్మాణం ఎంతో క్లిష్టమైనది. పాత భవనంలో కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా సమీపంలోనే కొత్త సౌధం నిర్మించడమంటే మాటలు కాదు. పైగా పాత భవనాన్ని మనం వారసత్వ సంపదగా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

### ప్రాచీనత-ఆధునికతల సహ-అస్తిత్వ నిదర్శనం

ప్రస్తుత పార్లమెంట్ భవనం స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా స్వతంత్ర భారత నిర్మాణంలోనూ కీలక పాత్ర పోషించింది. అలాగే స్వతంత్ర భారత తొలి ప్రభుత్వం ఇక్కడే ఏర్పడగా, తొలి చట్టసభ

ఇక్కడే సమావేశమైంది. ఈ భవనంలోనే రాజ్యాంగ రూపకల్పన, ప్రజాస్వామ్య పునరుద్ధరణ చేపట్టారు. పార్లమెంటు కేంద్ర మందిరంలో తీవ్ర మేధోమథనం అనంతరం బాబా సాహెబ్ అంబేద్కర్, ఇతర పెద్దలు రాజ్యాంగాన్ని దేశానికి బహూకరించారు. స్వతంత్ర భారతంలో ఒడిదుడుకులు, సవాళ్లు-పరిష్కారాలు, ఆశలు-ఆకాంక్షలు, విజయాలకు ప్రస్తుత పార్లమెంటు భవనం ఒక చిహ్నం. ఈ భవనంలో ఆమోదించబడిన ప్రతి చట్టం, ఆ సమయంలో చట్టసభలు చేసిన అనేక లోతైన ప్రకటనలు వంటివన్నీ మన ప్రజాస్వామ్య వారసత్వంలో అంతర్భాగమే.

అయితే, పార్లమెంటుకుగల ఉజ్వల చరిత్రను అంగీకరించడం ఎంత ముఖ్యమో, వాస్తవికతను ఆమోదించడమూ అంతే ముఖ్యం. ఈ కట్టడం దాదాపు శతాబ్దం కిందటిది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా దశాబ్దాలపాటు నిరంతర మార్పుచేర్పులతో ఉన్నతీకరించబడింది. ఈ క్రమంలో చాలా గోడలు ధ్వంసమయ్యాయి. ఒకసారి కొత్త శ్రవణ వ్యవస్థ ఏర్పాటు.. మరోసారి అగ్నిరక్షణ వ్యవస్థ, ఇంకొకసారి సమాచార సాంకేతిక వ్యవస్థ ఏర్పాటు, మరికొంత కాలం గడిచాక సీట్ల సంఖ్య పెంపు వంటి సందర్భాల్లో లోక్‌సభ గోడలు కూడా తొలగించబడ్డాయి. ఇవన్నీ జరిగిన నేపథ్యంలో నేడు ఈ పాత భవనం ఇక విశ్రాంతి కోరుతోంది. దీనికితోడు నూతన పార్లమెంటు భవన నిర్మాణంపై బలమైన ఆకాంక్ష అనేక ఏళ్లుగా నానుతోంది. అటువంటి పరిస్థితుల నడుమ 21వ శతాబ్దపు భారతదేశానికి నూతన పార్లమెంటు భవనం సమకూర్చడం మనందరి బాధ్యత. దీనికి అనుగుణంగా స్వావలంబన భారతదేశ చరిత్రలో 2023 మే 28వ తేదీ సువర్ణాక్షరాలతో రాయబడింది. ఈ మేరకు నవ భారతం నూతన పార్లమెంటు భవనం రూపురేఖలకు ప్రత్యక్ష సాక్షి కాగా, ప్రస్తుత పార్లమెంటు భవనం ఆయుష్షు పెంచుకుంటోంది. స్వాతంత్ర్యానంతర భారతానికి పాత భవనం మార్గనిర్దేశం చేయగా, కొత్త భవనం స్వయం సమృద్ధ భారతం సృష్టికి సాక్ష్యంగా నిలుస్తుంది. పాత భవనంలో దేశ అవసరాలకు తగినట్లు పని జరిగితే, కొత్త భవనంలో 21వ శతాబ్దపు భారతదేశపు ఆకాంక్షలు నెరవేరగలవు. నేడు జాతీయ గుర్తింపును చాటేవిధంగా ఇండియా గేట్‌కు ముందు భారత జాతీయ యుద్ధ స్మారకం ఏర్పాటైంది. అలాగే నూతన పార్లమెంటు భవనం కూడా తనదైన గుర్తింపును చాటుకోగలదు. దేశ 75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని పురస్కరించుకుని స్వతంత్ర భారతంలో నిర్మించిన కొత్త భవనాన్ని చూసి దేశ ప్రజలే కాకుండా భవిష్యత్తరాలు కూడా గర్విస్తాయి.

## భారత్... ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లు

ప్రపంచంలో ఏ మూలనైనా ప్రజాస్వామ్యంపై చర్చ సందర్భంలో ఎన్నికలు, సంబంధిత ప్రక్రియ, ప్రజాప్రతినిధుల ఎన్నిక, వీటన్నిటి కూర్పు, పరిపాలన, యంత్రాంగం వగైరాలనే ప్రజాస్వామ్యానికి ప్రధాన లక్షణాలుగా అధిక శాతం పరిగణిస్తుంటారు. ఆ మేరకు వీటన్నిటితో

### నూతన పార్లమెంటు భవనం పైకప్పుపై అశోక స్తంభం

- నూతన పార్లమెంటు భవనం పైకప్పుపై జాతీయ చిహ్నమైన అశోక స్తంభాన్ని 2022 జూలై 11న ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంలోనూ భవన నిర్మాణ కార్మికులతో ముచ్చటించారు.
- కాంస్యంతో రూపొందించబడిన జాతీయ చిహ్నం బరువు 9500 కిలోలు.
- దీని ఎత్తు 6.5 మీటర్లు.
- ఈ చిహ్నం నిలిపేందుకు ఉక్కుతో 6500 కిలోల బరువైన పీఠం నిర్మించారు.
- నూతన పార్లమెంటు భవనం సెంట్రల్ హాల్ పై ఈ చిహ్నం నిర్మితమైంది.
- కొత్త భవనం పైకప్పు మీద జాతీయ చిహ్నం ఏర్పాటు ప్రక్రియ బంకమన్నుతో మూస నుంచి ప్రారంభమై కంప్యూటర్ గ్రాఫిక్స్; కాంస్యపు మూస తయారీ; తుది మెరుగులు దిద్దడందాకా ఎనిమిది దశలలో సాగింది.



## నూతన పార్లమెంటులో న్యాయం, పారదర్శకతల ప్రతీక 'సెంగోల్' ప్రతిష్ఠాపన

భారతదేశానికి అధికార బదిలీ విధానంపై అప్పట్లో బ్రిటిష్ పాలకులు చర్చించారు. అయితే, భారత సంప్రదాయాల గురించి తెలియని లార్డ్ మౌంట్ బాటన్ ఈ విషయంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను సంప్రదించారు. దీనిపై అయోమయంలో పడిన నెహ్రూ కొంత సమయం కోరి, ఆ తర్వాత (రాజాజీగా ప్రసిద్ధులైన) సి.రాజగోపాలాచారితో చర్చించారు. ఆయనకు అనేక ఐతిహాసిక అంశాల అధ్యయన అనుభవం ఉన్నందున 'అధికార బదిలీ విధానం'గా 'సెంగోల్' (రాజదండం) మార్పిడి ప్రక్రియను సూచించారు. ఇది 8వ శతాబ్దం నాటి చోళుల పరిపాలన కాలంలో అనుసరించిన విధానం. ఈ విధానంలో అధికార బదిలీ జరిగింది. కానీ, నేటికీ మన దేశంలో చాలా మందికి దీని గురించి తెలియదనే చెప్పాలి.

ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'సెంగోల్' గురించి, దాని ప్రాధాన్యం గురించి తెలిశాక మరింత లోతుగా పరిశీలించారని దేశీయ వ్యవహారాల శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. ఆ తర్వాత దాని సమాచారమంతా కూలంకషంగా తెలుసుకుని, 'సెంగోల్'ను దేశం ముందుంచాలని నిర్ణయించారు. ఈ రాజదండం ప్రతిష్ఠాపనకు పార్లమెంటు భవనాన్ని మించిన అనువైన పవిత్ర ప్రదేశం మరొకటి లేదని నిర్ధారణకు వచ్చారు. తదనుగుణంగా నూతన పార్లమెంటు భవనాన్ని జాతికి అంకితం చేసిన రోజున తమిళనాడులోని ఆధీనం (మఠం) నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'సెంగోల్'ను స్వీకరించి లోక్ సభాపతి ఆసనం వద్ద ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆధీనం మఠంలోని సాధువుల నుంచి ఆశీర్వాదం పొందిన అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ– "సెంగోల్‌కు తగిన గుర్తింపు, గౌరవం లభించాయి. ఇది కర్తవ్య పథంలో నడిచేలా మనకు మార్గనిర్దేశం చేస్తుంది. ఈ మేరకు ప్రజాస్వామ్య ఆలయంలో తనదైన స్థానంలో ప్రతిష్ఠించబడింది" అని వ్యాఖ్యానించారు.

- నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా న్యాయం, పారదర్శకత స్ఫూర్తికి ప్రతీక అయిన పవిత్ర 'సెంగోల్'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2023 మే 28న లోక్‌సభలో ప్రతిష్ఠించారు.
- ఈ మేరకు అధికార బదిలీకి నిదర్శనమైన 'సెంగోల్' (రాజ దండం) వేద మంత్రోచ్చారణ నడుమ లోక్ సభాపతి ఆసనం పక్కన అమర్చబడింది.
- అప్పట్లో 1947 ఆగస్టు 14 రాత్రి అధికార బదిలీని ప్రతిబింబిస్తూ తమిళనాడులోని తిరువడుతురై ఆధీనం (మఠం) నుంచి ప్రత్యేకంగా రప్పించిన అర్చకుల చేతుల మీదుగా ప్రభుత్వం తరఫున పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ 'సెంగోల్'ను స్వీకరించారు.
- 'సెంగోల్' అనే పదం తమిళ పదం 'సెమ్మై' నుంచి పుట్టింది. దీని అర్థం 'ధర్మం'. 'న్యాయ' ప్రదానానికి సాక్షిగా నిశిత దృష్టితో పరిశీలిస్తున్నట్లు నందీశ్వరుని బొమ్మ, దాని పిడి మీద హస్తకళా నైపుణ్యంతో రూపొందించబడింది.
- 'సెంగోల్' అందుకున్న వ్యక్తి న్యాయంగా, పారదర్శకతతో పాలించాలనే 'ప్రతిజ్ఞ'కు (తమిళంలో 'ఆనై') కట్టుబడి ఉంటాడు.
- సముజ్వల చోళ సామ్రాజ్యంలో 'సెంగోల్'ను కర్తవ్య, సేవా పథంతోపాటు దేశ ప్రగతి పథానికి చిహ్నంగా పరిగణించేవారు.
- ఈ పవిత్ర వేడుకకు 'సెంగోల్' తయారీతో ముడిపడిన 96 ఏళ్ల వుమ్మిడి బంగారు చెట్టి కూడా హాజరయ్యారు.
- అంతకుముందు దేశీయాంగ, సహకార శాఖల మంత్రి అమిత్ షా మే 24న జాతీయ మీడియా కేంద్రంలో 'సెంగోల్' సంబంధిత వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.



లోక్‌సభకు ఎన్నికై తొలిసారి పార్లమెంటుకు వచ్చినపుడు కూడా లోపలికి వెళ్లేముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శిరసాభివందనం చేశారు.



శక్తికి, న్యాయానికి ప్రతిరూపమైన 'సెంగోల్'కు ప్రధాని మోదీ సాష్టాంగ ప్రణామం!

# నూతన పార్లమెంటు భవనం ఓ అవసరం

- పార్లమెంట్ భవన నిర్మాణం 1921లో ప్రారంభం కాగా, 1927 నుంచి వినియోగంలోకి వచ్చింది. ఇది దాదాపు 100 సంవత్సరాల నాటి గ్రేడ్-I వారసత్వ భవనం.
- కాలానుగుణంగా పార్లమెంటరీ విధులు, ఉభయ సభల పరిధిలో పని చేసేవారితోపాటు, సందర్శకుల సంఖ్య అనేక రెట్లు పెరిగింది. అలాగే పార్లమెంటు భవనం వాస్తవ రూపకల్పన సంబంధిత రికార్డు లేదా పత్రాలేవీ లేవు. అందువల్ల తాత్కాలిక నవీకరణ, మార్పులు చేయబడ్డాయి.
- ఉదాహరణకు - 1956లో భవనం వెలుపలి వృత్తాకార భాగాన రెండు కొత్త అంతస్తుల నిర్మాణంతో సెంట్రల్ హాల్ గోపురం కనిపించని పరిస్థితి ఏర్పడింది. అలాగే భవనం వాస్తవ ముఖచిత్రం కూడా మారిపోయింది.
- దీనికి అదనంగా జాలీలతో కూడిన కిటికీలు ఏర్పాటు చేయడంతో పార్లమెంటు ఉభయ సభల మందిరాల్లో సహజ కాంతి ప్రసారం తగ్గిపోయింది.
- ఈ భవనం అధిక పని ఒత్తిడి, అధిక వినియోగానికి సంకేతంగా మారింది. స్థలం, సౌకర్యాలు సాంకేతికతలకు సంబంధించి ఆధునిక అవసరాలను తీర్చలేని పరిస్థితి ఏర్పడింది.
- ఎంపీలకు సీట్లు పరిమితం చేయబడటమేగాక సంపూర్ణ ప్రజాస్వామ్యంలో ఉభయ సభలకు తగిన రీతిలో ప్రస్తుత భవనం రూపొందించబడలేదు.
- దేశంలో 1971 జనాభా లెక్కల ఆధారంగా చేపట్టిన నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణ ప్రాతిపదికన లోక్‌సభ స్థానాల సంఖ్య మారలేదు (545 వద్దనే ఆగిపోయింది).
- పర్యవసానంగా ప్రతి ఎంపీ నేడు సగటున 25 లక్షల మంది పౌరులకు ప్రాతినిధ్యం వహించాల్సి వస్తోంది. ఇది స్వాతంత్ర్య సమయంలో (సుమారు 5 లక్షలు) కాగా, ప్రపంచవ్యాప్తంగా ఇతర ప్రజాస్వామ్య దేశాలతో పోలిస్తే చాలా అధికం. మరోవైపు దేశ జనాభా పెరిగేకొద్దీ ఈ సంఖ్యకూడా పెరుగుతూనే ఉంటుంది.
- ఆసనాల ఏర్పాటు ఇరుకుగానే కాకుండా గజిబిజిగా మారింది. రెండో వరుసకు మించి డెస్కులు లేవు. సెంట్రల్ హాల్‌లో 440 మంది మాత్రమే కూర్చునే అవకాశం ఉంది.
- ఉభయసభల సంయుక్త సమావేశం నిర్వహిస్తే పరిమిత సీట్లతో సమస్య మరింత జటిలం అవుతోంది. స్థల పరిమితి ఆటంకం కావడంతో అది భద్రతకూ ముప్పుగా మారింది.
- ఇరుకైన మౌలిక సదుపాయాలు, నీటి సరఫరా లైన్లు, మురుగు కాలువలు, ఎయిర్ కండిషనింగ్, అగ్నిమాపక సదుపాయం, సీసీటీవీ, దృశ్య-శ్రవణ వ్యవస్థల వంటి సేవలు అందించే ఏర్పాట్లు వాస్తవ ప్రణాళిక ప్రకారం చేయనందువల్ల తేమగా మారడంతోపాటు మొత్తంగా భవన సౌందర్యమే పాడైంది.
- ప్రస్తుత అగ్నిమాపక నిబంధనల ప్రకారం భవనం రూపకల్పన చేయని కారణంగా అగ్ని నుంచి భద్రత ప్రధాన సమస్యగా మారింది. అనేక కొత్త విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుతో అగ్ని ప్రమాదం ముప్పు పెరిగింది. పార్లమెంటు భవనంలో సమాచార ఆదానప్రదాన మౌలిక సదుపాయాలు, సాంకేతికతలు చాలా పాతవి. వీటన్నిటినీ భారీగా మెరుగుపరచడం అవసరం.
- ఈ భవన నిర్మాణం భద్రతపై ఆందోళన కలిగించేదిగా ఉంది. ప్రస్తుత పార్లమెంట్ భవనం ఢిల్లీ భూకంప మండలం-IIలో ఉన్నపుడు నిర్మితమైనది కాగా, ఇప్పుడు భూకంప మండలం- IV పరిధిలోకి వచ్చింది.
- ఉద్యోగులకు తగినంత పని ప్రదేశం లేదు. దీంతో అంతర్గత సేవా కారిడార్లు కార్యాలయాలుగా మార్చబడ్డాయి. ఫలితంగా స్థల నాణ్యత క్షీణించడంతోపాటు ఇరుకుగా మారింది.
- స్థలం కోసం నానాటికీ పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ప్రస్తుత పని ప్రదేశంలోనే ఉప-విభాగాలు సృష్టించిన కారణంగా కార్యాలయం రద్దీగా మారింది.
- లోక్‌సభ స్పీకర్లు మీరా కుమార్ 2012 జూలై 13న; సుమిత్రా మహాజన్ 2015 డిసెంబర్ 9న; ఓం బిర్లా 2019 ఆగస్టు 2న ప్రభుత్వానికి రాసిన లేఖలలో నూతన పార్లమెంటు భవనం నిర్మించాల్సిందిగా కోరారు.



## నిర్మాణ కార్మికుల పాత్రపై ప్రత్యేక గ్యాలరీ

నూతన పార్లమెంటు భవన నిర్మాణంలో పాలుపంచుకున్న కార్మికుల కృషికి గుర్తింపుగా పార్లమెంటు చరిత్రలోనే తొలిసారి ఒక డిజిటల్ గ్యాలరీ ఏర్పాటు చేయబడింది. రాజ్యాంగంతోపాటు ఈ కార్మికుల శ్రమ కూడా ప్రజాస్వామ్యానికి పునాది అనే వాస్తవాన్ని ఈ గ్యాలరీ భవిష్యత్తు తరాలకు గుర్తు చేస్తుంది. తద్వారా లభించే ఉత్తేజం కఠోర పరిశ్రమతో విజయ సాధనకు బాటలు వేస్తుంది.

## కార్మిక భాగస్వామ్య ధ్రువీకరణ

భవన నిర్మాణంలో భాగస్వాములైన కార్మికుల పాత్రను గుర్తుకు తెచ్చేవిధంగా డిజిటల్ ప్రదర్శనశాలను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి 2021 సెప్టెంబరు 26న ఆదేశించారు. ఇందులో వారి ఫొటోలు, పేర్లు, స్వస్థలాలు, వ్యక్తిగత సమాచారం అంతర్భాగంగా ఉండాలని కూడా ఆయన సూచించారు. ప్రజాస్వామ్య సౌధం నిర్మాణంలో వారి పాత్రకు ప్రాధాన్యం ఇవ్వడమే దీని లక్ష్యం. అదేవిధంగా వారి పాత్రను వివరిస్తూ ప్రతి ఒక్కరికీ ధ్రువీకరణ పత్రాలు కూడా ఇవ్వాలని కూడా నిర్ణయించారు.



కూడిన వ్యవస్థనే ప్రజాస్వామ్యంగా అభివర్ణిస్తారు. అయితే, భారతదేశంలో మాత్రం ప్రజాస్వామ్యం ఒక ధార్మిక నిర్దేశం. ఒక జీవన విలువ-విధానం మాత్రమేగాక జాతి జీవనానికి పవిత్రాత్మ. భారత ప్రజాస్వామ్యం శతాబ్దాలుగా పరిణామం చెందుతూ వచ్చిన వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో జీవనం భారతదేశానికి తారకమంత్రం; ఇది వ్యవస్థకు మూలం మాత్రమే కాదు.. విధానం కూడా. విధానాలు, ప్రక్రియలు ఎప్పటికప్పుడు మారుతూ వచ్చినా పవిత్రాత్మ ప్రజాస్వామ్యంగా కొనసాగుతూనే ఉంది. మన ప్రజాస్వామ్య చరిత్ర కీర్తిని మనం విశ్వసనీయంగా వేనోళ్ల వినుతించినపుడు భారతదేశం ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లని సుస్పష్టమవుతుంది. భారత ప్రజాస్వామ్య శక్తి దేశ ప్రగతిని పునరుజ్జీవింపజేస్తూ పౌరులలో కొత్త ఆశలు నింపుతోంది. ప్రపంచంలోని అనేక ఇతర దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియల పరంగా పరిస్థితుల్లో మార్పులు సృష్టించబడుతుంటాయి. ఇందుకు భిన్నంగా భారతదేశంలో ప్రజాస్వామ్యం నిత్యనూతనంగా వర్ధిల్లుతూంటుంది. అనేక ప్రజాస్వామ్య దేశాల్లో ఇటీవలి కాలంలో ఓటింగ్ శాతం క్రమంగా తగ్గుతుంటే, భారత్‌లో మాత్రం ప్రతి ఎన్నికలోనూ ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుతోంది. ఇందులో మహిళలు, యువత శాతం అధికంగా ఉండటం విశేషం. సుపరిపాలన సహా వ్యత్యాసాలు, వైరుధ్యాల పరిష్కారానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం సదా కీలక మార్గం. విభిన్న ఆలోచనలు, దృక్పథాలన్నీ ఇక్కడ ఆరోగ్యకర ప్రజాస్వామ్యానికి దోహదం చేస్తాయి. వ్యత్యాసాలు అభిప్రాయ భేదాలుగా మారకుండా చూసుకోవడం లక్ష్యంగా భారత ప్రజాస్వామ్యం పురోగమిస్తోంది.

### ప్రతి నిర్ణయంలోనూ 'దేశమే ప్రథమం' స్ఫూర్తి

గురు నానక్ దేవ్ కూడా ఇలా అన్నారు- जब लगु दुनिआ रहीए नानक। कि छु सुनिए, कि छु कहि ए।। అంటే- "ప్రపంచం ఉన్నంత వరకూ సంభాషణ కొనసాగాలి. ఏదైనా చెప్పడం, ఏదైనా వినడం అన్నదే సంభాషణ-సంప్రదింపుల సారం" అని అర్థం. ప్రజాస్వామ్యానికి కూడా పవిత్రాత్మ ఇదే. విధానాలు, రాజకీయ సిద్ధాంతాల్లో తేడాలు ఉండవచ్చు. కానీ, మనందరి దృష్టి ప్రజా సేవ పైనే కేంద్రీకృతమైంది కాబట్టి అంతిమ లక్ష్యంలో మాత్రం ఆ తేడాలు కనిపించరాదు. చర్చ పార్లమెంటు లోపల లేదా వెలుపల జరిగినా దేశ సేవా సంకల్పం, జాతీయ ప్రయోజనాలపట్ల నిబద్ధత అన్ని సందర్భాల్లోనూ ప్రతిబింబించాలి. ఇవాళ నూతన పార్లమెంటు భవనం సాకారమైన నేపథ్యంలో ప్రజాస్వామ్యానికి సంబంధించి ఆశావాదాన్ని కొనసాగించడం మన బాధ్యతనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. పార్లమెంటు మనుగడకు పునాది ఇదేనని గ్రహించాలి. పార్లమెంటుకు ఎన్నికయ్యే ప్రతి ప్రజా ప్రతినిధి అటు ప్రజలకు, ఇటు రాజ్యాంగానికి కూడా జవాబుదారీగా ఉండాలి. అదేవిధంగా ప్రతి నిర్ణయంలో 'దేశమే ప్రథమం' స్ఫూర్తిని దృష్టిలో పెట్టుకోవాలి. ఆ మేరకు జాతీయ ప్రయోజనాలకే సదా పెద్దపీట

## సంప్రదాయ కళాకృతులు, సముద్ర మథనం చిత్రణ

నూతన పార్లమెంటు భవనం అలంకరణలో వెయ్యి మందికి పైగా హస్త కళాకారులు పాలుపంచుకున్నారు. ఈ మేరకు సంప్రదాయ కళ పరిరక్షణ, ప్రదర్శనకు ఇక్కడ ప్రాధాన్యం ఇవ్వబడింది. భవనంలోని మూడు ప్రదర్శనశాలలకు దారితీసే చోట ప్రతి గోడ పైనా మధురకు చెందిన సాంఝీ, మధుబని కళారూపాలు సహా, వివిధ ప్రాంతాల జానపద కళాకృతులు చెక్కబడ్డాయి. అఖండ భారతం, అశోక చక్రం, గొప్ప రుషులు/సాధువుల చిత్రాలను సముచిత ప్రదేశాల్లో చిత్రించారు. పార్లమెంటు వరండాలో ఒకచోట చాణక్యుని చిత్రం చెక్కగా- సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, డాక్టర్ భీమ్‌రావ్ అంబేడ్కర్ చిత్రాలను వర్తులాకృతిలో రూపొందించారు.

జాతికి అంకితం చేయబడిన అమృతకాల నూతన పార్లమెంటు భవనంలో సముద్ర మథనం చిత్రాన్ని కూడా చూడవచ్చు.

"సముద్ర మథనంతో ఈ దేశం కొత్త శిఖరాలను అందుకుంటుంది" అని ప్రధానమంత్రి కార్యాలయం ట్వీట్ చేసింది. అలాగే పవిత్ర, విశాల పార్లమెంటు భవనం వీడియోను ప్రధానమంత్రి ప్రజలతో పంచుకున్నారు. దీంతోపాటు #MyParliamentMyPride పేరిట ప్రజలు దీనిపై తమ గళం వినిపించాలని సూచించారు. ఈ మేరకు కొత్త భవనం పవిత్రతను కొనియాడుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సహా ప్రముఖ చలనచిత్ర నటులు రజనీకాంత్, అనుపమ్ ఖేర్, అక్షయ్ కుమార్, షారుక్ ఖాన్, కబీర్ బేడీ తమ అభిప్రాయాలను స్వగళంతో నమోదు చేశారు.








నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేక స్మారక తపాలా బిళ్లను, రూ.75 ప్రత్యేక నాణాన్ని ఆవిష్కరించిన దృశ్యం

వేయాలి. జాతీయ సంకల్పాల సాధనకు ముక్తకంఠంతో ఏకాభిప్రాయం వినిపించాలి.

### 'ప్రజాస్వామ్య ఆలయం'

మన దేశంలో దేవాలయం నిర్మించేటపుడు ప్రాథమికంగా ఇటుకలు, రాళ్లతో పునాది వేస్తారు. కాగా, ఈ భవనం హస్తకళా నిపుణులు, కళాకారుల కృషితో పూర్తిచేయబడింది. అయితే, ఆలయ నిర్మాణం పూర్తయ్యాక, ప్రతిష్ఠాపన నిర్వహించిన తర్వాతనే అది దేవాలయంగా పరిగణించబడుతుంది. ఈ ప్రతిష్ఠాపన క్రతువు పూర్తయ్యేదాకా అది కేవలం భవనం మాత్రమే. అదేవిధంగా నూతన పార్లమెంటు భవనం కూడా ప్రతిష్ఠాపన ముగిసేదాకా సౌధంగానే ఉంటుంది తప్ప ఇక్కడ ఏ విగ్రహాన్నీ ప్రతిష్ఠించరు. ఈ ప్రజాస్వామ్య దేవాలయంలో ముడుపులు కట్టడం ఉండదు. ఈ ఆలయంలో ప్రతిష్ఠించబడేది ప్రజలెన్నుకున్న ప్రజాప్రతినిధులే. వారి అంకితభావం, కర్తవ్య నిబద్ధతలే ఈ ఆలయానికి దీర్ఘాయువును, ప్రతిష్ఠను ఆర్జించిపెడతాయి.

ఆ ప్రజా ప్రతినిధుల చర్యలు, ఆలోచనలు, వైఖరులు ఈ ప్రజాస్వామ్య ఆలయానికి జవజీవాలు పోస్తాయి. భారతదేశ ఐక్యత, సమగ్రత దిశగా వారి కృషి ఆలయానికి శక్తిని, ప్రతిష్ఠను ఆపాదిస్తాయి. ప్రతి ప్రజాప్రతినిధి తన పూర్తి జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, తెలివితేటలను, విద్యను, అనుభవాన్ని ఈ నూతన పార్లమెంటు భవనంలో ప్రదర్శిస్తూ తమను తాము అభిషిక్తులను చేసుకున్నపుడు ఈ నూతన పార్లమెంటు భవనం పవిత్రం కాగలదు. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి మోదీ- "మనం ఇవాళ ఒక సంకల్పం తీసుకుని, దేశ ప్రయోజనానికి అగ్రాసనం వేస్తూ శ్రమిస్తే దేశ వర్తమానమేగాక భవిష్యత్తు కూడా ఉజ్వలం అవుతుంది. స్వయం సమృద్ధ, సుసంపన్న భారతం రూపకల్పన కృషి ఇక్కడితో ఆగదు.. ఏ ఒక్కరూ దీన్ని ఆపలేరు కూడా" అని స్పష్టం చేశారు. నూతన పార్లమెంటు భవనానికి శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం దాకా దేశం ఆలోచనలు, వ్యవహార శైలి బానిస మనస్తత్వాన్ని వదిలించుకునే దిశగానే సాగాయన్నది సుస్పష్టం. ఈ విధంగా విముక్తం కావడమన్నది వికసిత భారత నిర్మాణ లక్ష్యంవైపు మనను నడిపిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వమనే ఈ చారిత్రక ఘట్టానికి 140 కోట్ల జనాభాగల నవ భారతం సాక్షిగా మారింది. ఇటువంటి పరిస్థితుల నడుమ మాతృభూమి పట్ల తమ భావనకు సదా ప్రాధాన్యం ఉండేలా చూసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. భారతదేశ ప్రగతి, వృద్ధి కేవలం ఆరాధన భావనతోనే సాధ్యమవుతాయి. స్వతంత్ర భారతం ఇవాళ సొంత పార్లమెంటు భవనం సమకూర్చుకుంది. తద్వారా ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేస్తూ, దేశాన్ని ముందుకు నడిపించడంలో ఓ కొత్త ఆదర్శాన్ని ఆవిష్కరించింది.



కేంద్ర మంత్రిమండలి నిర్ణయాలు

# అన్నదాతకు ప్రాధాన్యం

'సహకారంతో స్వావలంబన' ఆదర్శాన్ని సాకారం చేసుకునేందుకు సహకార సంఘాలను విజయవంతమైన, శక్తిమంతమైన సంస్థలుగా మార్చే దిశగా వాటి శక్తిసామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రపంచంలోనే అతిపెద్ద సహకార ధాన్యం నిల్వ పథకం అమలు కోసం అంతర-మంత్రివర్గ సంఘం ఏర్పాటు-అధికారాల కల్పనకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అదే సమయంలో రైతు ప్రయోజనాల దృష్ట్యా ఎరువుల గరిష్ఠ చిల్లర ధరల పెంపును నిరోధిస్తూ నిర్ణయాలు ప్రకటించింది. వీటితోపాటు పట్టణ భారతం సుస్థిరతకు ప్రాధాన్యంతో ప్రభుత్వం 'సిటీస్ 2.0'కు ఆమోద ముద్ర వేసింది.

**నిర్ణయం: "సహకార రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ధాన్యాల నిల్వ పథకం" అమలు కోసం అంతర-మంత్రివర్గ సంఘం (ఐఎంసి) ఏర్పాటు-అధికారాల కల్పనకు ఆమోదం.**

ప్రభావం: ఈ నిర్ణయం మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) స్థాయిలో నిల్వ గిడ్డంగులు, నిర్దిష్ట అద్దె కేంద్రాలు, తయారీ పరిశ్రమలు తదితర వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన సౌలభ్యం కల్పించబడుతుంది. ఇందుకు తగినట్లుగా వ్యవసాయ-రైతు సంక్షేమ శాఖ, ఆహార తయారీ పరిశ్రమలు- వినియోగదారు వ్యవహారాలు-ఆహార/ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖల పరిధిలోని వివిధ పథకాల మార్గదర్శకాలు, అమలు విధానాలు సవరణ చేపడతారు. తద్వారా నిల్వ సామర్థ్యం పెంపు, 'పిఎసిఎస్'ల స్థాయిలో మౌలిక సదుపాయాల ఆధునికీకరణతో ఆహార ధాన్యాల వృథా తగ్గి. దేశ ఆహార భద్రత మెరుగవుతుంది. రైతులు పండించిన పంటలకు అధిక ధర లభిస్తుంది. దేశంలో దాదాపు 1,00,000 'పిఎసిఎస్'లు ఉండగా, వీటిలో 13 కోట్ల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు.

**నిర్ణయం: సమీకృత పట్టణ నిర్వహణ కార్యక్రమం 'సిటీ ఇన్వెస్ట్‌మెంట్స్ టు ఇన్నోవేట్, ఇంటిగ్రేట్ అండ్ సస్టైన్ (సిటీస్ 2.0)కు ఆమోదం**

ప్రభావం: పోటీ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసిన 18 అత్యాధునిక నగరాల్లో పర్యావరణ హిత ప్రాజెక్టుల అభివృద్ధికి ఆర్థిక-సాంకేతిక సహాయం ఇవ్వబడుతుంది. వాతావరణ ప్రతిరోధక-ఉపశమన ప్రాజెక్టులు రూపొందించబడతాయి. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో వాతావరణ మార్పుల ఉపశమన కల్పనకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

**నిర్ణయం: ఖరీఫ్ 2023-24 సీజన్‌కు యూరియాపై రూ.70,000 కోట్లు; డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డిఎపి)పై రూ. 38,000 కోట్లు వంతున- మొత్తం మీద రూ.1.08 లక్ష కోట్ల రాయితీ ఇచ్చేందుకు ఆమోదం.**

ప్రభావం: ఈ నిర్ణయంతో ఖరీఫ్ సీజన్‌లో రైతులందరికీ రాయితీ సహా, సరసమైన ధరకు ఎరువుల లభ్యతకు భరోసా లభిస్తుంది. 'డిఎపి', ఇతర పొటాషియం (పి అండ్ కె) ఎరువులు అందుబాటులో ఉండటం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. దీంతోపాటు 'పి అండ్ కె' ఎరువుల రాయితీలు కూడా హేతుబద్ధం అవుతాయి. తద్వారా ఎరువుల గరిష్ఠ చిల్లర ధరలో ఎలాంటి మార్పు ఉండదు.

**నిర్ణయం: ల్యాప్‌టాప్‌లు, సర్వర్లు, ఆల్-ఇన్-వన్ పీసీలు, టాబ్లెట్లు, అల్ట్రా-స్మాల్ ఫామ్ ఫ్యాక్టర్ పరికరాలు తదితర సమాచార సాంకేతిక హార్డ్ వేర్ కోసం 'పిఎల్ఐ పథకం 2.0'కు ఆమోదం**

ప్రభావం:

- పథకం బడ్జెట్ వ్యయం **రూ.17,000 కోట్లు.**
- పథకం వ్యవధి **ఆరు సంవత్సరాలు.**
- అంచనా ఉత్పాదక విలువ **రూ.3.35 లక్షల కోట్లు.**
- అంచనా పెట్టుబడులు **రూ.2,430 కోట్లు.**
- ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు 75,000

**నిర్ణయం: 'యూనివర్సల్ పోస్టల్ యూనియన్' (యుపియు)తో భారత్ ఒప్పందం మేరకు న్యూఢిల్లీలో 'యుపియు' ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు ఆమోదం.**

ప్రభావం: ఇది ఇతర దేశాలతో... ముఖ్యంగా ఆసియా-పసిఫిక్ ప్రాంత దేశాలతో భారత దౌత్య సంబంధాల విస్తరణ, బలోపేతానికి దోహదం చేస్తుంది. అలాగే అంతర్జాతీయ వేదికలపై భారతదేశ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచుతుంది. ■



డెహ్రాడూన్-ఢిల్లీ వందే భారత్ రైలు ప్రారంభం

# ... ఇప్పుడు దేవభూమికి వందే భారత్ ఎక్స్ ప్రెస్

**దేశ ప్రగతిని వేగిరపరచే దిశగా మౌలిక సదుపాయాలు, అనుసంధానం, జీవన సౌలభ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు వందేభారత్ రైళ్లను ఒకదాని వెంట ఒకటిగా ప్రారంభిస్తూ ప్రయాణ సంధానం పెంపు ద్వారా కొండ ప్రాంత జన జీవనాన్ని సులభతరం చేస్తోంది. ఇందులో భాగంగా మే 25న డెహ్రాడూన్ నుంచి ఢిల్లీలోని ఆనంద్ విహార్ కూడలి దాకా ఉత్తరాఖండ్ తొలి వందే భారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ జెండా ఊపి సాగనంపారు. అలాగే రాష్ట్రంలో విద్యుదీకరించిన రైలు మార్గాన్ని ప్రారంభించారు.**

ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు భారతదేశాన్ని సందర్శించి, అర్థం చేసుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలో 21వ శతాబ్దపు వికసిత భారతానికి రెండు మూలస్తంభాలైన వారసత్వ ప్రతిష్ట, అభివృద్ధి విషయంలో దీక్షబూనాలి. ఆ మేరకు ఉత్తరాఖండ్ తన వారసత్వం పట్ల సగర్వంతో మెలగటమే కాకుండా సర్వతోముఖాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ఈ రెండు మూల స్తంభాలనూ బలోపేతం చేసుకుంటోంది. మరోవైపు వందే భారత్ రైలుతో ఉత్తరాఖండ్‌కు అనుసంధానం మెరుగు పడటాన్ని జాతీయ-అంతర్జాతీయ పర్యాటకులు పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ డెహ్రాడూన్-ఢిల్లీ వందే భారత్ రైలును జెండా ఊపి పంపిన అనంతరం మాట్లాడుతూ- "ఢిల్లీ-డెహ్రాడూన్ మార్గంలో నడిచే ఈ రైలు దేశ రాజధానిని దేవభూమితో అత్యంత వేగంగా కలుపుతుంది. ప్రయాణానికి తక్కువ సమయం పట్టడమేగాక మరింత సౌకర్యవంతంగా, ఆనందదాయకంగా ఉంటుంది. డెహ్రాడూన్ నుంచి ఢిల్లీ ఆనంద్ విహార్ టెర్మినల్ దాకా నడిచే ఈ రైలు ద్వారా ప్రయాణ సమయం సుమారు 1:25 గంటలు తగ్గుతుంది.

ఉత్తరాఖండ్ ప్రభుత్వం శాంతిభద్రతలను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపిస్తున్న తీరు అభినందనీయం. దీంతో ఇది ఉత్తరాఖండ్ దశాబ్దం కాగలదు" అన్నారు.

### ఈశాన్య భారతానికి భారీ అనుసంధాన కానుక

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అస్సాం తొలి వందే భారత్ రైలును మే 29న జెండా ఊపి ప్రారంభించారు. ప్రస్తుతం గువహటి-జల్పాయ్‌గుడి మధ్య అత్యంత వేగంగా నడిచే రైలుతో పోలిస్తే వందే భారత్ రైలు దానికన్నా గంట ముందుగా గమ్యం చేరుస్తుంది. ఆ మేరకు 5 గంటల 30 నిమిషాల్లోనూ ప్రయాణం పూర్తవుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ- "భారతదేశంలో మౌలిక సదుపాయాల కల్పన వేగంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఎందుకంటే... ఇక్కడి మౌలిక సదుపాయాలు జీవితాన్ని సులభతరం చేస్తాయి. అదే విధంగా ఈ మౌలిక సదుపాయాలతో ఉద్యోగాలు కూడా సృష్టించబడతాయి" అన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ 182 రూట్ కిలోమీటర్ల కొత్త విద్యుదీకరణ రైల్వే సెక్షన్‌లను జాతికి అంకితం చేశారు. తద్వారా రైళ్లను వేగంగా నడపడమేగాక ప్రయాణ సమయాన్ని తగ్గింపు సహా, కాలుష్య రహిత రవాణా సౌలభ్యం కలుగుతుంది. మరోవైపు అస్సాంలోని లుమ్డింగ్‌లో నిర్మించిన కొత్త డెము-మెము (డిఇఎంయు-ఎంఇఎంయు) షెడ్‌ను కూడా ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి అంకితం చేశారు.

## సరికొత్త ప్రగతి పురోగమనం

కేంద్ర కమ్యూనికేషన్లు-రైల్వేలు, ఎలక్ట్రానిక్స్-ఐటీ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మే 24న గంగోత్రిలో 2,00,000వ 5జి సైట్‌ను సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే, ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, అభివృద్ధి మూలస్తంభాల బలోపేతం దిశగా డెహ్రాడూన్‌లోని చార్‌ధామ్‌లో ఫైబర్ అనుసంధానాన్ని జాతికి అంకితం చేశారు. కాగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2022 అక్టోబర్ 1న 5జి సేవలకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత కేవలం 8 నెలల్లోనే దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 700 జిల్లాల్లో ఈ నెట్‌వర్క్ సేవలు మొదలయ్యాయి.



## రాష్ట్రంలో అన్ని రైలు మార్గాల విద్యుదీకరణ జాతికి అంకితం

- రైళ్ల సగటు వేగం పెంపు వల్ల రైల్వేపరంగా కార్యకలాపాల సామర్థ్యం ఇనుమడిస్తుంది. తద్వారా వాహన సామర్థ్యం సహా సరకు రవాణాలోనూ పెరుగుదలకు దారి తీస్తుంది.
- భారతీయ రైల్వేలు 2030 నాటికి నికర-శూన్య కర్బన ఉద్గార స్థాయి సాధించే దిశగా వేసిన మరో పెద్ద ముందడుగు. దీంతో ముడిచమురు దిగుమతిపై పరాధీనత తగ్గడమేగాక విదేశీ మారకద్రవ్యం ఆదా అవుతుంది.



## ఉత్తరాఖండ్ ప్రగతి నవరత్నాలు

1. కేదార్‌నాథ్-బద్రీనాథ్ పుణ్యక్షేత్రాల్లో రూ.1300 కోట్లతో పునర్నిర్మాణం.
2. రూ.2500 కోట్లతో రోప్‌వే నిర్మాణం.
3. కుమావోలోని ఐతిహాసిక ఆలయాలను అద్భుతంగా తీర్చిదిద్దడానికి 'మానస్‌ఖండ్ ఆలయమాల కార్యక్రమం.'
4. రాష్ట్రవ్యాప్తంగా గృహ బస నిర్వహణకు ప్రోత్సాహం.
5. రాష్ట్రంలో 16 పర్యావరణ పర్యాటక గమ్యాల అభివృద్ధి.
6. ఆరోగ్య సేవల విస్తరణ.
7. రూ.2,000 కోట్లతో తెహ్రీ సరస్సు అభివృద్ధి పథకం.
8. హృషీకేశ్, హరిద్వార్‌లలో సాహస పర్యాటకం.
9. తనక్‌పూర్-బాగేశ్వర్ రైలు మార్గం నిర్మాణం.

ప్రధాని తన ప్రసంగం కొనసాగిస్తూ- "రాబోయే రోజుల్లో ఈ దేవభూమి యావత్ ప్రపంచ ఆధ్యాత్మిక చైతన్య కేంద్రం కాగలదని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. ఉత్తరాఖండ్‌ను దాని సామర్థ్యానికి తగినట్లు మనం అభివృద్ధి చేయాలి. హృషీకేశ్-కర్ణప్రయాగ్ రైలు మార్గం పనులు పూర్తికావడానికి రెండు మూడేళ్లు పడుతుంది. ఈ పథకానికి రూ.16,000 కోట్లకు పైగా ఖర్చవుతుంది. ఇది పూర్తయ్యాక పర్యాటకులకే కాకుండా ప్రజానీకానికి కూడా ఉత్తరాఖండ్‌లో అధిక శాతం భూభాగం అందుబాటులోకి వస్తుంది. ఫలితంగా పెట్టుబడులు, పరిశ్రమలకు కొత్త అవకాశాలు అందివచ్చి, ఉద్యోగాల సృష్టికి దారితీస్తుంది" అన్నారు.

అదే విధంగా- "దేవభూమిలో కొనసాగుతున్న ఈ అద్భుత ప్రగతి కార్యక్రమాల్లో భాగంగా నేడు వందే భారత్ రైలు కూడా ఉత్తరాఖండ్ ప్రజలకు విలువైన బహుమతి కాగలదు" అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ దిశగా మేము కఠోరంగా శ్రమిస్తున్న కారణంగానే ఉత్తరాఖండ్‌లో పర్యాటకం, వ్యవసాయం, పరిశ్రమలు వృద్ధి చెంది, ఉద్యోగావకాశాలను సృష్టించాయని చెప్పారు. మన సరిహద్దులకు సులువుగా చేరగల సౌలభ్యం ఉండాలి. ఆ మేరకు దేశ రక్షణలో నిమగ్నమైన మన సైనికులకు ఇబ్బందులు తొలగేవిధంగా ఆధునిక అనుసంధానం కీలకపాత్ర పోషిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వ అవిరళ కృషి ఫలితంగా ఉత్తరాఖండ్ నేడు పర్యాటకంగా, సాహసయాత్రలకు ప్రధాన ప్రదేశంగా, సినిమాల చిత్రీకరణ, వివాహ గమ్యస్థానంగా శరవేగంతో దూసుకుపోతోంది. కొత్త పర్యాటక ప్రదేశాలు, కూడళ్లు దేశవిదేశాల సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. వీటన్నింటికీ వందే భారత్ రైలుతో మరింత ప్రయోజనం చేకూరుతుంది. వందే భారత్ రైళ్లు ఇవాళ దేశంలో మూలమూలనా నడుస్తున్నాయి. సాధారణంగా ప్రజలు సుదూర సకుటుంబ ప్రయాణానికి రైళ్లనే ఎంచుకుంటారు. ఆ క్రమంలో నేడు వందే భారత్ రైలు సామాన్య భారతీయ కుటుంబాల తొలి ఎంపికగా మారుతోంది. ■

మౌలిక సదుపాయాల కల్పనలో రికార్డు స్థాయి పెట్టుబడులు

# సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాలు బలోపేతం




దేశవ్యాప్తంగా రైల్వే ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించడంతో మౌలిక సదుపాయాల రంగంలో పెట్టుబడుల వేగం పెరిగింది. ప్రజానీకంలో అధిక శాతం దూర ప్రయాణాలంటే నేటికీ రైళ్లకే ప్రాధాన్యమిస్తారు. దీనికి అనుగుణంగా విమానాశ్రయాల తరహాలో ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం లేదా ఆధునిక సౌకర్యాల కల్పన, ఆధునిక రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మే 18న ఒడిషా రాష్ట్రానికి వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును కానుకగా ఇచ్చారు. అంతేకాకుండా రూ.8,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.

ఒడిషా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు దేశీయంగా రూపొందించిన తొలి వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు కానుకగా లభించాయి. ఈ రైలు ఒడిషాలో జగన్నాథుని నగరం పూరీ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని పారిశ్రామిక నగరం హౌరా వరకూ నడుస్తుంది. ఈ మార్గంలో ఒడిషాలోని ఖుర్ధా, కటక్, జాజ్‌పూర్, భద్రక్, బాలాసోర్ జిల్లాలగుండా పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు-పశ్చిమ మేదినీపూర్ల మీదుగా ప్రయాణిస్తుంది. ఇది వేగంగా సాగే రైలు కాబట్టి 500 కిలోమీటర్ల ఈ ప్రయాణం కేవలం ఆరున్నర గంటల్లోనే పూర్తవుతుంది.

దేశం ఐక్యంగా ఉంటేనే సమష్టి సామర్థ్య సద్వినియోగం సాధ్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశ్వసిస్తారు. వందే భారత్ ఎక్స్ ప్రెస్ ఆ నమ్మకాన్ని ప్రతిబింబిస్తూ హౌరా నగరంతో పూరీ ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేస్తుంది.




# ఒడిషాలో రూ.8,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం

- పూరీ-హౌరా మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభం. ఈ రైలు ఒడిషాలోని ఖుర్దా, కటక్, జాజ్‌పూర్, భద్రక్, బాలాసోర్ జిల్లాల గుండా పశ్చిమ బెంగాల్‌లోని తూర్పు-పశ్చిమ మేదినీపూర్ జిల్లాల మీదుగా ప్రయాణిస్తుంది.
- పూరీ, కటక్ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన.
- ఒడిశాలో 100 శాతం విద్యుద్దీకరించిన రైలుమార్గాల నెట్‌వర్క్ జాతికి అంకితం.
- అంగుల్-సుకింద మధ్య కొత్త బ్రాడ్ గేజ్ మార్గంలో భాగంగా సంబల్పూర్-టిట్లాగఢ్ సెక్షన్ డబ్లింగ్ పనులు ప్రారంభం.
- మనోహర్‌పూర్-రూర్కెలా-ఝార్సుగూడ-జమ్మూలను కలుపుతూ బాచుపాలి-జర్తర్భా మధ్య కొత్త బ్రాడ్ గేజ్ లైన్ ప్రారంభం.

**భారత్ వేగంగా అభివృద్ధి చెందాలంటే దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధిలో సమానత్వం, సమతౌల్యం నేడు ఎంతయినా అవసరం. ఆ మేరకు వనరుల కొరతతో ఏ రాష్ట్రమూ ప్రగతి పథంలో వెనుకబడరాదన్న లక్ష్యంతో మేం కృషి చేస్తున్నాం.**

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

అభివృద్ధిలో వెనుకబడిన రాష్ట్రాలకు 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' విధానాలు చేయూతనిస్తున్నాయి. ఈ మేరకు 2014కు ముందు దశాబ్ద కాలంలో ఒడిషాలో ఏటా 20 కిలోమీటర్ల రైల్వే లైన్ మాత్రమే వేయబడేది. అయితే, ఒక్క 2022-23 సంవత్సరంలోనే 120 కిలో మీటర్ల పొడవైన రైలు మార్గం నిర్మించబడటం గమనార్హం. దీంతోపాటు అన్ని రైలు మార్గాల్లో విద్యుదీకరణ పూర్తయిన కొన్ని రాష్ట్రాల్లో ఒడిషా ఒకటిగా ఉంది. ఖనిజ సమృద్ధమైన ఒడిషా రాష్ట్రానికి ఈ విద్యుదీకరణతో ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. దీనివల్ల డీజిల్ ఇంజన్ల వల్ల వాటిల్లో కాలుష్యం గణనీయంగా తగ్గుతుంది. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ- మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందితేనే ప్రజలు వేగంగా పురోగమించగలరని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నేడు ప్రారంభించిన లేదా శంకుస్థాపన చేసిన రైలు ప్రాజెక్టులు ఇటు ఒడిషా, అటు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతోపాటు దేశమంతటా ప్రగతిని పరుగులు పెట్టిస్తాయి. ■




రాష్ట్ర, జిల్లా స్థాయిలలో నిర్మాణం

# వికసిత భారతం కోసం బలమైన జట్టు

**ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్ ఆర్థిక ప్రగతి పథంలో శరవేగంగా దూసుకెళ్తోంది. మనం 2047నాటికి వికసిత భారతం కల సాకారం కోసం సంకల్పం పూనాలని దాదాపు రెండేళ్ల కిందటే ఎర్రకోట బురుజుల నుంచి ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ దిశగా అవిరళ కృషికి శ్రీకారం చుడుతూ ఆయన ప్రకటించిన 'పంచ ప్రాణ్', స్వయం సమృద్ధ భారతం, గతిశక్తి వంటి మహత్తర కార్యక్రమాలు భారత ఆకాంక్షలకు ఎనలేని ఉత్తేజమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో '2047 నాటికి వికసిత భారతం - భారత జట్టు పాత్ర' ప్రధాన చర్చనీయాంశంగా మే 27న నీతి ఆయోగ్ పాలకమండలి 8వ సమావేశం నిర్వహించబడింది.**

వికసిత భారతం సంకల్పం సిద్ధించాలంటే రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధి అత్యంత కీలకం. పోటీతత్వ సమాఖ్యవాదం ద్వారా రాష్ట్రాలు ప్రగతి సాధించినప్పుడే ఈ సంకల్పం నెరవేరగలదని ప్రధాని నరేంద్ర మోదీ పలు వేదికలపై పదేపదే స్పష్టం చేస్తుంటారు. నీతి ఆయోగ్ నేతృత్వాన ఆకాంక్షాత్మక జిల్లాలు, ఆకాంక్షాత్మక సమితుల కార్యక్రమాలు విజయం సాధించడం ఆయన ప్రబోధించిన పోటీతత్వ సమాఖ్యవాదానికి తిరుగులేని నిదర్శనాలు. ఆయా రాష్ట్రాల్లోని 500 వెనుకబడిన అభివృద్ధి సమితుల ప్రజానీకం జీవన ప్రమాణాలను రాష్ట్ర సగటుతో సమాన స్థాయికి చేర్చడమే ఈ కార్యక్రమాల లక్ష్యం. కాగా, భారత ప్రభుత్వ మేధో నిలయంగా 2015 జనవరి 1న నీతి ఆయోగ్ ఏర్పాటైంది. అదే ఏడాది ఫిబ్రవరి 16న దీనికి పాలక మండలి నియమించబడింది. తద్వారా కేంద్రం-రాష్ట్రాలు 'భారత జట్టు'గా విభేదాలను పరిష్కరించుకుంటూ సమష్టి ప్రగతి, సౌభాగ్యం దిశగా బాటలు వేసుకునే వేదిక రూపొందింది.

ఈ పాలకమండలి తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో గల కొత్త సభా మందిరంలో సమావేశమైంది. మొత్తం 19 రాష్ట్రాలు, ఆరు కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు ఇందులో పాల్గొన్నారు. వికసిత భారతం అనేది ఏదో ఒక ప్రైవేట్ లేదా స్వల్ప సమూహ స్వప్నం కాదని, ఇది 140 కోట్ల మంది దేశ పౌరుల స్వప్నమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కాబట్టి వికసిత భారతం ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చడంలో కేంద్రం-రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు 'భారత జట్టు'గా కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ క్రమంలో రాబోయే 25 ఏళ్లపాటు రాష్ట్రస్థాయి వ్యూహాల రూపకల్పనలో నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషిస్తుంది.

వికసిత భారతదేశం దిశగా కేంద్ర-రాష్ట్రాలు నిర్దిష్ట మార్గ ప్రణాళికతో సాధించే సామాజిక-ఆర్థిక ప్రగతి అంతర్జాతీయ స్థాయిలోనూ గుణాత్మక, సానుకూల ప్రభావం చూపగలదు. భారత దేశాభివృద్ధి

## ప్రధాని మోదీ రాష్ట్రాలతో చర్చించిన అంశాలు:

**శ్రీ అన్న:** చిన్న, సన్నకారు రైతుల శ్రేయస్సు దిశగా శ్రీ అన్న (చిరుధాన్యాల) సాగు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం. ఇందుకోసం కేంద్ర-రాష్ట్రాల సంయుక్త కృషి.

**అమృత సరోవర కార్యక్రమం:** జల సంరక్షణ దిశగా కృషికి ప్రాధాన్యం. ఇందులో భాగంగా ఇప్పటికే 50,000కు పైగా అమృత సరోవరాల నిర్మాణం.

**గతిశక్తి:** గతిశక్తి పోర్టల్‌లోని 1,600 రకాల సమాచార నిధి సద్వినియోగం... తద్వారా మౌలిక సదుపాయాలు, రవాణా రంగాల అభివృద్ధి మాత్రమేగాక స్థానిక ప్రాంతాల ప్రగతి, సామాజిక మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికల తయారీ.

**ఎంఎస్‌ఎంఇ:** దేశంలో పర్యాటక సామర్థ్యం పెంపు; ప్రపంచ అవసరాలు తీర్చగలిగేలా 'ఎంఎస్‌ఎంఇ' రంగానికి మద్దతు.

**ఏక్తా మాల్:** భిన్నత్వంలో ఏకత్వం దృక్పథంతో ప్రజలకు నైపుణ్య కల్పన ప్రాధాన్యం విశదీకరణ.

క్షయ విముక్త భారతం: దేశంలో 2025నాటికి క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యం గురించి వివరణ.



### వికసిత భారతం కోసం సానుకూలాంశాలు:

- ప్రపంచ శ్రామిక జనాభాలో భారతదేశం వాటా 20 శాతం
- డిజిటల్ భారతం కింద దేశంలో డిజిటలీకరణ శరవేగంతో పురోగమించింది. తద్వారా ఇతరత్రా విధులు పారదర్శకతతో సజావుగా సాగే వేగం కూడా పెరిగింది.
- దాదాపు లక్ష అంకుర సంస్థలతో ప్రపంచంలో మూడో అతిపెద్ద అంకుర పర్యావరణ వ్యవస్థగా ఎదిగిన భారతదేశం.

> "రాష్ట్రాల్లో ఉత్తమ విధానాలు, సమస్యలు, సవాళ్లపై నీతి ఆయోగ్ అధ్యయనం చేస్తుంది. ఆ తర్వాత వాటికి తగినట్లు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అలాగే వికసిత భారతం సంకల్ప సిద్ధి లక్ష్యంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సమర్థ జట్లను రూపొందిస్తుంది. ఈ నేపథ్యంలో నిదానమే ప్రధానమనే నానుడికి చోటే లేదు... భారీ అంగలతో శరవేగంగా దూసుకెళ్లడమే మన కర్తవ్యం."
>
> – నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశంలో బృహత్ ప్రణాళిక తయారీ:** వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో 2023 జనవరిలో రెండో సదస్సు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాలకమండలి సమావేశంలో చర్చించిన ఎనిమిది ప్రధానాంశాలతో బృహత్ ప్రణాళికను సిద్ధం చేశారు. ఇందులో 'ఎంఎస్‌ఎంఇ'లు; మౌలిక సదుపాయాలు-పెట్టుబడులు; ని'బంధన'ల సడలింపు; మహిళా సాధికారత; నైపుణ్యాభివృద్ధి; ఆరోగ్యం-పౌష్టికతలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ "వికసిత భారతం@ 2047" కూడా ఈ ప్రణాళికకు జోడించబడింది.

రాష్ట్రాల ప్రగతితో చాలా సన్నిహితంగా ముడిపడి ఉంది. ఆ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎర్రకోట బురుజుల నుంచి ప్రసంగిస్తూ- "మన రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే భారతదేశం కూడా అభివృద్ధి చెందుతుంది" అని స్పష్టం చేశారు.

జి-20కి భారత్ అధ్యక్షత అంతర్జాతీయ వేదికపై దేశ ప్రతిష్టను ఇనుమడింపజేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రాలు తమ సంస్కృతి, వంటకాలు, ఉత్పత్తులను ప్రపంచ ప్రజానీకానికి చేరువ చేసే అవకాశం లభించింది. ఇది పర్యాటకంతోపాటు వాణిజ్యాభివృద్ధిలో మనకు ఎంతగానో తోడ్పడుతుంది. దీనికి అనుగుణంగా అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ముందుకు రావాలని ప్రధాని మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకుని, అమలు చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. మొత్తం మీద అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా లేదా అంతకుమించిన సామర్థ్యాన్ని, నాణ్యతను చూపాలని సూచించారు.

ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లు అనేక విధానపరమైన సూచనలు-సలహాలు ఇచ్చారు. అలాగే కేంద్ర-రాష్ట్ర సహకారం అవసరమైన రాష్ట్ర సంబంధిత అంశాల పైనా చర్చించారు. కాగా, 11 రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొనలేదని నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఇఒ) బి.వి.ఆర్.సుబ్రహ్మణ్యం విలేకరులతో భేటీలో వెల్లడించారు. వారు హాజరుకాని పక్షంలో సుహృద్భావ వాతావరణం నడుమ కేంద్ర-రాష్ట్రాల చర్చల అవకాశం కోల్పోతారని ఆయన పేర్కొన్నారు. ■





## ఉపాధి మేళా

# యువ ప్రతిభకు అవకాశాలు అపారం

***వికసిత భారతం సంకల్ప సిద్ధిపై తన నిబద్ధతను కేంద్ర ప్రభుత్వం త్రికరణశుద్ధిగా చాటుకుంటోంది. ఈ మేరకు యువత ప్రతిభా సామర్థ్యాలకు తగిన ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్న వాగ్దానాన్ని త్వరత్వరగా నెరవేరుస్తోంది. ఇందులో భాంగా 10 లక్షల మంది యువతకు ఉపాధి కల్పన లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన 'ఉపాధి మేళా' ఐదో విడతగా మే 16న నిర్వహించిన కార్యక్రమంతో మరింత విస్తరించింది. ఈ 'ప్రధానమంత్రి ఉపాధి మేళా' ద్వారా ఇప్పటిదాకా 3,59,000 మంది యువత ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నారు. కాగా, దేశంలో ఇంకా ఎందరో శక్తిమంతులైన కర్మయోగులున్నారు.***

ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీకి ఒకవైపు ఉద్యమ తరహాలో కృషి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మరోవైపు దేశవ్యాప్తంగా ఉద్యోగాల కల్పనకు బలమైన పునాది వేస్తోంది. ఇందులో భాగంగా గత తొమ్మిదేళ్ల నుంచీ నియామక ప్రక్రియ మరింత సమర్థంగా, న్యాయంగా, పారదర్శకంగా రూపొందింది. లోగడ నియామక ప్రక్రియ పూర్తికి 'స్టాఫ్ సెలక్షన్ కమిషన్' 15 నుంచి 18 నెలల సమయం తీసుకునేది. నేడు ఇది 6 నుంచి 8 నెలల్లో పూర్తవుతోంది. ఇలా ఒకదాని వెంట మరొకటిగా ఉపాధి మేళా నిర్వహిస్తూ 10 లక్షల నియామక పత్రాల ప్రదాన లక్ష్యం దిశగా దేశం నేడు దూసుకుపోతోంది.

ఈ నేపథ్యంలో 5వ జాతీయ ఉపాధి కల్పన మేళాలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ- "నేడు దరఖాస్తు నుంచి ఫలితాల దాకా మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్ పద్ధతిలోకి ప్రవేశించింది. గ్రూప్-సి, డి ఉద్యోగాలు ఇంటర్వ్యూతో నిమిత్తం లేకుండా పత్రాల స్వీయ-ధ్రువీకరణతోనే భర్తీ అవుతున్నాయి. ఈ కృషిలో కీలక ప్రయోజనం ఏమిటంటే- అవినీతి లేదా బంధుప్రీతికి అవకాశం శూన్యమైంది. అంతేకాదు... గత తొమ్మిదేళ్లలో మూలధన వ్యయం దాదాపు నాలుగు రెట్లు పెరిగి, దాదాపు రూ.34 లక్షల కోట్ల మేర నిధులు వెచ్చించబడ్డాయి. ఫలితంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలు సమకూరడమేగాక ప్రజలకు ఉపాధి అవకాశాలు, ఆదాయం కూడా పెరిగాయి.

ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ- "దేశంలోకి విదేశీ

## జాతీయ ఉపాధి మేళా: యువతపై నిబద్ధతకు నిదర్శనం

- వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన సిబ్బందికి 2023 మే 16న దాదాపు 71,000 నియామక పత్రాలు పంపిణీ చేయబడ్డాయి.
- అంతకుముందు 2023 ఏప్రిల్ 13న కూడా కేంద్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్త సిబ్బందికి దాదాపు 71,000 నియామక పత్రాలను అందజేసింది.
- దీనికి ముందు 2023 జనవరి 20న మూడో దశ ఉపాధి మేళాలో ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో కొత్తగా నియమితులైన వారికీ దాదాపు 71,000 నియామక పత్రాలు పంపిణీ చేయబడ్డాయి.
- దేశవ్యాప్తంగా 45కు పైగా నగరాల్లో 2022 నవంబర్ 22న నిర్వహించిన కార్యక్రమంలోనూ 71,000 మందికిపైగా యువతకు నియామకపత్రాలు అందజేయబడ్డాయి.
- కాగా, వివిధ రాష్ట్రాల్లో 2022 అక్టోబర్ 22నాటి తొలి ఉపాధి మేళాలో మాత్రం ఏకకాలంలో 75,000 మందికి నియామక పత్రాలను ప్రధాని మోదీ విడుదల చేశారు.

### కొత్త ఉద్యోగ అవకాశాల సృష్టి

దేశవ్యాప్తంగా తొలి 7 దశాబ్దాల్లో 20 వేల కిలోమీటర్ల మేర రైలు మార్గాలను విద్యుదీకరించారు. అయితే, గత తొమ్మిదేళ్లలో 40 వేల కిలోమీటర్ల మేర నిర్వహించడం గమనార్హం. అలాగే 2014కి ముందు నెల రోజులలో 600 మీటర్ల మెట్రో లైన్ నిర్మించగా, ప్రస్తుతం 6 కిలోమీటర్లు నిర్మితమవుతోంది. ఇక 2014లో దేశవ్యాప్త గ్యాస్ నెట్‌వర్క్ 70కన్నా తక్కువ జిల్లాలకు పరిమితం కాగా, ఇప్పుడు 630 జిల్లాలకు పెరిగింది. మరోవైపు 2014లో గ్రామీణ రహదారుల పొడవు 4 లక్షల కిలోమీటర్లకన్నా తక్కువగా ఉంటే ఇవాళ 7.25 లక్షల కిలోమీటర్లకు పెరిగింది. వికసిత భారతం సంకల్ప సిద్ధి దిశగా సాగుతున్న ఈ కృషితో ప్రతి రంగంలోనూ కొత్త ఉద్యోగావకాశాల సృష్టి సాధ్యమవుతోంది.

## మొత్తం 45 ప్రాంతాల్లో 2023 మే 16న నియామక పత్రాల పంపిణీ

దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల్లో 2023 మే 16నాటి ఉపాధి మేళా సందర్భంగా కేంద్ర ప్రభుత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్ర పాలిత ప్రాంతాల పరిధిలో కొత్తగా నియమితులైన సిబ్బందికి నియామక పత్రాలు అందజేయబడ్డాయి. ఈ మేరకు "గ్రామీణ్ డాక్ సేవక్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్, కమర్షియల్-కమ్-టికెట్ క్లర్క్, జూనియర్ క్లర్క్-కమ్-టైపిస్ట్, జూనియర్ అకౌంట్స్ క్లర్క్, రైల్ లైన్ మెయింటెనెన్స్ పర్సనల్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, లోయర్ డివిజన్ క్లర్క్, సబ్ డివిజనల్ ఆఫీసర్, టాక్స్ అసిస్టెంట్, అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫీసర్, ఇన్‌స్పెక్టర్, నర్సింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్, డివిజనల్ అకౌంటెంట్, ఆడిటర్, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, అసిస్టెంట్ కమాండెంట్, ప్రిన్సిపాల్, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వగైరా ఉద్యోగాలు పొందినవారు నియామక పత్రాలు అందుకున్నారు.

### ఉపాధి మేళా

ఉపాధి కల్పనకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్న ప్రధాని మోదీ సంకల్పం నెరవేర్చే దిశగా ఇదొక ముందడుగు. ఇలాంటి ఉపాధి మేళా కార్యక్రమం ఉపాధి సృష్టికి ఉత్ప్రేరకం కాగలదని అంచనా. ఇది యువతకు సాధికారత కల్పనతోపాటు దేశ ప్రగతిలో వారి భాగస్వామ్యానికి అర్థవంతమైన అవకాశాలు కల్పిస్తుంది.

### 'కర్మయోగి ప్రారంభ్'

ఇది వివిధ ప్రభుత్వ శాఖల్లో కొత్తగా చేరే వ్యక్తులందరి నైపుణ్యాభివృద్ధికి తోడ్పడే ఆన్‌లైన్ కోర్సు. ఈ మేరకు కొత్తగా నియమితులైన సిబ్బందికి 'కర్మయోగి ప్రారంభ్' కార్యక్రమం ద్వారా శిక్షణ పొందే వీలు కలుగుతుంది.

### దేశవ్యాప్తంగా అంకుర సంస్థల సంఖ్యలో పెరుగుదల




### అంకుర సంస్థల్లో 8.93 లక్షల ఉద్యోగాల సృష్టి




పెట్టుబడుల రాకగానీ, దేశం నుంచి రికార్డు స్థాయి ఎగుమతులుగానీ దేశంలోని మూలమూలనా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి" అన్నారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు గుజరాత్, అస్సాం సహా, అనేక రాష్ట్రాలు కూడా యువతరం పట్ల తమ నిబద్ధతను చాటుకుంటూ ఉపాధి మేళాలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా నియమితులైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ- "ఈ నియామకంతో మీ జీవితంలో కొత్త అభ్యసన దశ కూడా మొదలవుతుంది. కాబట్టి అందివచ్చిన అవకాశాన్ని మీరంతా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను" అని ప్రధానమంత్రి హితవు పలికారు. ■



స్మార్ట్ ఇండియా నిర్మాణానికి బలమైన పునాది

# జీవన నాణ్యత మెరుగుపరుస్తూ స్మార్ట్ గా మారుతున్న పట్టణాలు

**నగరాలను స్మార్ట్ గానూ, మరింత ఆధునికంగానూ మారుస్తూ నవభారతం ముందుకు వెళుతోంది. 2014 తరువాత దేశం ఫలితాల ఆధారిత, సమీకృత పట్టణాభివృద్ధి విధానాన్ని రూపొందించుకుంది. ఈ ఐదు స్తంభాల విధానం ద్వారా కేంద్ర ప్రభుత్వం నగరాల పాలన మెరుగుపరచే చర్యలు తీసుకుంది. ఈ -గవర్నెన్స్, స్మార్ట్ సిటీ మిషన్, సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం, సీసీటీవీ నెట్ వర్క్ ద్వారా పట్టణ పాలనను మెరుగుపరచే లక్ష్యంతో 2015 జూన్ 25 న స్మార్ట్ సిటీ మిషన్ ను ప్రారంభించింది. స్మార్ట్ సిటీ మిషన్ కింద స్మార్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ లోనూ, జీవన నాణ్యతా మెరుగుదలలోనూ ఏడేళ్లలో సాధించిన పురోగతిని ఈ ఉదాహరణల ద్వారా పరిశీలిద్దాం.**

మధ్యప్రదేశ్ లో కోవిడ్ -19 కేసు మొట్టమొదటగా నమోదైన నగరం జబల్పూర్. ముందెన్నడూ తెలియని కొత్త అంటువ్యాధితో వ్యవహరించటానికి కొన్ని యాజమాన్య పద్ధతులు అవసరం. ఒక స్మార్ట్ కంట్రోల్ రూమ్, అదే విధంగా సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ అవసరమైంది. స్మార్ట్ సిటీ మిషన్ తొలిదశలో భాగంగా జబల్పూర్ కు అవి అందటం వలన కరోనా వైరస్ మీద యుద్ధంలో ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఆ విధంగా జబల్పూర్ అధికార యంత్రాంగం తొలిదశలోనే కరోనా వైరస్ ను పసిగట్టింది. 500 మీటర్ల, మరో కిలోమీటర్ జీఐఎస్ బఫర్ జోన్ ఏర్పాటయ్యాయి. కోవిడ్-19 పాజిటివ్ పేషెంట్లని, వాళ్ళకు దగ్గరగా వచ్చినవారిని జియో టాగింగ్ చేయటం మొదలైంది. జబల్పూర్ స్మార్ట్ సిటీ పబ్లిక్ అనౌన్స్ మెంట్ సిస్టమ్ ని వాడుకుంటూ 15 జంక్షన్లలో ప్రజలకు లాక్ డౌన్ గురించి, కర్ఫ్యూ గురించి తెలియజేయటంతోబాటు అధికారులకు మార్గదర్శకాలు ఇవ్వగలిగారు.

స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ వారణాసి ముఖచిత్రాన్నే మార్చేసింది. సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను, నగరమంతటా వీడియో వ్యవస్థను ఏర్పాటు చేయటం ద్వారా నగరం స్మార్ట్ సిటీ వాతావరణాన్ని సమకూర్చుకుంది. దీని వలన ప్రజా భద్రత, సమర్థవంతంగా హింసను అణచివేయటం సాధ్యమయ్యాయి. నేరాలు, ప్రమాదాలు, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం తగ్గాయి. 2017-18 లో స్మార్ట్ సిటీ మిషన్ లో చేర్చబడిన ఈ నగరంలో ఆధునిక సౌకర్యాలు ఏర్పడ్డాయి. మొత్తం నగరాన్ని సీసీటీవీ వ్యవస్థ ద్వారా పర్యవేక్షించటం, పర్యాటక సౌకర్యాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం పెరిగాయి. రుద్రాక్ష్ పేరిట అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, నమో ఘాట్ ఏర్పాటయ్యాయి. మారిన నగర ముఖచిత్రం స్పష్టంగా కనబడుతోంది.

అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాధించాలన్న మహోన్నత లక్ష్యం కోసం దేశం ఎంచుకున్న అభివృద్ధి పథం అనుకూలమైనది, సున్నితమైనది కూడా. అనేక పథకాలు పట్టణ మౌలిక సదుపాయాలకు అనుగుణంగా మార్పులకు లోనయ్యాయి. 'అమృత్' మిషన్, 'రేరా' చట్టం విస్తృతమైన మెట్రో రైల్ నెట్వర్క్, ఎలక్ట్రిక్ బస్సులు, టెక్నాలజీ ఆధారిత భద్రతా పర్యవేక్షణ .. అన్నీ కలసి నగరాల మౌలిక సదుపాయాలలోనూ, పర్యావరణం లోనూ మార్పులు తెచ్చాయి. ఈలోపు స్మార్ట్ సిటీ మిషన్ కింద జరుగుతున్న పనులతో సౌకర్యాలు విస్తరిస్తున్నాయి. రవాణా విధానాలు మెరుగుపడుతున్నాయి.

ఏ విషయంలోనైనా మనం దఫదఫాలుగా పని చేసుకుంటూ పోతే ఏ మార్పూ రాదని ప్రధాని మోదీ నమ్ముతారు. సంపూర్ణంగా, పరస్పర అనుసంధానతతో దార్శనిక దృక్పథంతో పని చేయాలి. స్మార్ట్ సిటీ మిషన్ మొదలైనప్పుడు ఇదే వైఖరితో 100 నగరాలలో చేపట్టారు. ఈ మార్పుకు దారితీసే మిషన్ లక్ష్యం నగరాలలో ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు బహుముఖ వ్యూహం అనుసరించటం. తద్వారా పౌరులకు నాణ్యమైన జీవితాన్ని కల్పించటం, పరిశుభ్రమైన, సుస్థిర వాతావరణం అందించటం, నగర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటం.

22 స్మార్ట్ సిటీ మిషన్ నగరాలలో ఆగ్రా, వారణాశి, రాంచీ, భోపాల్, ఇండోర్, ఉదయపూర్, పూణే, పింప్రి, చించ్వాడ్, అహమ్మదాబాద్, సూరత్, చెన్నై, కాకినాడ, కోయంబత్తూరు, ఈరోడ్, భువనేశ్వర్, సేలం, విశాఖపట్నం, వెల్లూర్, మదురై, అమరావతి, తిరుచిరాపల్లి, తంజావూరులో దాదాపు అన్ని కొలమానాలూ నెరవేరాయి. మిగిలిన 78 నగరాలలోనూ అన్ని ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి త్వరలోనే పౌరులకు అనువుగా సుస్థిర నగరాలుగా మార్చే పనులు చురుగ్గా సాగుతున్నాయి. 2018 లో వార్షిక వ్యయం రూ.1000 కోట్లు కాగా ఇప్పుడది రూ.45,000 కోట్లు పైబడటమే పని పురోగతికి అద్దం పడుతోంది. సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం ఇప్పటివరకూ 80 కి పైగా స్మార్ట్ నగరాలలో పనిచేస్తోంది. ఈ కేంద్రాలు కోవిడ్ యాజమాన్య వార్ రూమ్స్ గా పనిచేస్తూ కోవిడ్ సంక్షోభ నియంత్రణకు సహాయపడ్డాయి.

జనాభా పెరిగే కొద్దీ నగరాలలో ప్రజల కదలిక బాగా పెరిగింది. భారతదేశ జనాభాలో దాదాపు 31% మంది నగరాలలో ఉంటున్నారు. నగరాల జీడీపీ 63%. 2030 నాటికి పట్టణ ప్రాంతాలు జనాభాలో 40%, జిడిపిలో వాటా 75% కు చేరతాయని అంచనా. ఈ కారణంగా విస్తృతమైన అభివృద్ధి, సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి అవసరమవుతోంది. ప్రజల జీవన నాణ్యత మెరుగు పరచటంలోనూ, పెట్టుబడులను ఆకర్షించటంలోనూ, ఎదుగుదల చక్రాల వేగం పెంపులోనూ స్మార్ట్ సిటీ మిషన్ కు చాలా ముఖ్యమైన పాత్ర ఉంది.

## సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం



- స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కోసం 100 నగరాలను ఎంపిక చేశారు
- మొత్తం రూ.1,80,056 కోట్ల విలువ చేసే 7,847 ప్రాజెక్టులు మంజూరయ్యాయి.
- రూ. 1,06,969 కోట్ల విలువ చేసే 5732 ప్రాజెక్టులు పూర్తయ్యాయి
- రూ. 73,087 కోట్ల విలువ చేసే 2115 ప్రాజెక్టుల పని పురోగతిలో ఉంది.
- 80 కి పైగా సమీకృత కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలు పనిచేస్తుండగా వాటికోసం రూ.9000 కోట్లు ఖర్చు చేశారు.
- 721 స్మార్ట్ రోడ్ ప్రాజెక్టుల పని దాదాపు పూర్తయింది.

> "స్మార్ట్ సిటీ అనేది కేవలం నగరాల మౌలిక వసతులు పెంచే ప్రచారం కాదు; దేశానికి కొత్త గుర్తింపు ఇచ్చే ఒక మిషన్ అది. యువ భారతానికి, నవ భారతానికి అది చిహ్నం.
>
> -నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

స్మార్ట్ డిజైన్, సౌకర్యాలు, స్మార్ట్ రవాణా సౌకర్యాలు, టెక్నాలజీ ద్వారా సంక్లిష్టతలను తొలగించి ప్రజలకు నాణ్యమైన జీవితాన్ని అందించటం స్మార్ట్ సిటీ లక్ష్యం. ఈ పాత్రను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ మిషన్ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశం డిజిటల్, సమాచార సాంకేతిక పరిజ్ఞానంలోనూ, పట్టణ ప్రణాళికలో ఉత్తమ ఆచరణ విధానాలతోనూ ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతోనూ వేగంగా అడుగులేస్తోంది. ఈ మిషన్ నగరాలకు ఒక దీపస్తంభంలా పనిచేస్తుంది. ■

# భారత దేశాభివృద్ధికి తొమ్మిదేళ్ల అచంచలమైన అంకితభావం









తొమ్మిదేళ్ళ ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం సేవకు ప్రతినిధిగా, మంచి నాయకత్వంతో, నిర్భాగ్యుల సంక్షేమం కోసం , అందరినీ కలుపుకొని ముందుకు సాగుతోంది. ఈ సమయంలో ప్రజలకు ఆత్మ గౌరవం, రైతులకు గౌరవం, మహిళలకు ఉజ్జ్వల బహుమానం, పేదలకు ఉండటానికో గూడు దొరికాయి. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కుళాయి నీరందితే, పంట బీమా ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణనిచ్చి వ్యవసాయాన్ని దెబ్బతీయకుండా చూసింది.  కోవిడ్ సమయంలో చికిత్స భారాన్ని తగ్గించటం కోసం టీకా మందుకు తోడుగా ఆయుష్మాన్ రక్షణ దొరికింది. వారసత్వ సంపదకు పునరుత్తేజం కల్పించారు, కళాత్మక సంపదను గుర్తించారు. ఇది త్యాగం, నవ భారత నిర్మాణం, అభివృద్ధి కథ.

## వికాస్ యాత్రను సూచించే వెబ్ సైట్ లింక్ ను పంచుకున్న ప్రధాని

గత తొమ్మిదేళ్లలో ప్రభుత్వ అభివృద్ధి యాత్రను వివరించే వెబ్ సైట్ లింక్ ను ప్రధాని నరేంద్ర మోదీ పంచుకున్నారు. ప్రతి ఒక్కరినీ ప్రధాని మోదీ వెబ్ సైట్ కు ఆహ్వానించి వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలు ఎలా లబ్ధిపొందారో చూడాలని కోరారు. ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ, "భారత దేశాభివృద్ధికి తొమ్మిదేళ్ళ అచంచల అంకితభావం. అభివృద్ధి యాత్రను చూడాలని అందరినీ ఈ వెబ్ సైట్ కు ఆహ్వానిస్తున్నా.

nm-4. Com /9 yrsofseva "







## పేదలకు సేవ, నిర్భాగ్యులకు రక్షణ

ఆమోదాలు

**04** | కోట్లకు పైగా యూనిట్లకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద

- 28.90 కోట్ల అసంఘటిత రంగ కార్మికులు ఈ-శ్రమ పోర్టల్ లో నమోదు చేసుకున్నారు

**29** | లక్షల కోట్ల మొత్తం లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా బదలాయింపు

- స్వచ్ఛ్ భారత్ అభియాన్ కింద 11 కోట్లకు పైగా మరుగుదొడ్ల నిర్మాణం జరిగింది.

**80** | కోట్ల మంది ప్రజలకు పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీ

2014 లో భారతదేశ ప్రజలు తమ ఆశలు, ఆకాంక్షలు తీర్చే బాధ్యతను మోదీ సారథ్యంలోని ప్రభుత్వానికి అప్పగించినప్పుడు ప్రభుత్వం మనఃపూర్వకంగా ఆ బాధ్యత స్వీకరించింది. గడిచిన తొమ్మిదేళ్లలో భారతదేశ అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చింది. ఇది ప్రజల భాగస్వామ్య ఫలితం. పేదవారైనా, నిర్భాగ్యులయినా, మహిళాశక్తి అయినా, యువశక్తి అయినా ప్రతివర్గమూ సాధికారం అయింది. ఈ కాలంలో దేశం అన్ని రంగాలలో నవకల్పనలకు ఉదాహరణగా నిలిచింది. దీంతోబాటు కేంద్ర ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్లలో కొత్త సాధనాలు సాధిస్తూ నవభారత ఆకాంక్షలు నెరవేరుస్తూ వస్తోంది.

ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గత ప్రభుత్వం అసంపూర్ణంగా మిగిల్చిన పనులను అద్భుతమైన, కనీవినీ ఎరుగని వేగంతో పూర్తి చేయటమే కాదు, అనేక కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపనాలు చేసి నిర్ణీత సమయంకంటే ముందే విజయవంతంగా పూర్తి చేసింది. 2014 కు ముందు అభివృద్ధి పేరుతో ప్రాజెక్టులకు ఏళ్ల తరబడి పట్టేది. కానీ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వంలో ఆ వేగం పెరిగింది. రైలుమార్గాలన్నీ విద్యుదీకరించాలన్న లక్ష్యం దాదాపు పూర్తి కావస్తోంది. రోడ్లు ప్రాథమిక అవసరమైనప్పటికీ గత ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాలకూ చేరలేదు. ఇప్పుడు మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు వెళుతున్నాయి. కొత్త జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. దీనికిదే ఒక ప్రపంచ రికార్డు. 2014 కు ముందు దేశానికి 74 విమానాశ్రయాలుండేవి. ఇప్పుడవి 148 అయ్యాయి. ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ లాంటి సంస్థలు ఏర్పాటు చేయటం ద్వారా దేశ యువతకు మెరుగైన విద్య అందించగలుగు తున్నాం. గతంలో మొబైల్ ఫోన్ల తయారీకోసం ఇతర దేశాల మీద ఆధారపడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు 260 మొబైల్ తయారీ యూనిట్లలో తయారుచేసి మేడిన్ ఇండియా మొబైల్ ఫోన్లను విదేశాలకు ఎగుమతి చేయగలుగుతున్నాం. భారతదేశం బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థను దాటి ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. దేశపు అమూల్యమైన కళారూపాలను, పురాతన శిల్పాలను విజయవంతంగా వెనక్కి రప్పిస్తూ సాంస్కృతిక వారసత్వ సంపదను పునరుద్ధరిస్తోంది.

## వేగం పుంజుకుంటున్న మహిళాశక్తి



- ఉజ్వల పథకం 9.6 కోట్ల గ్యాస్ కనెక్షన్లు అందించింది
- భారతదేశంలో మొదటిసారిగా ప్రతి 1000 మంది పురుషులకు 1020 మంది మహిళలు ఉన్నారు.
- వ్యాపారులు కావాలన్న మహిళల కలలు సాకారం చేస్తూ 27.7 కోట్లకు పైగా ముద్రా రుణాల పంపిణీ జరిగింది.



- మహిళలను సాధికారులను చేస్తూ 27 కోట్లకు పైగా జన్ ధన్ ఖాతాలు తెరవబడ్డాయి.
- జీతంతో కూడిన ప్రసూతి సెలవు 12 నుంచి 26 నెలలకు పొడిగింపు
- 3.18 కోట్ల సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తెరవబడ్డాయి



- 3.03 కోట్లకు పైగా మహిళలు ప్రధానమంత్రి మాతృవందన పథకం కింద చెల్లింపులు అందుకున్నారు
- ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఒంటరిగా లేదా ఉమ్మడిగా 70% ఇళ్ళు మహిళల పేర్ల మీద రిజిస్టర్ అయ్యాయి

## నెరవేరిన యువశక్తి ఆకాంక్షలు

- ప్రధానమంత్రి రోజ్ గార్ ప్రోత్సాహన్ యోజన వలన 1.21 కోట్ల మంది లబ్ధి పొందారు
- 390 కొత్త విశ్వవిద్యాలయాలు ఏర్పాటయ్యాయి.
- మొత్తం 23 ఐఐటి లు, 20 ఐఐఎం లు ఏర్పాటయ్యాయి
- పిఎం శ్రీ పథకం కింద 14,500 పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అభివృద్ధి పరుస్తున్నారు
- దాదాపు 40 ఏళ్ల తరువాత కొత్త జాతీయ విద్యా విధానం రూపొందింది
- గడిచిన 9 ఏళ్లలో 273 కొత్త వైద్య కళాశాలలు ప్రారంభమయ్యాయి.
- 2016 తరువాత 10,000 అటల్ టింకరింగ్ లాబ్స్ ఏర్పాటయ్యాయి.
- దేశ వ్యాప్తంగా 733 ఖేలో ఇండియా సెంటర్లు ఏర్పాటయ్యాయి
- నాన్- గెజెటెడ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు రద్దు చేశారు.

## రైతుల సంక్షేమం ధ్యేయంగా

- పిఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 11 కోట్ల మందికి పైగా రైతులకు ఏటా రూ.6,000
- 221.06 మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తి; 9 ఏళ్లలో 51% పెరుగుదల
- పిఎం పంట బీమా పథకం ద్వారా రైతులకు ప్రయోజనం
- వ్యవసాయ రంగంలో 7,000 కు పైగా అంకుర సంస్థలు, శ్రీ అన్నలో ప్రస్తుతం 500కు పైగా అంకుర సంస్థలు
- రైతుల జీవితం సుఖమయం చేసేలా వేప పూత యూరియా, భూసార కార్డులు, నీటిపారుదల ప్రాజెక్టుల అందుబాటు
- ఈ-నామ్ వేదిక మీద 1260 కి పైగా మండీలు, 1.74 కోట్ల మంది రైతులు నమోదు చేసుకున్నారు

## కొత్త అభివృద్ధి ఇంజన్ గా అవతరిస్తున్న ఈశాన్య భారతం

- ఎ.ఎఫ్.ఎస్.పి.ఎ ప్రాంతాలలో 75% తగ్గుదల
- ఈశాన్య భారతదేశంలో శాంతి స్థాపన దిశగా గిరిజన అస్సాం శాంతి ఒప్పందం, 2022, బోడోలు, నాగాలు, కర్బి, ఎం.ఎల్.ఎఫ్.టి (ఎస్.డి) తో శాంతి ఒప్పందాలు
- సేంద్రియ వ్యవసాయానికి 1.55 లక్షల హెక్టార్ల భూ వినియోగం
- వెదురు, తదితర పరిశ్రమల ప్రోత్సాహానికి జాతీయ వెదురు మిషన్ ఏర్పాటు
- 16 ఏళ్ళపాటు ఎదురుచూసిన బోగిబీల్ వంతెన నిర్మాణం పూర్తి
- గత తొమ్మిదేళ్లలో ఏడు విమానాశ్రయాల నిర్మాణం
- ప్రస్తుతం నిర్మాణంలో 4,016 కిలోమీటర్ల రోడ్డుమార్గం
- అస్సాం లో 12 వైద్య కళాశాలలు ఏర్పాటవుతున్నాయి
- రాష్ట్ర రాజధానులు బ్రాడ్ గేజ్ తో అనుసంధానమవుతున్నాయి
- ఈశాన్య ప్రాంతానికి రూ.22,000 కోట్లు కేటాయింపు, దాదాపు 2,000 ప్రాజెక్టుల మంజూరు
- వన్ ధన్ యోజన కింద 3.3 లక్షల సేకర్తలకు లబ్ధి



## మధ్యతరగతి జీవనం సుఖమయం

- రూ.7 లక్షల వరకు వార్షికాదాయానికి పన్ను మినహాయింపు
- 20 నగరాలలో 845 కిమీ మేర మెట్రో ట్రాక్ నిర్మాణం
- 2014 లో 5 నగరాల్లోనే మెట్రో, ఇప్పుడు 20 నగరాల్లో
- జన్ ఔషధి కేంద్రాల వలన 20 వేల కోట్లకు పైగా ఆదా
- ఉడాన్ పథకం కింద విమాన ప్రయాణ ప్రయోజనం పొందినవారు 1.16 కోట్ల మంది
- మే నెలాఖరుకల్లా దేశవ్యాప్తంగా 18 హైస్పీడ్ వందే భారత్ రైళ్ళ ప్రారంభం
- ఉజాలా పథకం కింద 36.8 కోట్లకు పైగా ఎల్ఇడి బల్బుల పంపిణీ జరిగింది.
- తొమ్మిదేళ్లలో 54,000 కిమీ జాతీయ రహదారులు 616 కిమీ మెట్రో రైలు, 74 కొత్త విమానాశ్రయాలు నిర్మించారు
- 2014 తరువాత 7 కొత్త ఐఐటిలు, 7 కొత్త ఐఐఎంలు, 16 కొత్త ఎయిమ్స్. 273 వైద్య కళాశాలలు, 353 కొత్త యూనివర్సిటీలు ప్రారంభమయ్యాయి

## అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం

- 220 కోట్లకు పైగా కోవిడ్ టీకాల పంపిణీ
- 9,304 జన్ ఔషధి కేంద్రాల ప్రారంభం
- మిషన్ ఇంద్రధనుష్ కింద టీకాల ద్వారా 5.65 కోట్ల మంది మాతాశిశువుల సంరక్షణ
- 37 కోట్లకు పైగా డిజిటల్ ఆరోగ్య గుర్తింపు కార్డులు
- అతి పెద్ద ఆరోగ్య బీమా ఆయుష్మాన్ భారత్ – పిఎం జెఎవై హెల్త్ తో రూ.5 లక్షల వరకు హామీ, 50 కోట్ల మందికి పైగా భారతీయులకు ఊరట, ప్రస్తుతం 22 కోట్ల మందికి వైద్య ఖర్చుల భారం నుంచి విముక్తి
- 1.59 లక్షలకు పైగా ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్ నెస్ కేంద్రాలు
- అమృత్ ఫార్మసీ నుంచి చౌకధరలకు మందులు కొనటం ద్వారా 3 కోట్ల మందికి పైగా డబ్బు ఆదా
- జన్ ఔషధి కేంద్రాలలో 50 నుంచి 90% చౌకగా మంచి మందుల అందుబాటు

## దేశం ముందు: విదేశాంగ విధానం, జాతీయ భద్రత

- యుద్ధ పీడిత సూడాన్ నుంచి 3,000 మందికి పైగా భారతీయులు స్వదేశానికి తరలింపు
- ఆపరేషన్ దోస్త్ కింద సిరియా, టర్కీ దేశాలకు 5,945 మెట్రిక్ టన్నుల అత్యవసర సహాయ సామగ్రి
- ఉక్రెయిన్ నుంచి క్షేమంగా 23,000 మంది భారతీయుల రాక
- టీకా మైత్రి కార్యక్రమం ద్వారా 100 కు పైగా దేశాలకు 29.2 కోట్లకు పైగా టీకా డోసులు
- వందే భారత్ మిషన్ ద్వారా 2.97 కోట్ల మందికి పైగా ప్రజలను విమానాలలో తీసుకువచ్చారు
- ఆర్డినెన్స్ ఫాక్టరీ బోర్డు 7 రక్షణ విభాగ ప్రభుత్వ సంస్థలుగా మార్పు
- స్వదేశీ రక్షణ రంగ తయారీ జాబితాలో 4100 కు పైగా వస్తువులు
- రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 74% వరకు ఆటోమేటిక్ రూట్ లో వచ్చే అవకాశం
- రక్షణ రంగ అంకుర సంస్థలకు రూ.500 కోట్లకు ఆమోదం (2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి 2025-26 దాకా)
- ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఎ తొలగించాలన్న చారిత్రాత్మక నిర్ణయం

## భారతదేశం: ఒక ప్రపంచ ఆర్థిక మహాశక్తి

- భారతదేశం 2023 నాటికి ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదిగే ఆర్థిక శక్తిగా తయారవుతుందని అంచనా
- 2021 అక్టోబర్ నాటికి సేవల పిఎంఐ పదేళ్ళ గరిష్ఠ స్థాయిలో 58.4 కు చేరింది.
- రాని బాకీల వసూళ్ళు రూ.6.60 లక్షల కోట్లు పైబడ్డాయి
- భారతదేశంలో ప్రస్తుతం యూనికార్న్ సంస్థలు 100
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతులు 50% పెరుగుదల నమోదు చేసుకొని 23.57 బిలియన్ డాలర్లకు చేరతాయని అంచనా
- కోవిడ్ సమయంలో ఆర్థిక వ్యవస్థను కాపాడటానికి రూ.27.1 లక్ష కోట్ల స్వావలంబన భారత్ ప్యాకేజ్
- వచ్చే అయిదేళ్లలో 60 లక్షల ఉద్యోగాలు సృష్టించనున్న పిఎల్ఐ పథకం

## వేగంగా మెరుగవుతున్న మౌలిక వసతులు

- 2014 నుంచి రోడ్డు రవాణా, జాతీయ రహదారుల బడ్జెట్ 500% పెరుగుదల
- 99% గ్రామీణ రోడ్ల అనుసంధానత
- పిఎం గతిశక్తి మాస్టర్ ప్లాన్ ద్వారా మౌలిక వసతుల కల్పన
- అమృత్ కింద పట్టణాభివృద్ధి కోసం 4832 ప్రాజెక్టుల పూర్తి
- 'ప్రగతి' సమావేశాల ద్వారా 311 ప్రాజెక్టులను సమీక్షించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 2014 నుంచి 3.28 లక్షల కిలోమీటర్ల గ్రామీణ రహదారుల నిర్మాణం
- జాతీయ రహదారుల నిర్మాణ వేగం రోజుకు 37 కిమీ కు చేరింది.
- జాతీయ జలమార్గాల చట్టం, 2016 కింద 111 జలమార్గాలను జాతీయ జలమార్గాలుగా ప్రకటించారు
- అంతర్జాతీయ స్థాయి వందే భారత్ రైళ్ళ వలన ప్రయాణం చాలా సులభమవుతుంది.

## టెక్నాలజీ ద్వారా భారత్ కు కొత్తశక్తి

- 2021 లో దేశంలో మొబైల్ చందాదారులు 121 కోట్ల మంది, 79 కోట్ల మంది స్మార్ట్ ఫోన్ వాడకందారులు
- 1.98 లక్షల గ్రామ పంచాయితీలు ఆప్టికల్ ఫైబర్ తో అనుసంధానమయ్యాయి
- డీబీటీ వలన రూ.2.73 లక్షల కోట్లకు పైగా ఆదా, 2023 మార్చిలో 868 కోట్ల యుపిఐ లావాదేవీలు
- జెమ్ పోర్టల్ లో రికార్డు స్థాయిలో రూ. 3.90 లక్షల కోట్ల కొనుగోళ్ళు
- 2022 లో ప్రపంచ డిజిటల్ లావాదేవీలలో 46% భారత్ లో జరిగాయి
- ఒక జిబి డేటా ఖరీదు రూ.308 నుంచి రూ.9.94 కు తగ్గింది
- దేశవ్యాప్తంగా 669 జిల్లాల్లో కొత్త అంకుర సంస్థల ఆరంభం
- గత అయిదేళ్లలో భారత్ లో ఇంటర్నెట్ వాడకదారులు రెట్టింపయ్యారు



"ఈరోజు తొమ్మిదేళ్ళ దేశ సేవ పూర్తి చేసుకున్న సందర్భంగా వినమ్రతతో కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా. తీసుకున్న ప్రతినిర్ణయమూ, చేసిన ప్రతి పనీ ప్రజల జీవితాలను మెరుగు పరచాలన్న కోరికతోనే అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం కష్టపడి పనిచేయటం కొనసాగిస్తాం.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

## పర్యావరణం, సుస్థిరాభివృద్ధి

- 2022 లెక్కల ప్రకారం భారతదేశంలో రికార్డు స్థాయిలో 3167 పులులు ఉన్నాయి
- భారతదేశం గడువుకు తొమ్మిదేళ్ళ ముందే కాప్-21 టార్గెట్ సాధించింది.
- 2014 తో పోల్చితే సౌర విద్యుత్ ధరలు 62% తగ్గాయి
- పునరుత్పాదక ఇంధన సామర్థ్యం రెట్టింపు అయింది
- పిఎం-కుసుమ్ కింద 35 లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఏర్పాటు చేస్తారు
- 12 భారతీయ బీచ్ లకు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికెట్
- నమామి గంగే మిషన్ కింద రూ.35,415 కోట్ల విలువ చేసే ప్రాజెక్టుల ప్రారంభం
- సౌర విద్యుత్ సంస్థాపిత సామర్థ్యం 2014 తరువాత 2300% పెరిగింది.

## సాంస్కృతిక వారసత్వ సంపద పరిరక్షణ

- ప్రపంచ స్థాయి కాశీవిశ్వనాథ్ కారిడార్, మహాకాల్ ప్రాజెక్ట్
- చోరీకి గురైన 231 కళాత్మక వస్తువులను తిరిగి తీసుకురాగా, 2014 దాకా 13 మాత్రమే తెచ్చారు.
- రూ. 3.5 కోట్లతో సోమనాథ ఆలయ పునర్నిర్మాణ ప్రాజెక్ట్ చేపట్టారు
- రామాలయా నిర్మాణానికి 2020 లో శంకుస్థాపన జరిగింది.
- రూ.207.3 కోట్లతో కేదార్ నాథ్ పునరభివృద్ధి ప్రాజెక్ట్ చేపట్టారు.
- నేషనల్ వార్ మెమోరియల్, నేషనల్ పోలీస్ మెమోరియల్ వాటి స్థానాల్లో ఉన్నాయి
- కొత్తగా 10 గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల సంగ్రహాలయాలను ఏర్పాటు చేస్తున్నారు
- స్వదేశ్ దర్శన్ కింద 75 టూరిజం సర్క్యూట్ల అభివృద్ధి చేస్తున్నారు. 'హృదయ్' పథకం కింద 12 వారసత్వ సంపద ప్రదేశాల అభివృద్ధి జరుగుతోంది.
- సిక్కు యాత్రికుల కోసం కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్ ప్రారంభం ■

ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడలు 2023

# సామాజిక సాధికారత లో కొత్త శకానికి నాంది పలికిన క్రీడలు








**భారత క్రీడలలో ఒక కొత్త శకం పుట్టుకురావటాన్ని గత తొమ్మిదేళ్లలో చూశాం. అది భారతదేశాన్ని ఒక క్రీడాశక్తిగా మార్చటం మాత్రమే కాదు, సమాజాన్ని క్రీడల ద్వారా సాధికారం చేయటం లక్ష్యంగా సాగుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా క్రీడలు ఇప్పుడు ఆకర్షణీయమైన వృత్తిగా పరిగణించబడుతున్నాయి. ఇందులో 'ఖేలో ఇండియా' కీలకమైన పాత్ర పోషిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ మే 25 న ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడలను ప్రారంభించారు.**

క్రీడలు మనల్ని స్వార్థ ప్రయోజనాలకు అతీతంగా ఎదిగేట్టు చేసి ఉమ్మడి విజయం సాధించటానికి దోహదపడతాయి. త్రివర్ణ పతాకపు వైభవాన్ని సమున్నత శిఖరాలకు చేర్చటం క్రీడాకారుడి బాధ్యత. పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నా, ఆటగాళ్లు సహనం కోల్పోరు. నిబంధనలకు కట్టుబడి ఉంటారు. ఆలా నిబంధనలకు లోబడి ఓర్పుతో ప్రత్యర్థిని ఓడించిన వాడినే ఆటగాడుగా నిర్వచిస్తారు. విజయవంతమైన ఆటగాణ్ణి గొప్ప ఆటగాడు అనాలంటే క్రీడాకారుని స్ఫూర్తిని నింపుకొని సిద్ధాంతాలకు కట్టుబడి ఎల్లప్పుడూ హుందాగా వ్యవహరించాలి.

ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడలు-2023 ఉత్తర్ ప్రదేశ్ లోని వివిధ నగరాలలో 21 అంశాలలో జరిగాయి. 200కు పైగా విశ్వవిద్యాలయాలకు చెందిన దాదాపు 4750 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, ఉత్తర్ ప్రదేశ్ క్రీడల ప్రతిభకు సంగమంగా మారిందన్నారు. వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలకు చెందిన 4,000 మందికి పైగా క్రీడాకారులు ఈ ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడల్లో పాల్గొన్నారు.

### ఖేలో ఇండియాలో పాల్గొన్న 23,000 మంది మహిళలు

జాతీయ విద్యా విధానంలో క్రీడలను సమ్మిళితం చేయాలని ప్రతిపాదించారు. దేశంలో మొట్టమొదటి జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు ఈ లక్ష్య దిశగా వెళ్ళటానికి సాయపడుతుంది. క్రీడల ఆధారంగా ప్రత్యేకమైన ఉన్నత విద్య అందించటానికి రాష్ట్రాలు కృషి చేస్తున్నాయి. పైగా దేశ వ్యాప్తంగా 1,000 ఖేలో ఇండియా కేంద్రాలు, 12 నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటయ్యాయి. ప్రతిష్ఠాత్మకమైన సంప్రదాయ భారతీయ క్రీడలను కూడా ఖేలో ఇండియా పునరుద్ధరించింది. వివిధ వయోవర్గాలకు చెందిన దాదాపు 23,000 మంది మహిళా క్రీడాకారులు ఖేలో ఇండియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ■

> "గడిచిన తొమ్మిదేళ్లలో భారతదేశంలో కొత్త శకం క్రీడలు మొదలయ్యాయి. ఈ కొత్త శకం కేవలం భారతదేశాన్ని ప్రపంచంలో ఒక పెద్ద క్రీడాశక్తిగా చేయటం మాత్రమే కాదు, క్రీడల ద్వారా సమాజాన్ని సాధికారం చేయటం "
>
> నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

**ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ 3 వ విడత క్రీడల్లో 4750 మంది క్రీడాకారులు పాల్గొన్నారు**

- ఈ పోటీలు వారణాశి, గోరఖ్ పూర్, లక్నో, గౌతమ బుద్ధ నగర్ లో జరిగాయి. 200 కు పైగా విశ్వవిద్యాలయాలకు చెందిన 4750 మంది ఆటగాళ్ళు 21 అంశాలలో పాల్గొన్నారు
- ఖేలో ఇండియా విశ్వవిద్యాలయ క్రీడల మస్కట్ జీతూ ను ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర జంతువైన బారాహ్ సింఘా నుంచి రూపొందించారు.
- ఖేలో ఇండియా విశ్వ విద్యాలయ క్రీడల మూడవ విడత పోటీలు మే 25 నుంచి జూన్ 3 వరకు జరుగుతాయి.




భారతదేశపు జి-20 అధ్యక్షత

# దేవభూమికి 'జన్నత్'

# భారతదేశపు జి-20 ఎజెండా

**భారతదేశపు అధ్యక్షతన జి-20 సమావేశాలు అంతర్జాతీయ సమస్యల పరిష్కారం దిశగా సాగుతున్నాయి. భూతల స్వర్గంగా పేరున్న జమ్ము, కాశ్మీర్ లో 370 వ అధికరణం తొలగించిన తరువాత మొట్టమొదటిసారిగా శ్రీనగర్ లో ఒక అంతర్జాతీయ సమావేశం జరిగింది. జి 20 టూరిజం వర్కింగ్ గ్రూప్ ప్రతినిధులు మొదటిసారిగా ఇక్కడ సమావేశమయ్యారు. అదే విధంగా దేవభూమిగా పిలుచుకునే ఉత్తరాఖండ్ లో సమావేశమైన అవినీతి వ్యతిరేక వర్కింగ్ గ్రూప్ ఆవినీతి మీద పోరాటానికి, ఆర్థిక నేరగాళ్ళ మీద ఉక్కుపాదం మోపటానికి తీసుకోవాల్సిన చర్యలు చర్చించింది. పర్యావరణం మీద, వాతావరణ సుస్థిరత మీద ముంబయిలో చర్చలు జరిగాయి. ప్రపంచానికి కాశ్మీర్ అందాలు చూపటంతోబాటు ఇక్కడ సురక్షిత వాతావరణాన్ని సృష్టించి భారతదేశం విజయవంతంగా పొరుగువారికి బలమైన సందేశం పంపగలిగింది.**

## ప్రపంచం ఒక అభివృద్ధి చెందిన కాశ్మీర్ ను చూసింది

ప్రపంచం ఎదుర్కుంటున్న వాతావరణ మార్పు, తీవ్రవాదం, అంటువ్యాధుల వంటి పెనుసవాళ్ళకు పరిష్కారం పరస్పర ఘర్షణల వల్ల దొరకదు, కలసి పని చేయటం ద్వారా మాత్రమే సాధించగలుగుతాం. అలాంటి పరిష్కారం కనుక్కునే క్రమంలోనే జి-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ ప్రతినిధుల మూడో సమావేశం కశ్మీర్ లోని శ్రీనగర్ లో మే 22-24 మధ్య జరిగింది. ఈ సమావేశం ఐదు ప్రధాన అంశాలను చర్చించింది – హరిత పర్యాటకం, డిజిటైజేషన్, నైపుణ్యం పెంపు, ఎమ్ఎస్ఎమ్ఇ, కార్యస్థల నిర్వహణ. భూతల స్వర్గమైన కశ్మీర్ అందాలను ప్రతినిధులకు పరిచయం చేయటంతోబాటు అక్కడి ఆహారం, సంస్కృతి ని కూడా వివరించారు.

శ్రీనగర్ లోని షేర్ ఈ కశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో సమావేశం జరిగింది. ఈ గ్రూప్ అంతకు ముందు రాన్ ఆఫ్ కచ్, సిలిగురి లో జరిపిన రెండు సమావేశాలకంటే ఈ సమావేశానికి ఎక్కువమంది హాజరవటం విశేషం. జమ్ము, కాశ్మీర్ లో క్షేత్రస్థాయిలో పెనుమార్పుకు సూచనగా 2022 లో ముందెన్నడూ లేనంతగా పర్యాటకుల సంఖ్య 1.88 కోట్లకు చేరింది. సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనకు పర్యాటకాన్ని ఒక మార్గంగా వాడుకోవటానికి, జి -20 పర్యాటక మంత్రుల డిక్లరేషన్ లో చేర్చి 4 వ టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశం కోసం తుది ప్రతి రూపొందించటానికి గోవా రోడ్ మాప్ మీద ప్రతినిధులు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేశారు.

'ఆర్థికాభివృద్ధికి, సాంస్కృతిక పరిరక్షణకు ఫిల్మ్ టూరిజం' అనే

# అవినీతి, ఆర్థిక నేరస్తులను కట్టడి చేసే విధానాల రూపకల్పనకు చర్చలు

ఆర్థిక నేరగాళ్ళు దేశాన్ని వదిలి వెళ్ళకుండా, సరళమైన చట్టాలున్న దేశాల్లో ఆశ్రయం పొందకుండా భారతదేశం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంది. నగదు సహాయాన్ని బ్యాంకు ఖాతాలలో వేయటం సహా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించటం ద్వారా ఆర్థిక నేరాలను చాలా వరకు అరికట్టగలిగింది. అదే విధంగా ఆర్థిక నేరగాళ్ళ పట్ల భారత వైఖరిని కూడా మే 25-27 మధ్య ఉత్తరాఖండ్ లో జరిగిన అవినీతి వ్యతిరేక వర్కింగ్ గ్రూప్ రెండవ సమావేశంలో భారత్ పునరుద్ఘాటించింది. అంతర్జాతీయ స్థాయిలో అవినీతి నిర్మూలనకు బలంగా కట్టుబడి ఉండాలని కూడా జి-20 వేదిక ద్వారా పిలుపునిచ్చింది.

2018 లో అర్జెంటైనా అధ్యక్షతన జి-20 ఉన్నప్పుడు సభ్య దేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ 9 అంశాల ఎజెండా ఇచ్చారు. పారిపోయిన ఆర్థిక నేరగాళ్ల విషయంలోనూ, వారి ఆస్తులను జప్తు చేసే విషయంలోనూ కఠినంగా వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. అందుకు అనుగుణంగానే జి-20 దేశాలు అవినీతికి, ఇతర ఆర్థిక నేరాలకు మధ్య సంబంధాన్ని పసిగట్టి వాటితో వ్యవహరించాల్సినతీరును చర్చించాయి. గత ఒప్పందాల ఆధారంగా రూపొందించిన భారతదేశపు ప్రస్తుత ప్రాధామ్యాలు అవినీతికి వ్యతిరేకంగా పోరాటం మీద, నేరగాళ్లను స్వదేశాలకు తిప్పి పంపటానికి పెరుగుతున్న అంతర్జాతీయ సహకారం మీద దృష్టి సారించాయి. ఆ విధంగా చోరీ చేసిన సొత్తును వారి సొంతదేశాలకు పంపే వెసులుబాటు ఉండాలని చెబుతోంది.

సభ్య దశాల ప్రతినిధులతోబాటు ఆహూతులైన దేశాల ప్రతినిధులు, యుఎన్ ఓడిసి, ఒఇసిడి, ఎగ్మాంట్ గ్రూప్, ఇంటర్ పోల్, ఐఎంఎఫ్ వంటి 9 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు 90 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. జి-20 అవినీతి వ్యతిరేక వర్కింగ్ గ్రూప్ చైర్మన్ రాహుల్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అవినీతిని ఎదుర్కోవటానికి ప్రత్యక్ష, పరోక్ష మార్గాలతో బాటు చట్టపరమైన పరస్పర సహాయానికి సంస్థాగత నిర్మాణం, పారిపోయిన ఆర్థిక నేరగాళ్ల సమాచార మార్పిడి లాంటి అంశాలను చర్చించారు.



అవినీతి మీద పోరును బలోపేతం చేయటానికి అంతర్జాతీయ సహకారం, అవినీతి నిరోధానికి, పోరుకు అవసరమైన సంబంధిత ప్రభుత్వ సంస్థల, అధికారుల నిజాయితీ, అవినీతి నిర్మూలనలో ఆడిట్ సంస్థల పాత్ర, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) సాయంతో ప్రభుత్వ రంగంలో అవినీతి నిర్మూలన గురించి ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భారతదేశం కూడా తన అనుభవాలను పంచుకుంది. అవినీతి నిరోధం ద్వారా మహిళా సాధికారత పెరిగిందని పేర్కొంది.

'ప్రభుత్వ సంస్థలు, అధికారులలో నిజాయితీని పెంచి అవినీతిని సమర్థవంతంగా నిరోధించి పోరాడటం' మీద, 'అంతర్జాతీయ చట్టాల అమలులో సహకారం పెంపొందించటం ద్వారా, సమాచార మార్పిడి ద్వారా అవినీతి మీద పోరాటం' మీదా చర్చించారు. అవినీతి సంబంధ ఆస్తులను జప్తు చేసే వ్యవస్థను పటిష్ఠపరచాలనే అభిప్రాయానికొచ్చారు. అవినీతి వ్యతిరేక వర్కింగ్ గ్రూప్ మూడో సమావేశం ఆగస్టు 9-11 మధ్య కోల్ కతాలో జరుగుతుంది.

అంశం మీద ఒక కార్యక్రమం ఏర్పాటు చేశారు. జమ్ము, కశ్మీర్ లో ఫిల్మ్ టూరిజం ను ప్రోత్సహించటానికి అనుసరించాల్సిన వ్యూహం మీద దృష్టి సారించారు. 'ఫిల్మ్ టూరిజం మీద జాతీయ వ్యూహం' ముసాయిదాను కూడా చర్చించారు. శ్రీనగర్ లో టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు డాక్టర్ జితేంద్ర సింగ్, జి. కిషన్ రెడ్డి కశ్మీర్ యువత ఆకాంక్షలను, భవిష్యత్తు పట్ల ఆశలను ప్రస్తావిస్తూ, నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వలన వచ్చిన కొత్త అవకాశాలను సులభంగా దక్కించుకోగలుగుతున్నారని చెప్పారు. జి-20 సమావేశాలు, సంబంధిత కార్యక్రమాల వలన కూడా జమ్ము, కశ్మీర్ యువతకు కొత్త అవకాశాలు వస్తాయి. ప్రశాంత వాతావరణంలో ఉన్న నవ కాశ్మీరంలో చిత్ర నిర్మాణానికి భారతదేశం వారే కాకుండా ప్రపంచం నలుమూలల నుంచీ వచ్చి కశ్మీర్ అందాలను చిత్రీకరిస్తున్నారన్నారు.

అందమైన ప్రదేశాలు, ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు, అద్భుతమైన నిర్మాణానంతర సౌకర్యాలు ఉండటం వలన భారతదేశం చిత్ర నిర్మాణానికి సరైన గమ్య స్థానంగా నిలుస్తోందని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. జి-20 లో భారతదేశపు షెర్పా అమితాబ్ కాంత్ మాట్లాడుతూ, సినిమాల చిత్రీకరణకు జమ్ము, కాశ్మీర్ ను మించిన చోటు దొరకదన్నారు. 'ఫిల్మ్ టూరిజం మీద జాతీయ విధానం' ముసాయిదాను








# నీలి ఆర్థిక వ్యవస్థ మీద దృష్టి పెట్టిన ఇసిఎస్ వర్కింగ్ గ్రూప్ మూడో సమావేశం

పర్యావరణ, వాతావరణ సుస్థిరత వర్కింగ్ గ్రూప్ మూడో సమావేశం మే 21-23 మధ్య ముంబయి లో జరిగింది. సమావేశ ఫలితాలను అమలు చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఈ సమావేశానికి 155 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ గ్రూప్ మూడు ప్రాధాన్యాలలో భూవికోషీకరణను నిలువరించటం, వృత్తాకార ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించటం, నీలి ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించటం. మూడవ సమావేశం నీలి ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించటం మీద దృష్టి పెట్టింది. పెద్ద ఎత్తున బీచ్ లను శుభ్రపరచటం, ఓషన్-20 చర్చా కార్యక్రమం కూడా చేపట్టారు.

ముంబయి జుహూ లో చేపట్టిన బీచ్ పరిశుభ్రతా కార్యక్రమం ప్రధాని పిలుపునిచ్చిన స్వచ్ఛత, జన్ భాగీదారీ కి అనుగుణంగా సాగాయి. దాదాపు 16,000 మంది ఔత్సాహికులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓషన్-20 చర్చా కార్యక్రమానికి అంతర్జాతీయ నిపుణులు, ఆవిష్కర్తలు, పరిశ్రమల అధిపతులు హాజరయ్యారు.

కొత్తగా వస్తున్న సైన్స్ -టెక్నాలజీ- నవకల్పనలు ఆధారిత పరిష్కారాలను, సమర్థవంతమైనం, సమ్మిళిత విధానాలు, పాలనలో ఎదురయ్యే సవాళ్లను ఈ సమావేశంలో చర్చించారు. జాతీయ, ప్రాంతీయ నీలి ఆర్థిక వ్యవస్థ కృషికి అండగా నిలిచేందుకు ఏర్పాటు చేయాల్సిన ఆర్థిక వ్యవస్థల గురించి కూడా సమావేశం చర్చించింది.

పర్యావరణ, వాతావరణ సుస్థిరత వర్కింగ్ గ్రూప్ మూడో సమావేశం ప్రధాన ఎజెండా - మినిస్టీరియల్ సమాచార ప్రతి ముసాయిదా మీద సవివరంగా చర్చించటం. ఇప్పుడు 2023 జులై 28 న మినిస్టీరియల్ సమావేశం జరగాల్సి ఉంది. అదే విధంగా జులై 26, 27 లలో పర్యావరణ, వాతావరణ సుస్థిరత వర్కింగ్ గ్రూప్ నాలుగో సమావేశం జరుగుతుంది.

**వైపరీత్య ప్రమాద తగ్గింపు వర్కింగ్ గ్రూప్ మూడేళ్ళ రోడ్ మ్యాప్ మీద చర్చ**

వైపరీత్య ప్రమాద తగ్గింపు వర్కింగ్ గ్రూప్ రెండవ సమావేశం ముంబయిలో మే నెల 23-25 మధ్య జరిగింది. వచ్చే మూడేళ్లలో వైపరీత్య ప్రమాద తగ్గింపు మీద కార్యాచరణకు జరిగిన చర్చల్లో ప్రతినిధులు పాల్గొన్నారు. మొత్తం 122 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వైపరీత్యాల నుంచి కోలుకోవటానికి ఉపయోగపడే మౌలిక వసతుల కోసం పని చేసే సంస్థలో పెట్టుబడి పెట్టాలని ప్రతినిధులు నిర్ణయానికొచ్చారు. దీంతోబాటే, జి-20 దేశాల నేషనల్ లీగల్ ఫ్రేమ్ వర్క్ లో కూడా దీన్ని ఉంచేలా చూడాలని సూచించింది. వైపరీత్యాల విషయంలో జి-20 దేశాలలో ఆచరిస్తున్న ఉత్తమ విధానాలను పరస్పరం మార్చుకోవటం గురించి కూడా చర్చించారు.

ఈ సమావేశం లక్ష్యమేంటంటే, నిరుపేద వర్గాల మీద పడే వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించటం కోసం కొత్త అవకాశాలను గుర్తించటం, ఆర్థిక సహాయం అందించే మార్గాలను, యంత్రాంగాన్ని రూపొందించే విషయం పరిశీలించటం. ఈ సమావేశంతోబాటే 'సురక్షిత ముంబయి, భవిష్యత్తుకు సిద్ధమైన ముంబయి' అనే అంశం మీద ఫోటో ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. వైపరీత్య ప్రమాద తగ్గింపు వర్కింగ్ గ్రూప్ మూడో సమావేశం జులై 24-26 తేదీల మధ్య చెన్నైలో జరుగుతుంది. భారతదేశం అధ్యక్షతన జరుగుతున్న జి-20 సమావేశాలలో భాగంగా ఈ వైపరీత్య ప్రమాద తగ్గింపు వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు జరిగింది. వైపరీత్య ప్రమాద తగ్గింపుకోసం సెండై ఫ్రేమ్ వర్క్ 2015-2030 లో భాగంగా భారతదేశం ఈ చొరవ తీసుకుంది.



# బెంగళూరులో వాణిజ్య, పెట్టుబడుల వర్కింగ్ గ్రూప్ రెండో సమావేశం

వాణిజ్య, పెట్టుబడుల వర్కింగ్ గ్రూప్ రెండో సమావేశం మే 23-25 తేదీల మధ్య బెంగళూరులో జరిగింది. 75 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమావేశం ప్రధానంగా ప్రపంచ వాణిజ్య సంస్థ సంస్కరణను ప్రధానంగా చర్చించింది. భారత దేశపు జి-20 అధ్యక్షతలో ఇది ఐదవ ప్రాధాన్యతా అంశం. ముంబయి లో జరిగిన ఈ గ్రూప్ మొదటి సమావేశంలో చేసిన తీర్మానాలను కూడా ఇక్కడ చర్చించారు. ఐదు సాంకేతిక అంశాల సమావేశాలు జరపగా అందులో వ్యాపార పత్రాల డిజిటైజేషన్ కు ఉన్నత స్థాయి సూత్రాలు, ఎంఎస్ఎంఈ ల పోర్టల్ కు మెటా సమాచారం సృష్టించటానికి కార్యాచరణ ప్రణాళిక, జీవీసీల మ్యాపింగ్ కోసం ఫ్రేమ్ వర్క్, పరస్పర గుర్తింపు ఒప్పందాలు, జి-20 నియంత్రణలలో ఉత్తమ ఆచారణ విధానాల సంకలనం రూపకల్పన ఉన్నాయి.

భారత అధ్యక్షతన జరుగుతున్న జి-20 సమావేశాలు ఆర్థికాభివృద్ధిని, సుస్థిరాభివృద్ధిని ప్రోత్సహించటంలో ప్రపంచ వాణిజ్య సంస్థ పాత్రను గుర్తించాయి. పారదర్శక, సమ్మిళిత, అభివృద్ధి పూర్వక సంస్కరణలతో సభ్యులందరి ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న, అభివృద్ధి చెందని దేశాల కోసం సహకరించుకుంటూ పని చేయటం ఈ సమావేశ లక్ష్యం. కాగిత రహిత వ్యవస్థల వలన కలిగే ప్రయోజనాలను కూడా సమావేశం చర్చించింది. కాగిత రహిత వాణిజ్యం వైపు వెళ్ళే ప్రయాణాన్ని వేగవంతం చేయటానికి ఒక సూత్రాన్ని రూపొందించాలనే అభిప్రాయానికి అనేక దేశాలు మద్దతు ప్రకటించాయి. ఎంఎస్ఎంఈ లకు మెటా సమాచారం పోర్టల్ రూపొందించాలన్న భారతదేశపు ఆలోచనకు అనేక దేశాలు సమర్థించాయి. జి-20 సభ్యులు ప్రతిపాదించిన విలువ జోడింపును కచ్చితంగా విభజించాలన్న అభిప్రాయంతో భారత్ ఏకీభవించింది. ఎంఎస్ఎంఇలను అంతర్జాతీయ వాణిజ్యంలో సమీకృతం చేసే ప్రక్రియను వేగవంతం చేయటానికి జి-20 అద్భుతమైన అవకాశం కల్పిస్తుందన్న ఆలోచన మీద ఒక విస్తృత ఏకాభిప్రాయం వచ్చింది. అవి ఎదుర్కొంటున్న సమాచార అసౌష్టవాన్ని పరిష్కరిస్తే అది సాధ్యమని అభిప్రాయపడుతున్నారు. ఈ గ్రూప్ మూడవ సమావేశం గుజరాత్ లోని కేవాడియా లో జులై 10-12 మధ్య జరుగుతుంది.

भारत 2023 INDIA

## జూన్ రెండో పక్షంలో నిర్వహించే సమావేశాలు

- వ్యవసాయ ప్రతినిధులు, వ్యవసాయ మంత్రుల 3వ సమావేశం, జూన్ 15-17, హైదరాబాద్
- సుస్థిర ఆర్థిక వర్కింగ్ గ్రూప్ 3వ సమావేశం, జూన్ 19-21, మహాబలిపురం
- ఉమ్మడి ఆరోగ్య ఆర్థిక టాస్క్ ఫోర్స్ 3వ సమావేశం, జూన్ 22, వర్చువల్ గా
- ఆర్థిక సమ్మిళితిలో ప్రపంచ భాగస్వామ్యం 3వ సమావేశం, జూన్ 24, 26, బాలి
- టూరిజం వర్కింగ్ గ్రూప్ నాలుగో సమావేశం, జూన్ 19-20, గోవా
- టూరిజం మంత్రుల సమావేశం, జూన్ 21, 22, గోవా
- విద్య మీద వర్కింగ్ గ్రూప్ నాలుగో సమావేశం జూన్ 20, 21, పూణే
- జి-20 విద్యామంత్రుల సమావేశం, జూన్ 22, పూణే
- మౌలిక వసతుల వర్కింగ్ గ్రూప్ 3వ సమావేశం, జూన్ 6-28, ఋషీకేష్



జపాన్, ఆస్ట్రేలియా, పపువా న్యూ గినియా లలో ప్రధాని మోదీ పర్యటన

# ప్రపంచ వేదిక మీద భారత వెలుగులు

*ఇటీవలి కాలంలో విదేశీ గడ్డ మీద వివిధ దేశాల అధినేతలు, అక్కడి ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ పట్ల చూపిన గౌరవం కేవలం ప్రధాని మోదీ పట్లనో, భారతదేశం పట్లనో చూపిన గౌరవం మాత్రమే కాదు, అది దేశంలోని 140 కోట్ల మంది ప్రజల పట్ల చూపిన గౌరవం. మే 19 నుంచి 24 మధ్య జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల సమయంలో ప్రపంచానికి ప్రదర్శించింది భారతదేశపు బలమైన ప్రజాస్వామ్యాన్ని మాత్రమే కాదు, అనేక దేశాలు దాని నుంచి స్ఫూర్తి కూడా పొందాయి. భారతదేశం బలోపేతమై, మరోమారు సాధికారం కావటాన్ని ఈ యాత్రలో ప్రపంచం చూసింది.*

క్వాడ్ సమావేశం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కౌగిలించుకొని భారత ప్రధానికి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పేరు ప్రఖ్యాతులను బహిరంగంగా పొగిడారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఒక బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీని 'బాస్' అని సంబోధించారు. పపువా న్యూ గినియా ప్రధాని జేమ్స్ మర్పే తమ రాజధాని నగరం పోర్ట్ మోర్స్ బీ లో నరేంద్ర మోదీ పాదాలు తాకటం చూశాం. ఇవన్నీ జాతీయ, అంతర్జాతీయ మాధ్యమాలలో కనిపించాయి. ప్రపంచ వేదిక మీద పెరుగుతున్న భారతదేశ ప్రతిష్ఠకు ఇవన్నీ నిదర్శనాలు.

ఆరు రోజుల విదేశీ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాలు సందర్శించారు. ఇందులో భాగంగా ఆయన 40 అంతర్జాతీయ సంస్థలను, దేశాధినేతలను, అంతర్జాతీయ నాయకులను కలుసుకున్నారు. జి-7, క్వాడ్, ప్రపంచ ఆరోగ్య కూటమి సమావేశాల సందర్భంగా దేశం దిశను ఆయన స్పష్టంగా ప్రకటించారు. ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాల మీద దేశాల అధినేతలతో లోతైన చర్చలు జరిపి భారతదేశ వైఖరిని స్పష్టం చేశారు. వాతావరణ మార్పు, పర్యావరణ, విద్యుత్ భద్రత వంటి అంశాల మీద అభివృద్ధి చెందుతున్న దేశాల వైఖరిని బలంగా సమర్థించారు. అభివృద్ధి చెందిన దేశాల బాధ్యతను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఐక్యరాజ్య సమితి లక్ష్యాల పట్ల, ఏకాభిప్రాయం లేకపోవటం పట్ల, తీవ్రవాద నిర్వచనం మీద ప్రధాని

“స్పష్టమైన మెజారిటీ ఉన్న ప్రభుత్వ ప్రతినిధి ప్రపంచం సమక్షంలో ఏమైనా చెబితే, ఆయన ఒంటరిగా మాట్లాడటం లేదని, 140 కోట్ల మంది ప్రజలు మాట్లాడుతున్నారని ప్రపంచం నమ్ముతుంది. ఈ పర్యటనలో ఎంత సమయం దొరికినా దేశం గురించి మాట్లాడటానికి, దేశం కోసం నిర్ణయాలు తీసుకోవటానికి పూర్తిగా వినియోగించుకుంటా.

– నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి

నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. సంస్కరించాల్సిన సమయం వచ్చిందని ప్రధాని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

**20వ శతాబ్దంలో రూపుదిద్దుకున్న సంస్థలు 21 వ శతాబ్ద అవసరాలకు సరిపోవు**

శాంతి, సుస్థిరతల గురించి వివిధ వేదికలలో ఎందుకు చర్చించుకోవాలో పునః పరిశీలించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని జి-7 సమావేశం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. శాంతి స్థాపనే లక్ష్యంగా ఏర్పాటైన ఐక్యరాజ్య సమితి ఈ రోజు ఘర్షణలకు స్వస్తి పలకలేక పోతున్నదెందుకు? కనీసం తీవ్రవాదం నిర్వచనం మీద కూడా ఐక్యరాజ్య సమితి ఒక అభిప్రాయానికి రాలేకపోయింది. ఈ అంశాలన్నీ చెప్పేది ఒకటే: గత శతాబ్దంలో నెలకొల్పిన సంస్థలు ఈ 21వ శతాబ్దపు వ్యవస్థకు సరిపోవు. అందుకే ఐక్యరాజ్య సమితి వంటి పెద్ద సంస్థలకు సంస్కరణలు అవసరం. అవి గొంతుకలేని దేశాల గొంతుక కూడా కావాలి. లేనిపక్షంలో యుద్ధాలు ఎలా ఆపాలా అని మనం మాట్లాడుకుంటూనే ఉంటాం.



